



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 2 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 157

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ అష్టమి మ.3.29, పూర్వాషాఢ రా.6.38 వర్జ్యం ఉ .6.06 నుంచి తిరిగి రా.2.38 నుంచి 4.10 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.35 వరకు

## మరి మూడు నెలలు
# మండే కాలం



- ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు
- దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వేడి గాలుల ప్రభావం
- ఏప్రిల్‌లోనే అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చు
- భారత వాతావరణశాఖ హెచ్చరికలు
- ఏపిలో వడగాడ్పులు ఆరంభంతో ఉక్కపోతలు

ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తీవ్ర వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. ముఖ్యంగా మధ్య, పశ్చిమ భారత్లో వడగాలుల ప్రభావం మరింత ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేసింది. యావత్దేశం లోక్సభ ఎన్నికలకు సిద్ధమవుతోన్న వేళ ఐఎండీ ఈ అలెర్ట్ జారీ చేసింది. దేశంలో అనేక ప్రాంతాల్లో ఏప్రిల్–జూన్ మధ్యకాలంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మోహపాత్ర వెల్లడించారు. ఈ వేసవిలో దేశవ్యాప్తంగా మైదాన ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. సాధారణంగా నాలుగు నుంచి ఎనిమిది రోజులు నమోదవుతాయని, ఈసారి మాత్రం వివిధ ప్రాంతాల్లో కలిపి 10 నుంచి 20 రోజులు వేడిగాలులు వీయొచ్చని తెలిపారు.

6లో

## జగన్ కేసుల ట్రయల్
# ఆలస్యం ఎందుకు ?

- కారణాలు వెల్లడించాల్సిందేనని సీబీఐకి సుప్రీం ఆదేశం
- నాలుగు వారాల్లో అఫిడవిట్ వేయాలని నిర్దేశం
- డిశ్చార్జ్ పిటిషన్ల వల్ల జాప్యం అవుతోందన్న సీబీఐ న్యాయవాది
- తదుపరి విచారణ ఆగస్టు 5 తదుపరి విచారిస్తామని వాయిదా
- అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్‌పై ఉన్న ఏపీ సిఎం



అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్ అక్రమాస్తుల కేసులో జాప్యంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. కేసులో జాప్యంపై కారణాలు చెప్పాలని కోరింది. విచారణ ఎందుకు జాప్యం అవుతుందో చెప్పాలని సీబీఐని ఆదేశించింది.

రాజకీయ కారణాలతో విచారణ ఆలస్యం కాకూడదని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. సీఎం అన్న కారణంగా విచారణ జాప్యం కావొద్దని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. విచారణ ప్రక్రియ వేగంగా జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ రద్దు, మరో రాష్ట్రానికి బదిలీ పిటిషన్లు కలిపి విచారిస్తామని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. తదుపరి విచారణ ఆగస్టు 5 నుంచి ప్రారంభమయ్యే వారానికి వాయిదా వేసింది.

2లో

## కొత్త ఆర్థిక సంవత్సరాన్ని లాభాల్లో ప్రారంభించిన మార్కెట్లు



7లో

- 363 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 135 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 9 శాతం లాభపడ్డ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్ విలువ

## కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా
### కోర్టు నుంచి స్వల్ప ఊరట




2లో

ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అవసరమైన వసతులు కల్పించాలని రౌస్ ఎవెన్యూ కోర్టు తాజాగా, మరోసారి జైలు అధికారులను ఆదేశించింది. మరోవైపు, కొన్ని వస్తువులను స్వయంగా సమకూర్చుకునేందుకు అవకాశం ఇచ్చింది.

## ఏపీ కాంగ్రెస్ అభ్యర్థులు
# దాదాపు ఖరారు?



2లో

- కడప లోక్‌సభ స్థానం నుంచి వైఎస్ షర్మిల
- రాజ మహేంద్రవరం నుంచి గిడుగు రుద్రరాజు
- 117 అసెంబ్లీ, 17 ఎంపీ స్థానాలకు ఎంపిక చేసిన అధిష్ఠానం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## నాలుగు స్థానాల
# సస్పెన్స్‌కు తెరపడేనా?



3లో

- సికింద్రాబాద్ స్థానంపై కొనసాగుతున్న సందిగ్ధత
- కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయనున్న అధిష్ఠానం
- ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ నాయకత్వం
- సందట్లో సడేమియాలాగా సీన్‌లోకి కొత్త వ్యక్తులు

## వృద్ధులనూ మోసం చేశాడు



2లో

- ఇంటి వద్దకు తెచ్చి పెన్షన్ ఇవ్వకపోవడం వెనక వైసీపీ కుట్ర
- పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడు
- జగన్ రాజకీయ లబ్ధి కోసం టీడీపీ పెన్షన్లు ఆపిందంటూ నీచమైన ప్రచారం
- పార్టీ నేతలు, బూత్ స్థాయి కార్యకర్తల టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు



7లో

## మండే ఎండను సైతం లెక్కచేయకుండా
# జగన్ కోసం

- ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న సీఎం
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను కలిసి అందుతున్న వైద్యంపై ఆరా
- పలువురు టీడీపీ, జనసేన నేతలు వైసీపీలో చేరిక
- కదిరిలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్

## అంతా ఇంతే!




ఎందుకైనా మంచిది ఆస్తి నా పేరు మీద రాసి ప్రచారానికెళ్లండి

## విధ్వంసమే
# జగన్ అజెండా

- రాష్ట్రాన్ని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశారు
- కులముద్ర వేసి అమరావతి రాజధానిని నాశనం చేశారు
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

స్వార్థ రాజకీయాల కోసం సమాజాన్ని కుల,మతాల పేరు తో చీల్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేయడమే జగన్మోహన్ రెడ్డి అజెండా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియో జకవర్గం తాడేపల్లి శ్రీచక్ర అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు.



2లో

## 14 ఎంపీ సీట్లను
# గెలుస్తాం

- బీఆర్‌ఎస్‌లో మిగిలేది కేసీఆర్ కుటుంబమే
- కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ఆకర్షితులై పార్టీలోకి వస్తోన్న ఎమ్మెల్యేలు
- నల్లగొండలో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

బీఆర్ఎస్‌లో కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబం తప్పా మిగతా నేతలందరూ కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని, తమ పాలన చూసే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన గాంధీభవన్ వద్ద మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు.



6లో

## పిఠాపురం ప్రజలకు
# అందుబాటులో ఉంటా

- ఈ నియోజక వర్గం సర్వతోముఖాభివృద్ధి బాధ్యత నాది
- కూటమి అధికారంలోకి రాబోతోంది
- వైసీపీ ఫ్యాన్‌కి సౌండ్ ఎక్కువ, గాలి తక్కువ జనసేన గ్లాసుకి పదునెక్కువ
- జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



2లో

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించబోతున్నాం. కూటమి అధికారంలోకి రాబోతోందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలు జనసేన అభ్యర్థులతోపాటు కూటమి పోటీ చేసిన స్థానాల్లో మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.




## నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ

● ప్రవర్తనా నియమావళిని పాటించండి ● అధికార యంత్రాంగానికి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి దిశా నిర్దేశం ● తెలంగాణ సచివాలయంలో సమీక్ష

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్:: రాష్ట్రంలో ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతల పరిస్థితి, చెక్పోస్టులలో సీజ్ చేసిన నగదు, ఓటర్లను ప్రభావితం చేసే ఇతర వస్తువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బేగంపేట తో పాటు శంషాబాద్ విమానాశ్రయంలో కూడా తనిఖీలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పొరుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినప్పుడు సరిహద్దు జిల్లాల్లో డ్రై డేలను తెలియజేయాలని ఆమె చెప్పారు. స్మగ్లర్లు ఉపయోగించే రహస్య మార్గాలను గుర్తించాలని, తద్వారా సీజ్లకు సహాయపడే నిఘా పెంచాలని ఆమె అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పొరుగు రాష్ట్రాలతో అంతర్రాష్ట్ర సమావేశాలు నిర్వహించామని, రాష్ట్రంలో 85 సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేశామని డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు నిఘాను పెంచాయని, దీని ఫలితంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన ఈ పక్షం రోజులలో సుమారు రూ.35 కోట్లు స్వాధీనం చేసుకోగలిగామని అధికారులు సి.ఎస్

# జగన్ వృద్ధులనూ మోసం చేశాడు

● ఇంటి వద్దకు తెచ్చి పెన్షన్ ఇవ్వకపోవడం వెనక వైసీపీ కుట్ర ● పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడు ● జగన్ రాజకీయ లబ్ధి కోసం టీడీపీ పెన్షన్లు ఆపిందంటూ నీచమైన ప్రచారం ● 15 రోజుల్లో రూ.13 వేల కోట్లు మళ్లించి ఖజానా ఖాళీ చేశాడు ● సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్కరోజులోనే పెన్షన్ అందించే అవకాశం ఉన్నా ఇవ్వలేదు ● ప్రజాగళం సభలకు వచ్చిన స్పందనతో గెలుపు సూచకంగా కనిపిస్తోంది ● జగన్ ప్రభుత్వంపై ప్రజలు కాకతో ఉన్నారు ● అందుకే సీఎంకు అడుగడుగునా నిరసనలు ● పార్టీ నేతలు, బూత్ స్థాయి కార్యకర్తల టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అవ్వాతాత అంటూనే జగన్ వృద్ధులనూ మోసం చేశాడని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 1వ తేదీన ఇంటి వద్దకు తెచ్చి పెన్షన్ ఇవ్వకపోవడం వెనక వైసీపీ కుట్ర ఉందన్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత 15 రోజుల్లోనే జగన్ రెడ్డి రూ.13 వేల కోట్లను కాంట్రాక్టర్లకు దోచి పెట్టారని మండిపడ్డారు. ఖజానా ఖాళీ చేసి పెన్షన్ ఇవ్వలేకపోయిన జగన్ ఆ నెపాన్ని తమపై, ఎన్నికల సంఘంపై నెడుతున్నాడని దుయ్యబట్టారు. పార్టీ నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పెన్షన్ లపై ప్రభుత్వ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు జగన్ నీచ రాజకీయాలకు నిదర్శనం. జగన్ కు వచ్చే ఎన్నికల్లో తన ఓటమి అర్థం అయ్యింది. అందుకే ఫేక్ ప్రచారాలు, కుట్ర రాజకీయాలకు స్పీడు పెంచాడు. వృద్ధులు, వికలాంగులకు మానవీయ కోణంలో పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వాల్సిన అవసరం ఉంది. వాలంటీర్లను ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్న కారణంగానే వారిని కేంద్ర ఎన్నికల సంఘం విధులకు దూరం పెట్టింది.

**ఒక్కరోజులోనే పెన్షన్ అందించే అవకాశం ఉన్నా ఇవ్వలేదు :** వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయనీయకూడదని టీడీపీ ఎవరినీ కోరలేదు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా చెప్పలేదు. 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారు. వారితో ఒక్క రోజులోనే ఇంటింటికీ పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వమే కావాలని ఇవ్వలేదు. ప్రభుత్వ పథకాలకు ఇవ్వాల్సిన డబ్బులు..సొంత కాంట్రాక్టర్లకు జగన్ ఇచ్చుకున్నాడు. తన రాజకీయ లబ్ధి కోసం నడి వేసవిలో వృద్ధులు, వికలాంగులకు కూడా జగన్ ఇంటింటికీ పెన్షన్ ఇవ్వకుండా వేధిస్తున్నాడు. గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులతో ఎందుకు ఇంటింటికీ పెన్షన్ ఇవ్వలేకపోతున్నారు.? ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ విషయంలో వైసీపీ ప్రభుత్వ కుట్రలు, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలి. తన రాజకీయ లబ్ది కోసం బాబాయినే చంపేసిన జగన్ ఓట్ల కోసం ఇలాంటి కుట్రలు అనేకం చేయడనుకోకూడదు. మనం వచ్చాక రూ.4 వేల పెన్షన్ ఇంటింటికీ ఇస్తాం. రెండు మూడు నెలలు తీసుకోకపోయినా అన్నీ కలిపి ఇస్తాం. ఈ అన్ని విషయాలు లబ్ధిదారులకు వివరించండి. ప్రభుత్వం గత 15 రోజుల్లో ఎవరెవరికి ఎంతెంత బిల్లులు ఇచ్చిందో ప్రకటన చేయాలి. మే 13 తరువాత ఇంటికి పోయే ప్రభుత్వం ఖజానాలో ఉన్న డబ్బునంతా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టి పేదలకు ఇచ్చే డబ్బులు విషయంలో మాత్రం నాటకాలు ఆడుతోంది. ఇంటింటికీ పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సంఘం కూడా ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలి. జిల్లా నేతలు కలెక్టర్లు, మండల నేతలు తహశీల్దార్లను కలిసి పెన్షన్లు పంపిణీ చేయాలని చెప్పాలి. వాలంటీర్ల విషయంలో మనం స్పష్టంగా ఉన్నాం. వైసీపీ కోసం పనిచేయకండి. మీ భవిష్యత్ ను చూసుకునే బాధ్యత మాది. వాలంటీర్లు ఎన్నికల వేళ తప్పులు చేస్తే వారిపైనా కేసులు పడే అవకాశం ఉంది. వాళ్లూ అప్రమత్తంగా ఉండాలి. జగన్ రాజకీయ క్రీడలో వాలంటీర్ల జీవితాలను నాశనం చేయాలని చూస్తున్నాడు.

**ప్రజాగళం సభలకు వచ్చిన స్పందనతో గెలువు సూచకంగా కనిపిస్తోంది :** ప్రజాగళం సభలకు వచ్చే స్పందనతో మిత్ర పక్షాల గెలువు సూచకంగా కనిపిస్తోంది. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి అనే బలమైన భావన, కసి ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచేస్తున్న అంశాన్ని ప్రతి ఒక్కరికీ వివరించాలి. నా పేరుతోనూ పొత్తులపై తప్పుడు పోస్టులు సృష్టిస్తున్నారు. శింగనమలలో బినామీగా ఉన్న డ్రైవర్ కు సీటు ఇచ్చారంటే దాన్నీ డ్రైవర్ ను అవమానపరిచినట్లు ప్రచారం చేశారు. యువత, ప్రజలు, రాష్ట్రానికి నేనే డ్రైవర్ గా ఉండి గమ్యానికి చేరుస్తా. 3 రాజధానులు కట్టానని జగన్ సిగ్గూ ఎగ్గూలేకుండా చెప్పుకుంటున్నాడు. ప్రజాగళం ప్రచార సభలు మళ్లీ 3వ తేదీ నుండి ప్రారంభమవుతాయి.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నాం. ముస్లింలలో అభద్రతా భావం కలిగించేందుకు వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఎన్డీయే పార్లమెంట్ లో పెట్టిన ప్రతి బిల్లుకు వైసీపీ బేషరతుగా మద్దతు తెలిపింది. గతంలోనూ మనం ఐదేళ్లు ఎన్డీయేలో ఉన్నాం...ఏనాడూ ముస్లింలకు ఇబ్బంది కలగనీయలేదు. షాదీఖానాలు, హజ్ హౌస్ లు, ఉర్దూ రెండో బాష, రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, దుల్హన్ ఇచ్చింది మనమే. కానీ అధికారంలోకి వచ్చాక వాటిని జగన్ రద్దు చేశాడు. జగన్ రూ.13 లక్షల కోట్లు అప్పులు చేశాడు. వాటన్నింటినీ తీర్చి, రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కేంద్ర సహకారం అవసరం. అని చంద్రబాబు నాయుడు అన్నారు.



## జగన్ కేసుల ట్రయల్ ఆలస్యం ఎందుకు ?

● కారణాలు చెప్పాలని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశం ● నాలుగు వారాల్లో అఫిడవిట్ వేయాలని నిర్దేశం ● డిశ్చార్జ్ పిటిషన్ల వల్ల జాప్యం అవుతోందన్న సీబీఐ న్యాయవాది ● తదుపరి విచారణ ఆగస్టు 5 తదుపరి విచారిస్తామని వాయిదా ● అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్‌పై ఉన్న ఏపీ సిఎం

న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్ అక్రమాస్తుల కేసులో జాప్యంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. కేసులో జాప్యంపై కారణాలు చెప్పాలని కోరింది. విచారణ ఎందుకు జాప్యం అవుతుందో చెప్పాలని సీబీఐని ఆదేశించింది. నాలుగు వారాల్లో అఫిడవిట్ వేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. డిశ్చార్జ్ పిటిషన్ల వల్ల జాప్యం అవుతోందని కోర్టుకు సీబీఐ న్యాయవాది తెలిపారు. రాజకీయ కారణాలతో విచారణ ఆలస్యం కాకూడదని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. సీఎం అన్న కారణంగా విచారణ జాప్యం కావొద్దని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. విచారణ ప్రక్రియ వేగంగా జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ రద్దు, మరో రాష్ట్రానికి బదిలీ పిటిషన్లు కలిపి విచారిస్తామని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. తదుపరి విచారణ ఆగస్టు 5 నుంచి ప్రారంభమయ్యే వారానికి వాయిదా వేసింది. రఘురామకృష్ణరాజు రెండు పిటిషన్లు దాఖలు చేసారు. ఒకటి కేసుల విచారణ ఆలస్యం గురించి.. మరొకటి కేసుల విచారణ ఇతర రాష్ట్రానికి తరలించాలని. రఘురామ పిటిషన్ల పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ నిర్వహించింది. రెండు పిటిషన్లపై జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపింది. రెండు పిటిషన్లపై రిప్లైకి సీఎం జగన్ మరింత సమయం కోరారు. తదుపరి విచారణ ఆగస్ట్ 5 కి వాయిదా వేసింది. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్పై ఉంటూ వస్తున్నారు. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ గతంలో తెలంగాణ హైకోర్టులో రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ దాఖలు తరువాతే ఎంపీ రఘురామను అరెస్ట్ చేసి సీఐడీ కస్టోడియల్ టార్చర్ చేసింది. జగన్ బెయిల్ రద్దుపై సరైన విధంగా సీబీఐ స్పందించలేదు. సీబీఐ రిప్లైతో జగన్ బెయిల్ రద్దు పిటిషన్ను హైకోర్టు తోసివుచ్చింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రఘురామ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నేర తీవ్రతను గుర్తించి జగన్మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టును రఘురామ కోరారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి, కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరుగుతోందని పిటిషన్లో రఘురామ పేర్కొన్నారు. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్పై ఉన్న జగన్... ట్రయల్ కోర్టు ముందు హాజరుకాకుండా శాశ్వత మినహాయింపు పొందారని పిటిషన్లో రఘురామ పేర్కొన్నారు. కేసు దర్యాప్తు ప్రారంభం అయ్యి పదేళ్లయినా.. అభియోగాల నమోదు జరగకపోయినా.. దర్యాప్తు సంస్థ సంతోషంగా మౌనంగా ప్రేక్షక పాత్ర పోషిస్తోందని పిటిషన్లో ఆరోపించారు. ఇవే విషయాలను తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లో పేర్కొన్నప్పటికీ... పరిగణనలోకి తీసుకోకుండా కొట్టివేసిందని రఘురామ తెలిపారు. తదుపరి విచారణలో ఏం జరుగుతుందన్నదానిపై జగన్ కేసులు ఎంత వేగంగా విచారణ జరుగుతాయన్నదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కులమతాల పేరుతో విధ్వంసమే జగన్ అజెండా

● రాష్ట్రాన్ని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశారు ● కులముద్ర వేసి అమరావతి రాజధానిని నాశనం చేశారు ● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



మంగళగిరి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : స్వార్థ రాజకీయాల కోసం సమాజాన్ని కుల,మతాల పేరుతో చీల్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేయడమే జగన్మోహన్ రెడ్డి అజెండా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి శ్రీచక్ర అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ పరిపాలన ప్రజావేదిక కూల్చివేతతో మొదలైంది. కులముద్ర వేసి అమరావతి రాజధానిని నాశనం చేశారు. కోవిడ్ సమయంలో కోవ్యాక్సిన్ తయారుచేసి ప్రపంచానికి తెలుగోడి సత్తాచాటిన భారత్ బయోటెక్ పై కూడా కుల ముద్ర వేశారు. దీంతో ఏపిలో 1200 కోట్లతో యూనిట్ పెట్టాలనుకున్న ఆ సంస్థ ఒరిస్సాకు తరలివెళ్లింది. జగన్ వినాశకర చర్యల కారణంగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాకపోగా, ఇక్కడి పరిశ్రమలు కూడా పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. మన బిడ్డలు ఉద్యోగాల కోసం తమిళనాడు, బెంగుళూరు, కర్నాటక వెళ్లాల్సిన దుస్థితి కల్పించారు. అభివృద్ధి చేయడం చేతగాని జగన్ ఏపిని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చి యువత భవిష్యత్తును నాశనం చేశారు. 3రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడిన జగన్ ఎక్కడా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. విశాఖలో రుషికొండను బోడిగుండుచేసి 500 కోట్లతో ప్యాలెస్ మాత్రం కట్టుకున్నాడు. అమరావతి రాజధానిని కొనసాగించి ఉంటే 5లక్షలమందికి ఉపాధి అవకాశాలు లభించేవి. జగన్ విధానాల కారణంగా రాష్ట్రం 30ఏళ్లు వెనక్కివెళ్లింది. అభివృద్ధి అంటే కూల్చివేతలు కాదు. 2014లో రాష్ట్ర విభజన ఆంధ్రులు కోరుకున్నది కాదు. కట్టుబట్టలతో ఆనాడు బయటకు గెంటివేయబడిన పరిస్థితుల్లో అందరినీ ఒప్పించి చంద్రబాబు అమరావతి రాజధానికి శ్రీకారం చుట్టారు. దీనికి జగన్ కూడా సంపూర్ణ మద్దతు తెలిపారు. 99శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారు. రాజధాని డిజైన్,మాస్టర్ ప్లాన్ కోసం చంద్రబాబు రేయింబవళ్లు కష్టపడ్డారు. పనులు వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో ఒక్కచాన్స్ పేరుతో అధికారం చేపట్టిన జగన్ 5కోట్లమంది ప్రజల భవిష్యత్తును దెబ్బతీశారని విమర్శించారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఎన్నికల తర్వాత అమరావతి రాజధానిని పూర్తిచేసి తీరుతాం. చంద్రబాబునాయుడు సైబర్ టవర్స్ కడితే కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఎగతాళి చేశారు, నేడు హైదరాబాద్ ఐటి పరిశ్రమ 10లక్షలమంది యువత ఉపాధి పొందుతున్నారు. విజనరీ నాయకుడికి, విధ్వంస పాలకుడికి తేడాను యావత్ రాష్ట్రప్రజలు గమనించాల్సి ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సిలబస్ లో మార్పులు చేయాల్సి ఉంది. తొలిఏడాదిలోనే కెజి టు పిజి సిలబస్ ను ప్రక్షాళన చేస్తాం. నైపుణ్యంతో కూడిన విద్యను అందించి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం. అభివృద్ధి, సంక్షేమాలను బ్యాలెన్స్ చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తాం. గతంలో జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పి నమ్మించినంతగా మేం వాస్తవాలను ప్రజలకు చెప్పలేకపోయాం, ఇది ఖచ్చితంగా మా బలహీనతేనని యువనేత లోకేష్ చెప్పారు.

## కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

### కోర్టు నుంచి స్వల్ప ఊరట



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అవసరమైన వసతులు కల్పించాలని రౌస్ ఎవెన్యూ కోర్టు తాజాగా, మరోసారి జైలు అధికారులను ఆదేశించింది. మరోవైపు, కొన్ని వస్తువులను స్వయంగా సమకూర్చుకునేందుకు అవకాశం ఇచ్చింది. జపమాల, పుస్తకాలు, పెన్నులు, ఇతర వస్తువులతోపాటు మెడిటేషన్ చేసుకునేందుకు అనుమతించింది. అంతేగాక, ఇంటి నుంచి ఆహారం, పరుపు, దుప్పట్లు తెచ్చుకునేందుకు, ఆభరణాలు ధరించేందుకు, లేసులు లేని బూట్లకు అనుమతించాలని రౌస్ ఎవెన్యూ కోర్టు ఆదేశించింది. మార్చి 26న ఇచ్చిన ఉత్తర్వుల్లో ఏ అక్కటీ అనుమతించడం లేదని కవిత తరవు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్న అన్నింటినీ తెచ్చుకునేందుకు అనుమతించినట్లు జైలు సూపరింటెండెంట్ న్యాయస్థానానికి తెలిపారు. దీనిపై స్పందించిన రౌస్ ఎవెన్యూ కోర్టు మరోసారి స్పష్టంగా లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేసింది. బీఆర్ఎస్ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్లపై విచారణ ఏప్రిల్ 4కు వాయిదా పడింది. సుదీర్ఘ వాదనలు అనంతరం, ఈడీ దాఖలు చేసిన కౌంటర్కు రిజాయిండర్ దాఖలు చేసేందుకు కవిత తరవు న్యాయవాది అభిషేక్ సింఘ్వి సమయం కోరారు. ఈ మేరకు న్యాయస్థానం విచారణ వాయిదా వేసింది.తన కుమారుడి పరీక్షల దృష్ట్యా ఏప్రిల్ 16వరకు బెయిల్ మంజూరు చేయాలని, మార్చి 26న ఆమె రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కవిత పిటిషన్పై సమాధానం చెప్పాలని.. రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఈడీకీ నోటీసులు జారీచేసింది. ఈడీ కస్టడీ మార్చి 26న ముగియటంతో అదేరోజు రౌస్అవెన్యూ కోర్టులో దర్యాప్తు సంస్థ అధికారులు ఆమెను హాజరుపరిచారు.కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని, పలువురు నిందితులను ఇంకా ప్రశ్నిస్తున్నందున 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పంపాలని కోరారు. కవిత కుమారుడికి పరీక్షల షెడ్యూల్ విడుదల అయ్యిందని కోర్టుకు వెల్లడించిన ఆమె తరవు న్యాయవాది, మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరువైవులా వాదనలు విన్న కోర్టు కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 9 వరకూ ఈ రిమాండ్ కొనసాగనుండగా ఆమెను తిహార్ జైలుకు అధికారులు పంపించారు. ఈ నేపథ్యంలోనే కవిత దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్ పై న్యాయస్థానం విచారణ జరిపింది. ఈడీ కౌంటర్కు ఏప్రిల్ 3 సాయంత్రానికి రిజాయిన్డర్ దాఖలు చేస్తామని కవిత తరవు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఈ మేరకు తదుపరి విచారణ ఏప్రిల్ 4న మధ్యాహ్నం రెండున్నరకు రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది.

## పిఠాపురం ప్రజలకు అందుబాటులో ఉంటా

● ఈ నియోజక వర్గం సర్వతోముఖాభివృద్ధి బాధ్యత నాది ● కూటమి అధికారంలోకి రాబోతోంది ● వైసీపీ ఫ్యాన్‌కి సౌండ్ ఎక్కువ, గాలి తక్కువ జనసేన గ్లాసుకి పదునెక్కువ ● జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



పిఠాపురం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించబోతున్నాం. కూటమి అధికారంలోకి రాబోతోందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలు జనసేన అభ్యర్థులతోపాటు కూటమి పోటీ చేసిన స్థానాల్లో మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. సోమవారం సాయంత్రం పిఠాపురం నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రముఖులు జనసేన పార్టీలో చేరారు. న్యాయవాదులు, ప్రముఖ వైద్యులు, వైసీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, పలువురు ప్రముఖులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. సుమారు 100 మందికి పైగా పవన్ కళ్యాణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీని అర్థం చేసుకుని బలోపేతం చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి ఒక్కరినీ సాదరంగా జనసేన కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నాం. పిఠాపురం నియోజకవర్గ ప్రజానీకం మొత్తాన్ని కలవాలన్న ఆశ ఉన్నప్పటికీ కొన్ని భద్రతాపరమైన కారణాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కిరాయి మూకలు సన్నటి బ్లేడులతో వచ్చి జనంలో కలసిపోయి మన మీద దాడులు చేస్తున్నారు. ప్రత్యర్థుల పన్నాగాలు గమనిస్తూ మనమంతా ముందుకు వెళ్లాలి. శ్రీపాద శ్రీవల్లభుడి సాక్షిగా, బంగారు పాపమ్మ దర్గా సాక్షిగా, బాప్టిస్ట్ చర్చి సాక్షిగా పిఠాపురం ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటా.

## ఏపీ కాంగ్రెస్ అభ్యర్థులు దాదాపు ఖరారు

● కడప లోక్‌సభ స్థానం నుంచి వైఎస్ షర్మిల ● పోటీకి దూరంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి ● రాజ మహేంద్రవరం నుంచి గిడుగు రుద్రరాజు ● 117 అసెంబ్లీ, 17 ఎంపీ స్థానాలకు ప్రకటించిన అధిష్ఠానం



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ దాదావుగా ఖరారు చేసింది. ఢిల్లీ లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశంలో ఈ మేరకు అభ్యర్థుల జాబితాకు తుది రూపు తీసుకొచ్చినట్లు సమాచారం. సీఈసీ భేటీకి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. 117 అసెంబ్లీ, 17 లోక్సభ స్థానాలకు అభ్యర్థులుగా పలువురి పేర్లకు ఆ పార్టీ అధిష్ఠానం ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. 58 అసెంబ్లీ, 8 లోక్సభ స్థానాల అభ్యర్థులను పెండింగ్లో ఉంచినట్లు సమాచారం. కడప లోక్సభ స్థానం నుంచి వైఎస్ షర్మిల, రాజ మహేంద్ర వరం నుంచి గిడుగు రుద్రరాజు పోటీ చేయడం దాదావు ఖాయమైంది. వీరితో పాటు సత్యారెడ్డి (విశాఖపట్నం), పళ్లంరాజు (కాకినాడ), జేడీ శీలం (బాపట్ల) అభ్యర్థిత్వాలు ఖరారైనట్లు తెలిసింది. పెండింగ్లో ఉన్న పార్లమెంట్ స్థానాల్లో నంద్యాల, తిరుపతి, అనంతవురం, కర్నూలు, విజయవాడ, అరకు, గుంటూరు, అమలావురం ఉన్నాయి. ఈ ఎన్నికల్లో పోటీకి పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి రఘువీరారెడ్డి దూరంగా ఉంటున్నట్లు తెలిసింది.

**పింఛన్లు డీబీటీ ద్వారా పంపిణీ చేయాలి : ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

పింఛన్లు పంపిణీ చేయకుండా వైసీపీ ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.

పంపిణీకి రాష్ట్రంలో ఉద్యోగులు లేరా? అని నిలదీశారు. ఢిల్లీలో మీడియాతో ఆమె మాట్లాడారు. పింఛన్ల పంపిణీ ఆలస్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారు. ఈ విషయంపై సీఎస్తో మాట్లాడాను. 3వ తేదీ నుంచి వారం పాటు పెన్షన్లు ఇస్తామని చెప్పారు. లబ్ధిదారులు పింఛను అందుకునేందుకు 10 రోజులు నిరీక్షించాలా? డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) ద్వారా ఇవ్వాలని ఈసీ ఆదేశాలిస్తే ఎందుకు అమలు చేయడం లేదు? డీబీటీ ద్వారా వెంటనే పింఛన్లను పంపిణీ చేయాలి. లేకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ ఆందోళనలు చేపడతామని షర్మిల హెచ్చరించారు.

## అస్సోం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కోత రవికుమార్



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన డాక్టర్ కోత రవికుమార్ అసోం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. సీనియర్ ఐఏఎస్ రవి స్వగ్రామం శ్రీకాకుళం జిల్లాలోని సంతబొమ్మాళి మండలం కోటపాడు గ్రామం. ప్రస్తుతం రవి అసోంలో అడిషనల్ చీఫ్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. 1993 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన రవి ప్రాథమిక విద్యాభ్యాసం కొత్తూరు కోటపాడులో జరిగింది. హైస్కూల్ విద్యాభ్యాసం దండుగోపాలవురంలో, ఇంటర్మీడియట్ టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివారు. బాపట్లలో ఏజీబీఎస్సీలో సీటు రావడంతో చేరారు. ఆ తరువాత బాపట్లలోనే అగ్రికల్చర్ ఎమ్మెస్సీ, కొన్నాళ్ల తరువాత ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (న్యూఢిల్లీ)లో పీహెచ్డీని పూర్తిచేశారు.



## కాక రేపుతున్న కేసీఆర్ పాలక పక్షం ఎదురుదాడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: లోక్సభ ఎన్నికలకు గడువు సమీపిస్తోన్న కొద్దీ తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. వలసలు, చేరికలు జోరుగా సాగుతున్నాయి. ప్రత్యేకించి- ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి వలసల బెడదను ఎదుర్కొంటోంది. సీనియర్లు సైతం కేసీఆర్, ఆయన పార్టీకి గుడ్బై చెబుతున్నారు. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల్లో చేరుతున్నారు. ఈ పరిస్థితుల్లో లోక్సభ ఎన్నికలను ఎదుర్కొనడానికి సమాయాత్తం అయ్యారు కేసీఆర్. జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టారు. నీరు అందక ఎండిపోతున్న పంటలను పరిశీలించడానికి ఉద్దేశించిన పర్యటనలు ఇవి. కరవుతో బారిన పడ్డ రైతన్నలను పరామర్శించడం, వారిలో ధైర్యం నింపడానికి ఆయన ఈ పర్యటన చేపట్టారు. తెలంగాణలో గల 17 లోక్సభ నియోజకవర్గాలకు మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల సంఘం. ఒకే విడతలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడుతాయి. 17 లోక్సభ స్థానాల్లో అత్యధికం బీఆర్ఎస్ ఖాతాలో ఉన్నాయి. తొమ్మిది స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతోంది. నాలుగు చోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఏఐఎంఐఎం ఒక స్థానాన్ని నిలబెట్టుకున్న విషయం తెలిసిందే. లోక్సభ ఎన్నికలపై తమకు ఉన్నపట్టును మరింత పెంచుకోవడానికి కేసీఆర్ సర్వశ క్తులను ఒడ్డుతున్నారు. పొలం బాట పట్టారు. ఇప్పటికే జనగామ, సూర్యాపేట్, నల్గొండ జిల్లాల్లో పర్యటించారు. ఈ నెల 5వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించనున్నారాయన. కరీంనగర్ రూరల్, వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలిస్తారు. కేసీఆర్ చేపట్టిన జిల్లా పర్యటనలు, పొలంబాట కార్యక్రమంపై అధికార కాంగ్రెస్ ఎదురుదాడి మొదలు పెట్టింది. తన ఉనికిని కాపాడుకోవడానికే కేసీఆర్ పొలంబాట పట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఎంత ప్రయత్నించినా ఇక బీఆర్ఎస్ తెలంగాణలో మనుగడలోకి రాబోదని తేల్చి చెప్పారు. తమ పార్టీలో చేరుతున్న వలసలను బట్టి చూస్తేంటే తన పార్టీ మిగలదనే భయం కేసీఆర్కు పట్టుకుందని ఉత్తమ్ ఆరోపించారు. కేసీఆర్ ఆ భయంతోనే ఉన్నారని పేర్కొన్నారు. నీటి పారుదల రంగాన్ని సర్వనాశనం చేసిందే కేసీఆరేనని ధ్వజమెత్తారు. ఈ కారణం వల్ల తెలంగాణ రైతులకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# సర్కారు అప్రమత్తం

- అధిక ఉష్ణోగ్రతతో తల్లడిల్లుతున్న జనం
- వ్యాధుల బారిన పడకుండా నష్ట నివారణ చర్యలు
- జిల్లా కలెక్టర్లకు ఆదేశం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్:: ప్రస్తుత ఏప్రిల్, మే మాసాల్లో అధిక ఉష్ణోగ్రతతో కూడిన ఎండలు ఉన్నందున వడదెబ్బ, డీ-హైడ్రేషన్ తదితర వ్యాధులకు గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో త్రాగు నీటి సరఫరా, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ధాన్యం కొనుగోలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, దాన కిషోర్, క్రిష్టినా చోంగ్తు, సందీప్ సుల్తానియా, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డీ.ఎస్. చౌహాన్, జీహెచ్ ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రోస్, సీడీఎంఏ దివ్య, విద్యా శాఖ కమీషనర్ దేవసేన, కుటుంబ ఆరోగ్య శాఖ కమీషనర్ కర్ణన్, జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ఈ రెండు మాసాల్లో రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణా ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం లలో 45 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకుని తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా వేసవిలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్తలపై ప్రజలను పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఐ.వీ ఫ్లూయిడ్లు, ఇతర మందులను పెద్ద మొత్తంలో పంపిణీ చేశామని, వాటిఅన్నింటినీ సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అందుబాటులో ఉంచామని శాంతి కుమారి వెల్లడించారు. అదేవిధంగా, ఓఆర్ఎస్ పాకెట్లను కూడా ప్రతీ ఆశా కార్యకర్తల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఉపాధి హామీ పనుల కేంద్రాలవద్ద కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గంటల మధ్య పిల్లలు, వృద్దులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు కూడా ఎండదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. మంచినీటి సరఫరా పర్యవేక్షణకు స్పెషల్ అధికారులు రాష్ట్రంలో మంచినీటి సరఫరాను మరింత సమర్థవంతంగా చేసేందుకు ప్రతీ మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్టు సి.ఎస్ తెలిపారు. ప్రతీ రోజు మంచినీటి సరఫరా ను పర్యవేక్షించడానికి ప్రతీ మండలానికి జిల్లా స్థాయి అధికారిని, ప్రతీ వార్డు, గ్రామానికి మండల స్థాయి అధికారిని నియమిస్తున్నట్టు చెప్పారు. స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం జిల్లాలో మంచినీటి సరఫరాను పర్యవేక్షిస్తారని అన్నారు. ఏగ్రామంలో నైనా మంచినీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే, ఆయా గ్రామాల్లోని వ్యవసాయ బావుల నుండి అద్దె ప్రాతిపదికపై నీటిని సరఫరా చేయాలని సూచించారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని అందించాలన్నారు. ఇప్పటికే, అన్ని గ్రామాలు, వార్డులలోని బోరుబావుల మరమ్మతులు, ఫ్లషింగ్ లను పూర్తి చేయడంతోపాటు పైప్ లైన్ల లీకేజీలను అరికట్టడం జరిగిందని తెలియచేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి పాలేరు జలాశయానికి తాగునీటి అవసరాలకు నేడు ఉదయం క్యూసెక్కుల జలాలను విడుదల చేయడం జరిగిందని, ఈ జలాలు పాలేరు ప్రాజెక్టుకు చేరుకునేలా నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు 7149 కేంద్రాల ఏర్పాటు రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోలుకు 7149 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, మరో నాలుగైదు రోజుల్లో ఈ కేంద్రాలన్నీ ప్రారంభమవుతాయని తెలియ చేశారు. ఇప్పటికే, ప్రారంభమైన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. గ్రామాల్లో ప్రయివేటు కాంటాలను తెరిచి ఎం.ఎస్.పీ కన్నా తక్కువ ధరకు కొనుగోళ్లు చేసే వారిని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో మనవూరు -మనబడి కార్యక్రమం కింద అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటినీ సంబంధిత ఏజెన్సీల ద్వారా వెంటనే ప్రారంభించి, వాటి పురోగతిని పర్యవేక్షించాలని కలెక్టర్లను ఆదేశించారు.

### జూన్ 2న

## ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు

**మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ను వాయిదా వేసిన ఎన్నికల సంఘం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఉమ్మడి మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు వాయిదా పడింది. లోక్సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో మంగళవారం జరగాల్సిన ఈ ప్రక్రియను జూన్ 2వ తేదీకి వాయిదా వేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. కాగా, గత గురువారం ఈ స్థానానికి ఉప ఎన్నిక పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లా పరిధిలో 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా పురపాలక సంఘాల కౌన్సిలర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎక్స్ అఫీషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నార. ఓటింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను మహబూబ్నగర్ బాలుర జూనియర్ కాలేజీలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన ఎమ్మెల్సీకి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలోనే జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరవున మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ తరవున నవీన్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్ గౌడ్ పోటీలో నిలిచారు. కాగా, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు జూన్ 2వ తేదీన విడుదల కానున్నాయి. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 200 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడం ఖాయమని టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.


ఈ-వేలం విక్రయ ప్రకటన
ముక్తార్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇన్ లిక్విడేషన్)
(CIN: U13100GA2004PTC003585)

నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం. B-2/B-3, ఫేజ్ I వెర్నా ఇండస్ట్రియల్ ఎస్టేట్, వెర్నా, గోవా- 403722, ఇండియా. IBC 2016లోని సెక్షన్ 35(f) ప్రకారం లిక్విడేషన్ ఎస్టేట్లో భాగమైన ముక్తార్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్) యాజమాన్యంలోని ఆస్తుల విక్రయం, గౌరవనీయమైన NCL బెంచ్ నియమించిన లిక్విడేటర్ ద్వారా అందించబడిన లిక్విడేషన్ ప్రాసెస్ రెగ్యులేషన్స్ రెగ్యులేషన్ 33తో చదవబడుతుంది. I.A 1211 2022లో C.P (IB) నం. 1078/MB/C-IV/2020లో 01.02.2023 నాటి దివాలా మరియు దివాలా కోడ్, 2016 ("కోడ్") ఆర్డర్ను చూడండి.
ఆన్లైన్ ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్ NeSL ద్వారా https://nbid.nesl.co.in/app/loginలో బిడ్డింగ్ జరుగుతుంది. ఈమెయిల్ ఐడి: araventhanse@nesl.co.in gunjann@nesl.co.in మొబైల్ నంబర్: +91 93846 76709. +91 84470 18554.

| ఆస్తి వివరములు | రిజర్వ్ ధర (Amt. in INR.) | ప్రారంభ ధృడమైన డబ్బు డిపాజిట్ (Amt. in INR.) | పెరుగుతున్న విలువ (Amt.in INR.) |
|---|---|---|---|
| **OPTION A** దివాలా మరియు దివాలా బోర్డ్ ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని 32వ నిబంధన నిబంధన (ఇ) పరంగా కార్పొరేట్ రుణగ్రహీత యొక్క విక్రయం. **వేలం తేదీ మరియు సమయం: 30 ఏప్రిల్ 2024 (మంగళవారం) మ॥ 12:00 గంటలకు నుండి మ॥ 1:00 గం॥లు (సాయంత్రం 05:00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)** | | | |
| కార్పొరేట్ రుణగ్రహీత, ముక్తార్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ విక్రయం, ప్లాట్ నెం. B-2/13-3, ఫేజ్ I వెర్నా ఇండస్ట్రియల్ ఎస్టేట్, వెర్నా, గోవా- 403722, ఇండియాలో ఉన్న రిజిస్టర్డ్ కార్యాలయంగా కొనసాగుతోంది. | INR. 28,16,10,000 /- | INR. 50,00,000/- | INR. 10,00,000/- |
| **OPTION B** దివాలా మరియు దివాలా బోర్డ్ ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని నిబంధన 32లోని క్లాజ్ (a) & (c) ప్రకారం స్వతంత్ర ప్రాతిపదికన/పార్సెల్లలో కార్పొరేట్ రుణగ్రహీత యొక్క ఆస్తుల విక్రయం, 2016. **వేలం తేదీ మరియు సమయం: ఏప్రిల్ 30 2024 (మంగళవారం) మ॥ 02:00 గంటల నుండి మ॥ 3:00 గం॥లు (సాయంత్రం 05:00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)** | | | |
| **LOT 1** 1. లీజు హోల్డ్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ప్లాట్ నెం.B2 & B3, గ్రామం నాగోవా, వేమా ఇండస్ట్రియల్ ఎస్టేట్, తాలూకా- సాల్సెట్, జిల్లా- దక్షిణ గోవా. (3,036 SMT) 2. నాగోవా గ్రామంలోని ప్లాట్ నెం. B2 & B3 వద్ద ఉన్న కార్యాలయ భవనం. | INR. 5,05,29,307/- | INR. 25,00,000/- | INR. 1,79,400/- |
| **LOT 2** రెసిడెన్షియల్ ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉండటం 1. ప్లాట్ నెం. F-5,121, గోగోలా, మార్గోవ్ మున్సిపల్, తాలూకా- సాల్సెట్, జిల్లా- దక్షిణ గోవా. (442.80 SMT) 2. ప్లాట్ నెం.F-6, గోగోలా, మార్గోవ్ మున్సిపల్, తాలూకా- సాల్సెట్, జిల్లా- దక్షిణ గోవా. (450.90 SMT) 3. ప్లాట్ నెం.F-7, గోగోలా, మార్గోవ్ మున్సిపల్, తాలూకా- సాల్సెట్, జిల్లా- దక్షిణ గోవా. (450.90 SMT) ప్లాట్ నెం.F-8, గోగోలా, మార్గోవ్ మున్సిపల్, తాలూకా- సాల్సెట్, జిల్లా- దక్షిణ గోవా. (450.90 SMT) | INR. 2,61,84,079/- | INR. 13,00,000/- | INR. 93,000/- |
| **LOT 3** ఫ్రీహోల్డ్ ఓపెన్ రెసిడెన్షియల్ ల్యాండ్ ఉండటం గోగోల్ హౌసింగ్ బోర్డ్, చల్తా నం. 3, P.T. షీట్ సంఖ్య 121, గోగోలా, మార్గోవ్ మున్సిపల్, తాలూకా- సాల్సెట్, జిల్లా- దక్షిణ గోవా, గోవా- 403601. (1,638 SMT) | INR. 1,52,52,054/- | INR. 8,00,000/- | INR. 54,200/- |
| **LOT 4** ఫ్రీహోల్డ్ ల్యాండ్ బీయింగ్ ప్లాట్ - A, గ్రామం- సావో జోస్ డి ఏరియల్, Sr నం. 120/1, తాలూకా- సాల్సెట్, జిల్లా- దక్షిణ గోవా. (19,218 SMT) (ఈ భూమిపై ఉన్న భవనాన్ని ముక్తార్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (I) ప్రైవేట్ లిమిటెడ్- లిక్విడేషన్లో 30-04-2024న జరగనున్న ఇ-వేలంలో విక్రయిస్తోంది. ప్రస్తుత వేలంలో లాట్ నెం.4లో ఏదైనా బిడ్డర్ బిడ్డింగ్ ముక్తార్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (I) ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఇ-వేలంలో లాట్ నంబర్ 1 కోసం తప్పనిసరిగా వేలం వేయాలి | INR. 9,11,59,721/- | INR. 46,00,000/- | INR. 3,23,700/- |
| **LOT 5** ఫ్రీహోల్డ్ ఓపెన్ ల్యాండ్ ఉండటం 1. Sy నెం. 13/3, 13/4, 14/1, & 14/2 కింద సర్వే చేయబడిన ఆస్తి గోర్లా లేదా గాట్ లేదా నోమోస్. ఎప్పుడు. గ్రామం- కావోరెం, తాలూకా- క్యూపెం, జిల్లా-దక్షిణ గోవా. (55,910 SMT) 2. ప్లాట్ సి, 12/1, గ్రామం- కావోరెం, తాలూకా- క్వెపెం, జిల్లా-దక్షిణ గోవా. (1,60,000 SMT) ప్లాట్ B, 12/1, గ్రామం- కావోరెం, తాలూకా-క్యూపెం, జిల్లా-దక్షిణ గోవా. (25,300 SMT) | INR. 6,89,00,023/- | INR. 34,00,000/- | INR. 2,44,700/- |
| **LOT 6** ఫ్రీహోల్డ్ ఓపెన్ ల్యాండ్ ప్లాట్ B-2, గ్రామం- పిల్లియం, తాలూకా- ధర్బందోరా, జిల్లా- ఉత్తర గోవా. (6,000 SMT) | INR. 66,74,152/- | INR. 3,00,000/- | INR. 23,700/- |
| **LOT 7** ప్లాంట్ & మెషినరీ | INR. 2,23,90,162/- | INR. 11,00,000/- | INR. 79,500/- |
| **LOT 8** సెక్యూరిటీలు & ఫైనాన్షియల్ ఆస్తులతో పాటు కంపెనీ అమ్మకం మాత్రమే | INR. 5,20,502/- | INR. 30,000/- | INR. 1,800/- |

ముఖ్యమైన విషయాలు:
1. ప్రతి ఎంపిక/లాట్ కోసం EMDని సమర్పించినప్పుడు రెండు ఎంపికలలో బిడ్డింగ్ అనుమతించబడుతుంది.
2. ఎంపిక A కింద అత్యధిక బిడ్డర్ పైన పేర్కొన్న విధంగా బిడ్ విలువను అందిస్తే, ఎంపిక A క్రింద H1 బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్గా ప్రకటించబడతారు మరియు ఎంపిక B క్రింద ఈ-వేలం స్వయంచాలకంగా రద్దు చేయబడుతుంది/ ఉపసంహరించబడుతుంది. లేదంటే ఎంపిక B కింద సంబంధిత లాట్లలో అత్యధిక బిడ్డర్లు విజయవంతమైన బిడ్డర్లుగా ప్రకటించబడతారు.
3. అమ్మకం "ఎక్కడ ఉందో అలాగే", "ఏది ఉందో", "ఏదైనా ఉంది", "ఏదైనా ఉంది" మరియు "రికోర్స్ బేసిస్ లేకుండా" విక్రయం జరుగుతుంది మరియు దాని ప్రకారం, అమ్మకం ఏ విధమైన లేకుండా ఉంటుంది వారెంటీలు మరియు నష్టపరిహారం.
4. ప్రస్తుత సేల్ నోటీసు తప్పనిసరిగా ఇ-వేలం ప్రక్రియ పత్రాలతో పాటు చదవాలి, ఇందులో ప్రాసెస్ మరియు అర్హత పత్రాల సమర్పణ కోసం సమయపాలన, VDR యాక్సెస్, సైట్ సందర్శన, డ్యూ డిలిజెన్స్ మొదలైన వాటి వివరాలు ఉంటాయి. వివరించబడ్డాయి. ఈ-వేలం ప్రాసెస్ డాక్యుమెంట్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ నేషనల్ ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ లిమిటెడ్ వెబ్సైట్లో అందుబాటులో ఉంటుంది. (NeSL) వెబ్సైట్: https://nesl.co.in/auction-notices-under-Ibc/from ఏప్రియల్ 02, 2024.
5. ఆసక్తిగల బిడ్డర్లు ఈ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్ డాక్యుమెంట్లో సూచించిన విధంగా సంబంధిత నిబంధనలు మరియు షరతులను తప్పనిసరిగా చదివి, అంగీకరించిన తర్వాత ఈ-వేలం ప్రక్రియలో నిర్దేశించిన పద్ధతిలో 17-04-2024లోపు తమ ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించాలి.
6. లిక్విడేటర్ ఏదైనా లేదా అన్ని ఆఫర్(ల)ని అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఈ-వేలంను వాయిదా వేయడానికి/వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి/సవరించడానికి/ముగింపు చేయడానికి లేదా వేలం నుండి ఏ దశలోనైనా ఎటువంటి కారణాలను పేర్కొనకుండా వాటి ఆస్తులను ఉపసంహరించుకోవడానికి సంపూర్ణ హక్కును కలిగి ఉంటాడు. .
7. కోడ్లోని సెక్షన్ 35లోని క్లాజ్ (1)లోని సబ్-క్లాజ్ (ఎఫ్)కి సంబంధించిన ప్రొవిసో ప్రకారం, సెక్షన్ 29ఏలోని సెక్షన్ 29లో పేర్కొన్న అర్హత ప్రమాణాలను అందుకోవడంలో విఫలమైతే ఆసక్తిగల బిడ్డర్ బిడ్ను సమర్పించడానికి అర్హత పొందరు. కోడ్ (కాలానుగుణంగా సవరించబడింది).
8. విజయవంతమైన బిడ్డర్ అటువంటి డిమాండ్ నుండి 30 రోజులలోపు బ్యాలెన్స్ విక్రయాన్ని పరిగణనలోకి తీసుకోకపోతే, వడ్డీ 12% p.a. వాస్తవ చెల్లింపు తేదీ వరకు విధించబడుతుంది మరియు లిక్విడేటర్ చేసిన ప్రారంభ డిమాండ్ తేదీ నుండి 90 రోజులలోపు చెల్లింపులు చేయకపోతే, అమ్మకం రద్దు చేయబడుతుంది.
9. ఏదైనా సందేహాల కోసం సూట్-1 బి, 1వ అంతస్తు, 22/28A మనోహర్పుకుర్ రోడ్, కోల్కతా-700029, పశ్చిమ బెంగాల్, ఇండియా అనే కరస్పాండెన్స్ చిరునామాను సంప్రదించండి లేదా ప్రాజెక్ట్ నిర్దిష్ట ఈమెయిల్ ఐడికి మెయిల్ చేయండి: muktarminerals.sipl@gmail .com

తేది మరియు స్థలం: ఏప్రియల్ 2, 2024, కోల్కతా

సం/-
అనూప్ కుమార్ సింగ్
IBBI/IPA-001/IP-P00153/2017-18/10322
లిక్విడేటర్ ఆఫ్ ముక్తార్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్
AFA valid till 23rd December 2024
నమోదిత చిరునామా: 4వ అంతస్తు, ఫ్లాట్ 4ఎ, బైద్యరాజ్ నికేత్, 2/28ఎ, మనోహర్ పుకూర్ రోడ్, దేశప్రియ పార్క్ దగ్గర, కోల్కత - 700029, వెస్ట్ బెంగాల్
Reg. email id: anup_singh@stellarinsolvency.com


# ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై 5న నిరసన

- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన రేవంత్ సర్కార్
- కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 5న నిరసనలు
- కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ సీట్లు భాజపా గెలిచేందుకు బిజెపి కిసాన్ మోర్చా శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి పిలువునిచ్చారు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పదాధికారులు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న ఆయన శాసనసభ ఎన్నికల్లో అనేక వాగ్దానాలు రైతులకు ఇచ్చి నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ప్రధానంగా రెండు లక్షల రూపాయల లోపు వ్యవసాయ రుణమాఫీ హామీ చేస్తానని ఎన్నికలకు ముందుమాట ఇచ్చి రేవంత్ రెడ్డి మాట తప్పారని రైతు భరోసా మాటే మరిచారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలను పెంచడంతోపాటు కిసాన్ సమ్మాన్ నిది ద్వారా రైతులకు దేశవ్యాప్తంగా 6000 రూపాయల సహకారం అందిస్తున్న ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అన్నారు. సహకారం అందిస్తున్న ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిది అన్నారు. నరేంద్ర మోడీ రైతుల ప్రధానిగా చరిత్రలో నిలిచిపోతారని తెలంగాణలో కిసాన్ మోర్చా గ్రామస్థాయిలో పర్యటించి రైతు జాగరణ చేయాలని కిషన్ రెడ్డి కిసాన్ మోర్చా శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 5వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టనున్న రైతు సత్యాగ్రహం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కిషన్ రెడ్డి పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి పాపయ్య గౌడ్ బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిలు పడమటి జగన్ మోహన్ రెడ్డి మరిపల్లి అంజయ్య యాదవ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి కిరణ్ గౌడ్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్ గౌడ్ మహిపాల్, నరసింహారెడ్డి చిలుకూరి రమేష్ వివిధ జిల్లాల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# కేసీఆర్కు గిఫ్ట్గా ఇద్దాం

- బీఆర్ఎస్ పార్టీ ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ను గెలిపిద్దాం
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించి కేసిఆర్ కు గిఫ్టుగా ఇద్దామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎన్నికల్లో గెలవడం ద్వారా సత్తా చాటాలని ఆమె పిలువునిచ్చారు.సోమవారం చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ లో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తో పాటు ఎమ్మెల్సీలు దయానంద్ గుప్తా, సురభి వాణిదేవి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా గెలుపొందిన నాయకులు పార్టీని వదిలిపోయారని, బీసీ నేతకు కేసిఆర్ అవకాశం కల్పించాలని కాసాని జ్ఞానేశ్వర్ గెలువు కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని సూచించారు. 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, ఆ కులాల సమస్యలను అప్పటి ప్రభుత్వం తీసుకువెళ్లిన ఘనత జ్ఞానేశ్వర్ కి దక్కుతుందన్నారు. అంత మంచి వ్యక్తిని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా పంపించినందుకు బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు చేవెళ్ల గడ్డ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ అంటే తపన, ఆరాటం, తెలంగాణ ప్రజలు బాగుండాలని నిరంతరం ఆలోచించే ఏకైక వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. ఈ నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ వచ్చినంక కరెంటు కట్ అవుతుంటే రైతులు కన్న ఎక్కువ కేసీఆర్ బాధపడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోదాను మరిచి మాట్లాడుతున్నారని, ఇంకా ఆయన పిసిసి అధ్యక్షుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నట్లు మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కెసిఆర్ నిషాన చెరిపేస్తామని మాట్లాడుతున్నారని, అది సాధ్యం కాదన్నారు. బీఆర్ఎస్ నుంచి కొంత మంది వెళ్ళిపోతున్నారని, వాడు పోతున్నాడు.. వీడు పోతున్నాడు పార్టీ పని అయిపోయిందని కొంతమంది మాట్లాడుతున్నారని, ఎవరు ఎక్కడ పోయినా 60 లక్షల మంది సైన్యం కేసీఆర్ వెంటే ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని తెలిపారు. బిజెపి నాయకులు ఏం చేశారని ఓటు వేయాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుదుతూ చేవెళ్ల ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జడ్పీ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా ఎంతో సేవ చేశారని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. బీసీ నేతగా తనకు బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎంపీగా అవకాశం కల్పించారని తనను ఆశీర్వదిస్తే చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అరు గ్యారంటీల పేరుతో అధికారం చేపట్టిందని అందులో ఒక గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఆయా మండలాల జడ్పిటిసిలు పట్నం అవినాష్ రెడ్డి, జయమ్మ, గోవిందమ్మ, కాలే శ్రీకాంత్, ఎంపీపీలు, గోవర్ధన్ రెడ్డి, కాలే భవాని, వైస్ ఎంపీపీ శివప్రసాద్, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మిట్ట వెంకట రంగారెడ్డి, నర్సింగ్ రావు, ప్రశాంత్ గౌడ్, పాపారావు, బీఆర్ఎస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు ప్రభాకర్, నర్సింగ్ రావు, గోపాల్, నాగిరెడ్డి, బీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, చిట్టెం మల్లారెడ్డి, పోలీసు రామ్ రెడ్డి, షేరిగూడెం వెంకటయ్య, జడల రాజేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, బర్కల రాంరెడ్డి, రామా గౌడ్, శివారెడ్డి, మంగలి యాదగిరి, ఆయా మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
విజయవాడ
మంగళవారం
2 ఏప్రిల్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

"నైపుణ్యాలను సరైన ధరకు అమ్ముకోవాలేకాని, ఆత్మను అంతరాత్మను ఎన్నటికీ అమ్ముకోరాదని" నాటి అమెరికా అధ్యక్షులు అబ్రహమ్ లింకన్ పేర్కొనడం మనకు తెలుసు. దీనిని మనందరం గుర్తుం చుకోవాలి. జీవితానికి గుర్తింపునిచ్చేది విజ్ఞాన వివేకాలయితే, జీతానికి మూలం ఉద్యోగ సాధన నైపుణ్యాలు అవుతాయి. ఉద్యోగం సాధించిన పిదప వేతన ప్యాకేజీ విషయం చర్చకు వస్తుంది. శాస్త్రసాంకేతిక ప్రతిభతో పాటు జీవన నైపుణ్యాలు అలవర్చుకోవటం ముఖ్యమైన అంశంగా తోస్తుంది. ఈ అంశాల్లో మన పరిజ్ఞానము, ప్రతిభను బట్టి మాత్రమే వార్షిక వేతనముతో పాటు ఉద్యోగ హోదా ఆధారపడి ఉంటాయి. నైపుణ్య సంపద గల వారి వెంట ధనం, గౌరవం, హోదా వస్తాయి. అత్యున్నత నైపుణ్యాలు ప్రదర్శించే వారికి కోరుకున్న వేతనాన్ని ఇచ్చేందుకు సంస్థలు సంకోసించవు. వేతనాన్ని యాచించక, శాసించి పొందే స్థితి ఉండాలని నేటి యువత భావించాలి. మన వేతనాన్ని మనమే డిమాండ్ చేసి పోందేందుకు మనం అలవర్చుకున్న పలు ఆకర్షణీయ నైపుణ్యాలు దోహదపడతాయి. విద్యా ర్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ సాధనకు గట్టి పోటీ ఉంటుందని మనకు తెలుసు. వ్యక్తిగత, శాస్త్రసాంకేతిక నైపుణ్యాలు మాత్రమే ఉద్యోగంలో ఎంపికకు, ఎదుగుదలకు ఉపయోగపడతాయి. నిరంతరం నైపుణ్యాలను సానబెట్టుకుంటూ ముందుకు సాగాలి. గెలవాలనే ప్రగాఢ వాంఛలోంచి విజయ ప్రస్థానం ప్రారంభమవుతుంది. మనం ఎంచుకున్న రంగంలో అగ్రస్థానంలోకి దూసుకుపోయే మార్గాలను అన్వేషించుకుంటూ అడు గులు ముందుకు వేయాలి. ప్రతిరోజు కొత్తదనాన్ని కోరుకోవాలి. నేటి ప్రయత్నం విఫలమ-యినా, అది రేపటి గెలుపుకు పునాది అవుతుందని గుర్తుంచుకోవాలి. వైఫల్యంలోంచి కసి జనించి, నిరాశ దూరం కావాలి. నైపుణ్యాల్లో నిష్ణాతులయిన వారందరిలో ఆత్మవిశ్వాస నిధి కనిపిస్తుంది. ప్రతి అడుగు, మాట, చేతలో ఆత్మవిశ్వాసం ఉట్టిపడుతుంది. విజేతలందరిలో అంతర్గత, బాహ్య లక్షణాలు విలక్షణంగా ఉంటాయి. ఆత్మసంతృప్తి, సఫలీకృత భావం, అర్థవంత భావన, మనశ్శాంతి, ఆనందం, భద్రత, ఆత్మవిశ్వాసం లాంటివి అంతర్గత గుర్తింపులు అవుతాయి. వేతన సవరణ,

## యువభారతానికి వృత్తి నైపుణ్యాలే కొండంత అండ !

ప్రశంస, ప్రత్యేక గుర్తింపు, ప్రతిష్ట, ఆశావహ జీవన విధానం లాంటివి బాహ్య లక్షణాలుగా వ్యక్తమవుతాయి. వృత్తి ఉద్యోగాల్లో రాణించటానికి 90% నమ్మకమైన విధి నిర్వహణ, 10% సంభాషణా చతురత ఉపయోగపడతాయి. ఉద్యోగంలో రాణించటానికి పని పట్ల అంకితభావం, లక్ష్యంపై గురి, అవసర నైపుణ్యాలు, మానవీయ సంబంధాలు, తెలుసుకోవాలనే తపన, గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకోవటం, నమ్మకాన్ని చూరగొవడం, సమస్యకు పరిష్కారం వెతకటం, ప్రతిబంధకాలను అధిగమించింటం, ప్రేరణాత్మకంగా ఉండటం, వ్యతిరేక భావాలను గౌరవించి ఒప్పించటం, వైఫల్యాల నుండి పాఠాలు నేర్చుకోవటం, సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎదగటం, తరాల మధ్య అంతరాన్ని గమనించటం, మన దృక్పథమే మన విజయాన్ని నిర్ణయిస్తుందని నమ్మటం లాంటి అంశాలు దోహదపడతాయి. ఒక చిన్న సంఘటనను గమనిద్దాం. ఇద్దరు యువకులను పిలిచిన యజమాని వారికి కొన్ని పుస్తకాలను ఇస్తూ ఒక గ్రామంలో అమ్మమని పంపిస్తాడు. మొ్దటి యువకుడు గ్రామాన్ని కలియ తిరిగి గ్రామస్థులందరూ నిరక్షరాస్యులని గమనిస్తాడు. వెంటనే తన యజమానికి ఫోన్ చేసి ఈ గ్రామస్థులు నిరక్షరాస్యులని, పుస్తకాలమ్మటం అసాధ్యమంటాడు. రెండవ యువకుడు ఈ గ్రామాన్ని సందర్శించి ఆనందంతో యజమానికి ఫోన్ చేసి ఈ గ్రామంలో పుస్తకాలకు రాబోయే రోజుల్లో మంచి మార్కెట్ ఉంటుందని అంటాడు. గ్రామస్థులందరినీ అక్షరాస్యులను చేస్తూ, చదువుకోవాలనే వాంఛను రగిలించుట ద్వారా పుస్తకాలను విక్రయించవచ్చని అంటాడు. ఒకే సందర్భానికి ఇద్దరి స్పందన విభిన్నంగా ఉంది. మనం రెండవ వ్యక్తిలా ఆలోచించటం అలవర్చుకోవాలి. గెలుపు, ఓటమిలను నిర్ణయించే అంశాలుగా మానసిక దృఢత్వం కలిగిన దృక్పథం, లక్ష్య ఛేదనలో స్పష్టతతో పాటు ప్రగాఢ ఆశయ సాధనా వాంఛ, కలల్ని సాకారం చేసుకునే ప్రయత్నాలు పేర్కొనబడినవి. ప్రతి వ్యక్తిలో అనంతశక్తి దాగి ఉంది. మనం అనుకున్నది సాధించగలం. తమ సామర్థ్యాన్ని గుర్తించి కార్యసాధనకు ఉపక్రమించాలి. విజయకాంక్ష ఉన్న వారికి గెలుపుదారి స్పష్టంగా ఉంటుంది. మన సాహచర్యము ఆశావహులతో ఉండేలా చూసుకోవాలి. సానుకూల ఆలోచనలు కలిగిన వారు సగం విజయం సాధించినట్లే. గెలుపోటములతో సానుకూల దృక్పథం సమీప సంబంధాన్ని కలిగి ఉంటుంది. సానుకూల ఆలోచనలతో దినచర్యను ప్రారంభించాలి. విజేతలుగా నిలిచేందుకు కావలసిన అలవాట్లు చేసుకోవాలి. క్రమశిక్షణతో ప్రయత్నించని వారు ఓటమితో చతికిల పడతారు. విజేతల మార్గాలను వెక్కిరించే వారు పరాజితులే అవుతారు. పరాజితుల విమర్శలను లెక్కచేయక ముందుకు సాగేవారే విజేతలు అవుతారు. విజేతలు వేకువజామున నిద్ర లేచి విజయానికి బాటలు వేసుకుంటారు. పరాజితులు సూర్యోదయం అనంతరం నిద్ర లేచి బద్ధకానికి బానిసలవుతారు. ఓలంపిక్ పతక విజేతల వెనక రెండు దశాబ్దాల కఠోర శ్రమ దాగి ఉంటుంది. వంద మీటర్ల పరుగు పందెంలో ఒక్క క్షణమే గెలుపోటములను నిర్ణయిస్తుంది. ఒక్క అడుగు ముందు వేయటానికి ఇరవయ్యేళ్ల అభ్యాసం దోహదపడుతుందని మరువ రాదు. ఏ పనిని ఎప్పుడు, ఎందుకు, ఎలా చేయాలో తెలిసి క్రమశిక్షణతో శ్రమించే జీవన విధానాన్ని అలవర్చుకోవాలి. మంచి పేరు దశాబ్దాల క్రమశిక్షణ పుణ్యంగా జనిస్తుంది. చెడు పేరు క్షణాల్లో దావానంలా వ్యాపిస్తుంది. నైపుణ్యాలు నేర్చుకోవటం ఈత నేర్చుకోవటం లాంటిది. నైపుణ్యాలను తెలుసుకుంటూనే ప్రయోగాత్మక అనుభవాన్ని పొందాలి. ఎలా చేయాలో నేర్పేది ప్రతిభ. ఎందుకు చేయాలో సూచించేది ప్రేరణ అవుతుంది. ఎంత బాగా చేయాలో తెలిపేది దృక్పథం అనబడుతుంది. విసుగును దరిరానివ్వక నవ్వుతూ పోరాడి గెలుచుటే ఉత్తమ వ్యక్తిత్వం. వైఫల్యాలను దాటుతూ విజయతీరాలు చేరుటలో జీవన విలువలు, ఆశావహ దృక్పథం, ప్రగాఢ వాంఛ, గమ్యంపై స్పష్టతలు దోహదపడతాయని గమనించాలి. శ్రమ పడకుండా ఫలితాన్ని ఆశించరాదు. ప్రతి ప్రయత్నానికి ఒక ఫలితము ఉంటుంది. ఆశించిన ఫలితమే విజయం అవుతుంది. జయాపజయాల మధ్య సన్నని గీత ఉంటుంది. మనలోని నైపుణ్యాలే ఆ గీతను దాటించి గెలుపుకు దారుల్ని వేస్తాయి. పెట్టుబడి లేని వ్యాపారం లేదు. నడవకుండా దూరం తగ్గదు. విత్తనాన్ని నాటకుండా పంట రాదు. శ్రమ లేకుండా విజయం రాదు. ఆశయానికి, విజ్ఞానానికి నైపుణ్యాలు తోడైతేనే అద్భుత ఫలితాలు వస్తాయి. పట్టుదల లేని నైపుణ్యం నిరర్థకం. నైపుణ్యాలు లేని పట్టుదల వృధా ప్రయాసే కదా. విజయాన్ని స్వంతం చేసుకొనుటలో వృత్తి పట్ల మక్కువ, నైతికతతో కార్యసాధన, శ్రమను నమ్ముకొనుట, వైఫల్యాలను దాటుతూ నిరంతర ప్రయత్నం, అవకాశాలను బేరీజు వేసుకోవటం, విషయ పరిజ్ఞానం, నిరంతర జ్ఞాన సమపార్జన, ప్రగతిని సమీక్షించుకోవటం, తప్పుల నుండి గుణపాఠాన్ని పొందటం, పనిలో ఉత్సాహాన్ని కలిగి ఉండటం, ఆత్మవిశ్వాసంతో పాటు ఆత్మ గౌరవాన్ని కాపాడుకావటం, గెలుపు కోసం ఆశావహ దృక్పథాన్ని కలిగి ఉండటం, సత్సాంగత్యం లాంటి అంశాలు ఉపకరిస్తాయి. ఎడికన్ చెప్పినట్లు 95% నైపుణ్యాలు, 5% ప్రేరణ కలిగిన వ్యక్తి కృషితో విజయం వరిస్తుంది. వేతన పెంపుకు ఎదురుచూడక నైపుణ్యాలను పెంచుకుంటూ ఎదిగితే మనం కోరుకున్న వార్షిక వేతనం సిద్ధిస్తుంది. మన భవితకు మనమే దూతలుగా, యువతీయువకులు నైపుణ్య సంపన్నులయితే యువ భారతం అగ్రరాజ్యంగా సమీప భవిష్యత్తులో మారి పేరొందుతుంది. విద్యాభ్యాసంతో పాటుగా సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసము తోడైతే యువభారతామే స్వర్ణ భారతమవుతుందని గమనించండి. యువతా మేలుకో, శాస్త్రసాంకేతికతను ఏలుకో, నైపుణ్యాలను పెంచుకో.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# దగాపడ్డ బిసిల్లారా దాసోహం ఇంకెన్నాళ్లు?

■ కలసి ఉద్యమాలు చేయని బిసి కులాల నాయకులు ■ బూర్జువా పార్టీలకు తోకలుగా ఎందుకు ఉంటున్నారు ■ సమిష్టి తత్వం, అవగాహన, అంతర్గత ఐక్యతతోనే విజయం ■ "అభివృద్ధి సంక్షేమం" పేరుతో ఐనకాడికి సంపాదించుకొంటున్న నేతలు ■ బిసి కులాల్లో ఉన్న సంచార జాతి కులాలు అన్ని రంగాల్లోనూ కనుమరుగు

శ్రీనివాస్ తిపిరిశెట్టి.
9949426536



ఈ దేశంలో, ప్రతి రాష్ట్రములో దగాపడ్డ బిసిల్లారా...అన్ని బిసి సామజిక వర్గాల్లోని కులాల నాయకుల్లారా అందరు కలిసి ఉద్యమం చేయడం చేతకాదా ? ఎందుకు..? కలిసి ముందు నడవడం వల్ల బిసి వర్గాలు సమాజం ముందు నిలబడ్డానికి, మీడియాలో కనబడ్డానికి, అధికారం సాధించడానికి, ఇదే కదా తొలి మెట్టు ? ఏకైక దారి ? బలమైన ఆయుధం ? అందుకే ఆలోచన చేయండి బిసి నాయకుల్లారా, కలిసి నడవండి. సమిష్టి తత్వం, అవగాహన, అంతర్గత ఐక్యత పెరుగుతుంది. తక్షణం రాజ్యాధికారం రాకపోయినా, బిసిల మధ్య ఆరోగ్యకరమైన వాతావరణం పెరుగుతుంది. భవిష్యత్తులో జనాభ ప్రాతిపదికన అవకాశాలకు, రాజ్యాధికారానికి ఇదే పునాది అవుతుంది. ఆధిపత్య కులాల రీతుల్ని గమనించండి .పరిశీలించండి. నేర్చుకోండి. వారు తిట్టు కొంటారు. కొట్టు కొంటారు. అయితే అధికారం కోసం, అవసరమైతే తిరిగి మరల, మరల కలుస్తూనే ఉంటారు. బిసి నాయకుల్లారా ఈ విద్యను మీరెందుకు నేర్చుకోరు ? అధికారం సాధించి, ఆధిపత్యం చలాయించడానికి, అమాయకుల్ని, మొత్తంగా దేశాన్ని దోచుకోవడానికి , "అభివృద్ధి సంక్షేమం" పేరుతో ఐనకాడికి సంపాదించుకోవడానికి, అస్మదీయుల దోపిడీకి ఆలంబనగా నిలవడానికి, తమ ఆధిపత్యానికి ఎదురు లేకుండా చేసుకోవడానికి, కాకపోతే, బలహీనుల అభివృద్ధికి, స్వాలంబనకు, బాటలు వేయడానికి మాత్రం కాదని, సమ-సమాజం నిర్మాణానికి అసలే కాదని, ఏడున్నర దశాబ్దాల రాజ్యాంగ పాలన, సమాజం ముందు సాక్ష్యం చెప్పడం లేదా.? చూడండి మీకు కనిపించడం లేదా ? ఎందుకు నేర్చుకోలేక పోతున్నారు ? ఏకం కాలేక పోతున్నారు ? కలిసి నడవ లేక పోతున్నారు ? బిసి సామజిక వర్గాల్లోని కులాలు అన్ని ఏకం కాలేనంత కాలం, కలిసి నడవ లేనంత కాలం, బిసి ఉద్యమం ముసుగులో, మీరు "మీ కులం" చుట్టూ మాత్రమే తిరుగు తున్నంత కాలం, మీకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు బిసిలకు దక్కవు.బిసిల అభివృద్ధి కుదరదు,జరగదు. సమసమాజ నిర్మాణం వీలు కాదు. ఆధిపత్య కులాల దోపిడీ నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది.

బిసిలు సామాజిక, ఆర్థిక, రాజకీయ బానిసత్వం నుండి బయట పడ లేరు.అందుకు ఒకే ఒక ప్రధాన మార్గం అందురు ఐకమత్యంతో కలిసి నడవడమే పరిస్కారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీల గెలుపోటముల అంశాలను పక్కన పెడితే అంతకుమించి చర్చించుకోవాల్సిన అంశాలు అనేకమున్నాయి. మొన్న తెలంగాణ రాష్ట్రములో ఒక ఆధిపత్య వర్గం అధికారం కోల్పోగా, మరో ఆధిపత్య వర్గం తన అధికారాన్ని పునరుద్ధరించుకుంది. మరోవైపు వెనకబడిన వర్గాలు మాత్రం గతంతోపోల్చితే మరింతగా దిగజారిపోయాయి. 44 మంది రెడ్లు, 15మంది వెలమలు ఎన్నికల్లో గెలుపొందగా, బిసి ఎమ్మెల్యేల సంఖ్య 23 నుండి 18 కి దిగజారిపోయింది. దానికి సమాధానం స్పష్టంగా గతానుభవాలు ముఖ్యంగా చర్చించుకోవాల్సింది ఏమిటంటే ఎందుకు బిసిలు, రాజ్యాధికారాన్ని చేపట్టలేకపోతున్నారు. అధికార పీఠాన్ని అధిరోహించలేకపోతున్నారు? అందుకు అడ్డుపడుతున్న శక్తులేమిటీ? అందుకు కారణాలు ఏమిటీ? బిసిలకు సామాజిక న్యాయం ఇప్పటికీ ఎందుకు అందకుండా దూరమౌతున్నది బిసిలు,ఎందుకు సమష్టిగా ముందుకుసాగడం లేదు. ఐక్యతను ప్రదర్శించడం లేదు.బూర్జువా పార్టీలకు తోకలుగా ఎందుకు ఉంటున్నారు ? ఆర్థిక వనరుల లోపమా..? ఐక్యత లోపమా? నేడు అట్టడుగువర్గాల భవిష్యత్ కార్యాచరణ ఏమిటీ? అన్నదే ఇప్పుడు అట్టడుగువర్గాల్లోని మేధావులు, నేతలు లోతుగా చర్చించవల్సిన అవసరముంది బీసీ వర్గాల్లోనే ఐక్యత కొరవడిందనేది చేదు వాస్తవం. బీసీల్లో వందల సంఖ్యలో కులాలు. అందులో కులానికి ఒక సంఘం ఒక్కోక్క సంఘం ఒక్కోక్క పార్టీకి అంటకాగుతున్న పరిస్థితులున్నాయి. బిసి సంఘాల పేరిట కొన్ని కులాలకు చెందిన వారే చలామణి అవుతూ బీసీల ఐక్యతకు గండికొడుతున్నారు. స్వప్రయోజనాల కోసం జాతి గౌరవాన్ని, హక్కులను తాకట్టుపెడుతున్నారు. ఇది కండ్ల ముందు జరుగుతున్న చరిత్ర.మరీ దీనికి అంతం ఎక్కడ? ఎవరు దీనిని అదుపు చేయాలి? ఏ విధంగా ముందుకు పోవాలి?ఈ సవాళ్లను అధిగమించడమెలా? అట్టడుగువర్గాలు అధికార పీఠాన్ని చేరుకునే మార్గమేమిటి? అన్నవే ఇప్పుడు జవాబులు వెతకాల్సిన ప్రశ్నలు. చర్చించుకుని ఆదిశగా కార్యాచరణ నిర్దేశించుకోవాల్సిన అంశాలు. కులవ్యవస్థకు ఒక విశిష్ట లక్షణముంది. ఆయా కులాల్లోనే హెచ్చు తగ్గులున్నవి. ఇక దేశంలోనూ, తెలంగాణ సమాజంలోనూ కేవలం కొన్ని కిందిస్థాయి కులాలను మరిచి ఇందులో కొన్ని కులాలు మాత్రమే పెత్తనాన్ని చెలాయిస్తున్నాయి. పెత్తనం కోసమే తరాలుగా పోరాడుతున్నాయి. ఇప్పుడు మారవలసింది ఈ పరిస్థితులే నాటి నుండి నేటి వరకు ఈ దేశంలో,రాష్ట్రంలో బిసిలదె అత్యధిక సంఖ్యా బలం.అందులో కొన్ని కులాలు మాత్రమే ఎక్కువగా చుర్యంలో,ఉన్నాయి రాజకీయ, ఆర్థిక, సామాజిక అవకాశాలను పొందుతున్నాయి మిగతా అనేక మిగితా బిసి కులాలు బిసి కులాల్లో ఉన్న సంచార జాతి కులాలు అన్ని రంగాల్లోనూ కనుమరుగవుతున్నాయి.

కొద్దిపాటి కులాలకు చెందినవారే బిసి సంఘాల పేరిట చలామణి అవుతూ, తామే ప్రతినిధులని ముందుకు వస్తున్నారు. మిగితా కులాలను మరిచి బిసిల ఐక్యతకు భంగం కల్పిస్తున్నారు. కొందరు ఉద్యమం కారులుగా ఏదగడం నాయకులుగా చలామణి కావడం సంతోషమే కానీఆ సంఘాలు, నాయకులు బూర్జువా,అధిపత్య వర్గాల ఆధీనంలోని పార్టీల చుట్టూ తిరుగుతున్నధీ వీళ్లే. ఐక్యత సాధించేందుకు కృషి చేయాల్సింది పోయి అనైక్యతకు కారణభూతులవుతున్నారు. ప్రతి బిసి సామజిక వర్గాల కులాలకు చెందిన ఉద్యమకారులు, మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థినాయకులు, కవులు, కళాకారులూ, కర్షకులు, కార్మికులు, సామాన్య ప్రజలు ఇలా ప్రతి ఒక్కరి ప్రస్తుత బిసి నాయకులు చేస్తున్న ఆచరిస్తున్న విధానమును ఆలోచన చేయాలి బిసిలు ఐక్యత సాధించాలనే దిశగా ముందుకు సాగాలి.అలా జరుగాలంటే మొదటగా అధిపత్యవర్గాల పార్టీలకు కొమ్ముకాస్తు... వాటి చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న సంఘాలు బీసీ నాయకులు ఆయా పార్టీలకు దూరం కావడం మొక్కటే ఏకైక మార్గం. అందుకు మరో ప్రత్యామ్నాయ మార్గం బిసి ఉద్యమాన్ని తీర్చిదిద్దుకోవడమే. బీసీల హక్కులను,డిమాండ్లను బలంగా వినిపిస్తూ రాజీలేకుండా పోరాటం చేస్తూ బిసి నేతలు కలిసి బిసి సమాజానికి కావాల్సిన అధికారం, హక్కులు పొందుటకోసం అందరూ ఏకం కావాలి. కులవ్యవస్థ విశిష్ట లక్షణం ఇంతకుముందే చర్చించుకున్నాం. దీనిని ఉపయోగించుకునే ఆధిపత్యశక్తులు అట్టడుగువర్గాలు కలువకుండా దశాబ్దాలుగా అడ్డుకుంటున్నాయి. నిజమే సమాజంలో బిసిలు ఎగువ కులాలతో కలిసేందుకు తహతహలాడుతున్నాయే తప్ప తమ దిగువనున్న బిసి కులాలతో కలిసి సాగేందుకు ముందుకు రావడం లేదు. బిసి కులాలు కలిసి ఉద్యమం చేద్దామని కలిసిరావడం లేదు.అందుకు కారణాలు కూడా చెప్పాల్సిన అవసరం లేదు బిసి కుల సామజిక ఆవర్గాలన్ని కలిసి ముందకుపోవాలనే ఆలోచన కూడా చేయనిస్థితికి నేటి బిసిలలోని కులవ్యవస్థ ప్రభావితం చేస్తున్నది. ఇన్ని సవాళ్ల మధ్య అట్టడుగువర్గాలు అధికారంలోకి రావడం ఎలా..? అందుకు ఏకైక మార్గం అణగారిన బిసి సామజిక వర్గాల్లోని అన్ని కులాలు ఒకరికి ఒకరు పరస్పరం సహకరించు కోవడం ద్వారానేఅది సాధ్యమవుతుంది.

అట్టడుగువర్గాలదే రాజ్యాధికారం చెలాయించాలనే లక్ష్యం ఎంతగొప్పదైనా ఆ భావజాలవ్యాప్తి ఆయా వర్గాల్లో జరగనప్పుడు అది విజయవంతం కాదు. విద్యాధికులు,మేధావుల్లో, అలాగే బిసి కులాల వివిధ శ్రేణి నాయకుల ఆలోచన పూర్తిగా ఆ భావజాలవ్యాప్తి కొన సాగినప్పుడే, ఆ వర్గాలను ఆదిశగా చైతన్యవంతం చేసినప్పుడే అది సాధ్యమవుతుంది. అందుకు తెలంగాణ ఉద్యమమే ఒక నిలువెత్తు ఉదహరణ. ప్రతి వ్యక్తి కళ్లముందు కనబడుతున్న కాదనలేని సాక్ష్యం విద్యార్థులు, మేధావులకే పరిమితమైనంతకాలం తెలంగాణ ఉద్యమం వైఫల్యాలను ఎదుర్కొంటూనే వచ్చింది. ఎప్పుడైతే అట్టడుగువర్గాలతో పాటు ప్రతి తెలంగాణవాదిలో ఆ భావజాలవ్యాప్తి జరిగిన తరువాతనే సబ్బండ వర్గాలు కదిలివచ్చాయి. అప్పుడే ఉద్యమం విజయవంతమైనంది. ఇప్పుడు కూడా అట్టడుగువర్గాల్లో రాజ్యాధికారం భావనను విస్తృతంగా తీసుకునిపోవాల్సిన అవసరముంది. వారికి కూడా అధికారం పొందాలనే భావన రావాలి. ఎంతసేపు రెడ్లు, వెల మలే ఎంతకాలము మనల్ని పాలిస్తారనే ప్రశ్నను అడగడమే కాదు, స్వజాతిలోనూ అన్ని బిసి సామజిక వర్గాల్లో మాకు ఎందుకు అధికారం రావడం లేదు అనే ఆలోచన రేకెత్తించాల్సింది ఉంది. అప్పుడే ఇది సాధ్యమవుతుంది.

ప్రజలను, సామాన్యులను ఆకర్షించాలంటే అందుకు ఒక బలమైన నినాదం కావాలి. ఏ ఉద్యమం విజయవంతం కావాలన్నా అందుకు సమకాలని పరిస్థితులకు అనువైన ఒక బలమైన నినాదం ఉండాలె. అందుకుకూడా తెలంగాణ ఉద్యమమే ఒక ఉదాహరణ. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ట్యాగ్‌లైన్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఉద్యమం వైపు నడిచేలా చేసింది. తెలంగాణ రాష్ట్ర సబ్బండ వర్గాలను ఏకం చేసింది. తెలంగాణ రాష్ట్ర సాదన సాధ్యమైం ది.అలాగే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ కూడా మార్పుకావాలి అనే బలమైన నినాదాన్ని ప్రచారం చేసి ప్రజలను ఆకర్షించింది. అధికారం దక్కించుకుంది. ఆలా ఒక బిసి సామజిక అన్ని వర్గాల్లో ఆలోచన కల్గించే ఆ నినాదం సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా ఉండాలె. అలా లేనప్పుడు ఆ ఉద్యమం మసకబారిపోతుంది. అందుకే అట్టడుగువర్గాలకు ఇప్పుడు ఒక బలమైన నినాదం కావాలి.అణగారిన వర్గాలన్నింటినీ ఏకోన్ముఖంగా కదపగల నినాదం కావాలి. పైన తెలిపిన అంశాలన్నింటికీ ఏకైక పరిష్కారమార్గం సామాజిక న్యాయం కోసం ఉద్యమించడం. ఇప్పటివరకు బీసీ, సంఘాలు అందుకు విరుద్ధమైన బాటలో ముందుకు వెళ్లాయి. ఫలితాలు ఏమిటనేది అనుభవంలో చూసాయి ఇకనైనా ఆచరణీయమైన బాటలో అడుగులు వేయాలి. సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలి. అది తెలంగాణ నుంచే మొదలు కావాలి. అందుకు అనుగుణంగా ఇప్పుడు ప్రణాళిక ఉండాలి. అందులో భాగంగా సామాజిక న్యాయం పేరిటనే ఉద్యమించాలి. ఉద్యమాన్ని నిర్మించాలి. అప్పుడే బిసిలలోని అట్టడుగువర్గాలన్నీ కలిసి ఐక్యంగా ముందుకు వచ్చే అవకాశముంది. అది విజయవంతమయ్యే అవకాశమూ ఉంది. అందులో భాగంగానే సామాజిక న్యాయం కోసం ఉద్యమాన్ని నిర్వర్తించాల్సిన అవసరముంది. ఆ పేరుతోనే ముందుకుపోవాల్సిన ఆవశ్యకత తప్పనిసరి అదే సరైన మార్గమని తెలుస్తున్నది. అందుకోసం కార్యాచరణ రూపొందించుకోవాలి. ప్రధానంగా ఇవి సమకూర్చుకోవాలి ముందుగా బలమైన నినాదాన్ని రూపొందించుకోవాలి. సబ్బండ వర్గాల ఐక్యతను ప్రతిబింబించేలా ఒక లోగోను సిద్ధం చేసుకోవాలి.

సామాజిక మాధ్యమాల ఆధారంగా సామాజిక న్యాయం భావజాలాన్ని విస్తృత పరచాలి బిసి సామాజిక వర్గాల్లోని అన్ని కులాలకు చెందిన మేధావులు,ఆలోచనా పరులు, నిఖార్సయిన ఉద్యమకారులతో నిరంతర సమాలోచనలు కొనసాగించాలి. నిరంతర చర్చలు జరుపాలి. కులాలవారీగా సమకాలీన జీవన పరిస్థితులను, ఎదుర్కొంటున్న సవాళ్లను సమాజం ముందు పెట్టాలి. రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో సామాజిక న్యాయ కార్యకర్తల బృందాన్ని యువకులతో, మేధావులతో, హక్కుల సంఘాల నేతలతో విద్యాధికులతో కలిసి ఏర్పాటు చేసుకోవాలి. ప్రభుత్వం తీసుకునే విధానపర నిర్ణయాలు, నిధుల కేటాయింపుల్లో, ఉద్యోగాల కల్పన,సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అట్టడుగువర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని గణాంకాలతో సహా వివరించాలి . బిసి సామాజిక వర్గాలకు చెందిన కులాల మధ్య ఐక్యతను పెంపొందించాలి. అది ఆయా వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సంఘీభావం ప్రకటించడం ద్వారా, దాడులను ఖండించడం, నిరసిండం ద్వారా,హక్కుల ఉద్యమాల్లో కలిసి పాల్గొనడం ద్వారా వ్యక్త పరచాలి. నిధుల సమీకరణ కూడా ముఖ్యమైన అంశం. బిసి సామాజిక వర్గాల్లోని కులాలకు చెందిన ఉద్యోగులను, ఆలోచనా పరులను ఆశ్రయించడం ద్వారా విరాళాలను సేకరించడం ద్వారా సమకూర్చుకోవాలి.సామాజిక న్యాయం భావజాలం వ్యాప్తి పై అవగాహన సదస్సులు గ్రామ స్థాయి మొదలు మండల, జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో బిసి సామాజిక వర్గాల్లోని అన్ని కులాలకు చెందిన కార్మికులు,కర్షకులు, విద్యార్థులు,మహిళలు, ఉద్యోగస్తులు,ఇలా వర్గాల వారీగా సామాజిక కార్యకర్తలను తీర్చిదిద్దుకోవాలి. ఆశయ సాధన దిశగా నడువాలి ఐక్యతతో అందరు కలిసి ముందుకు సాగాలని ఆశిస్తూ...

# తెలంగాణలో బీజేపీ టార్గెట్ బీఆర్ఎస్

■ నెంబర్ టూ స్థానం కోసం....కమలం భారీ వ్యూహం...? ■ ఢిల్లీ లిక్కర్ స్కాం తో విల విలలాడుతున్న బిఆర్ఎస్ ■ ప్రత్యర్థుల రాజకీయ అంతానికి బీజేపీ కొత్త రాజకీయం ■ బీజేపీ ఎదిగేందుకు ఎందాకైనా పోతుందన్న మహారాష్ట్రనే ఉదాహరణ ■ కాంగ్రెస్ సైతం పూర్తిగా బీఆర్ఎస్ నిర్వీర్యం మీద నే ఫోకస్

సయ్యద్ నిసార్ అహ్మద్
780 101 9343

దేశ రాజకీయాలలో ఇపుడు ఢిల్లీ లిక్కర్ స్కాం సంచలనంగా మారింది. ఈ స్కాంలో ఢిల్లీ ప్రభుత్వంలోని పెద్దలతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వంలోని పెద్దల మెడకు చుట్టుకొన్న విషయం తెలిసిందే. ఈ కేసులోమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితా అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ స్కాంలో గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఏడాది ముందే కవితా అరెస్ట్ కాబోతున్నారంటూ పదే పదే తెలంగాణ బీజేపీ నేతలు ఢంకా భజాయించి చెప్పారు. కానీ ఆ సమయంలో కాకపోయినా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తరువాత ఈ ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితా అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో కవితా దోషీయా లేక నిర్దోషీయా అన్నది కాదు ఇక్కడ చర్చ. కవితా అరెస్ట్ టైమింగ్ పైనే ప్రధానంగా చర్చ సాగుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ నుంచి నేతలు ఒక్కోక్కరుగా చేజారి కాంగ్రెస్ వైపు మరి కొందరు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నారు. ఈ సమయంలో కవితా అరెస్ట్ అన్నది ఇపుడు చర్చించుకోవాల్సిన అంశం.

ప్రత్యర్థులను అణగద్రొక్కడ రాజకీయాలలో సహజం. కానీ ప్రత్యర్థులను రాజకీయాల నుంచి పూర్తిగా అంతం చేయడం బీజేపీకి తెలిసిన కొత్త రాజకీయం అంటారు రాజకీయ విశ్లేషకులు. తాను ఎదిగేందుకు ఎందాకైనా బీజేపీ పోతుందన్నది మహారాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థమవుతుంది. ఇపుడు ఈ విషయాల గురించి చర్చ ఎందుకు అంటారా. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రస్తుత పరిస్థితికి సమీప భవిష్యత్తులో ఆ పార్టీ పరిస్థితి ఏమిటీ అన్న చర్చ నేపథ్యంలో బీజేపీ రాజకీయ చాణిక్యం గురించి చర్చించుకోక తప్పదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాగిన హోరాహోరీ పోరులో ఓడిన బీఆర్ఎస్ ఓట్లు సీట్ల విషయంలో రెండో స్థానంలో నిలిచింది. ఇక బీజేపీ సీట్ల సంఖ్యను గతంలోకంటే కాస్త పెంచుకొన్నా మూడో స్థానంలోనే నిలిచింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ లెక్కలు మారుతున్నాయి. ఈ మారుతున్న లెక్కల వెనక బీజేపీ తాజా వ్యూహం దాగుందన్నది రాజకీయ విశ్లేషకుల మాట. ఎందుకంటే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణా రాష్ట్రంలో బీఆర్ఎస్ వైభోగం అంతా గతంగా మారబోతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడి నాలుగు నెలల కూడా పూర్తి చేసుకోకముందే బీఆర్ఎస్ ఎన్నడూ లేని




రాజకీయ ఇబ్బందులను ఎదుర్కొంటోంది. అధికారాంతముల చూడవలె అన్నట్లుగా గులాబీ పార్టీ నిండా గుబులు కమ్ముకుంది. పార్టీ దశ దిశ అర్థం కాని పరిస్థితిలో నెట్టేయబడింది. ఒక్క ఓటమి వేయి అపజయాల సాటి అన్నట్లుగా ప్రస్తుతం బీఆర్ఎస్ పరిస్థితి తయారైంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ సీఎం గా యువ నేత రేవంత్ రెడ్డి దూకుడుగా ముందుకెళ్తున్నారు. ఇపుడు కాంగ్రెస్ పూర్తిగా బీఆర్ఎస్ మీద ఫోకస్ పెట్టేసింది. బీఆర్ఎస్ ని అన్ని రకాలుగా ట్రబుల్స్ కి గురి చేస్తోంది. ఇదిలావుంటే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే తనకు అధికారం దక్కుతుందని బీజేపీ భావించింది. కానీ కర్ణాటక ఎన్నికల అనంతరం పరిస్థితులు తారుమారు కావడంతో మూడో స్థానానికే పరిమితమైంది. కానీ అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పరిస్థితి అయోమయంగా మారింది. ఈ పరిస్థితులను ఆసరా చేసుకొని తెలంగాణలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా తాను ఎదగాలని బీజేపీ వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది. వచ్చే 2028 అసెంబ్లీ ఎన్నికలను టార్గెట్ చేసుకుని ఇప్పటి నుంచే బీజేపీ రంగంలోకి దిగుతోంది. 2023 ఎన్నికల్లో అయితే బీఆర్ఎస్ బలంగా ఉంది, అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ గా పోటీ సగింది. ఇపుడు విపక్షంలోకి బీఆర్ఎస్ వచ్చేసింది. దాంతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ని ఢీ కొట్టాలీ అంటే బీజేపీ ఇపుడు బలమైన ప్రత్యామ్నాయంగా ముందుకు రావాలని చూస్తోంది. ఎటూ కేంద్రంలో 2024 తరువాత మూడవసారి అధికారంలోకి వస్తామన్న ధీమాను వ్యక్తంచేస్తున్న బీజేపీ ఇపుడు తెలంగాణపై ఫోకస్ పెట్టింది. కేంద్రం అండతో తెలంగాణాలో తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొని ప్రధాన ప్రతిపక్ష పాత్రను పోషించాలని చూస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా ఎదగాలంటే ఈ లోక్ సభ ఎన్నికల్లోనే తన సత్తా చాటాలని బీజేపీ వ్యూహ రచన చేస్తున్నట్లు సమాచారం.

ఈ క్రమంలోనే బీఆర్ఎస్ లోని ఎంపీ అభ్యర్థులను, బలమైన అభ్యర్థులకు బీజేపీ గాలమేస్తోంది. తెలంగాణాలో కనుక బీఆర్ఎస్ కనీస మాత్రంగా అయినా ఎంపీ సీట్లను తెచ్చుకోకపోతే అపుడు రాజకీయం మొత్తం ఉల్టా అవుతుంది అని బీజేపీ భావిస్తోంది. లోక్ సభ ఎన్నికల్లోనే బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగానే పోరు ఉండేలా బీజేపీ పావులు కదుపుతోంది. ఇప్పటికే ఆ వాతావరణాన్ని తెలంగాణలో తీసుకొచ్చే ప్రయత్నం బీజేపీ మొదలెట్టేసింది. అలా కాంగ్రెస్ ని ఎదురొడ్డి తాము నిలిస్తే ఆటోమేటిక్ గా 2028 నాటికి తిరుగులేని శక్తిగా తెలంగాణాలో మారి అధికారంలోకి రావచ్చు అన్నదే బీజేపీ ఎత్తుగడగా ఉంది. కేసీఆర్ చాణిక్యం తెలిసిన బీజేపీ అసలైన వ్యూహం ఇక్కడే పదును పెట్టిందా అన్న చర్చ గులాబీ అధినేత కుమార్తె కల్వకుంట్ల కవితా అరెస్ట్ నేపథ్యంలో సాగుతోంది. లోక్ సభ ఎన్నికల్లో తన చాణిక్యం ప్రదర్శించి కేసీఆర్ దుకుడు పెంచకుండా చేయాలంటే ఆయనను మానసికంగా దెబ్బకొట్టాలి. కవితా అరెస్ట్ తో అదే వ్యూహాన్ని ఆయన ప్రత్యర్థులు అమలు చేశారా అన్న చర్చ ఇపుడు హాట్ టాపిక్ గా మారింది. ఎంతటి ధీశాలీ అయినా కుటుంబంలో సమస్య వస్తే ఢీలా పడిపోతాడు. కల్వకుంట్ల కవితా అరెస్ట్ కూడా ఇపుడు కేసీఆర్ మానసిక స్థైర్యంపై దెబ్బతీసిందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. కవితా అరెస్ట్ వార్త విన్న మాజీ సీఎం కేసీఆర్ కంటనీరు తెచ్చుకొని భావోద్వేగానికి లోనయ్యారన్న వార్తలు కూడా బయటకు వచ్చాయి. కష్టసమయంలో పార్టీ అధినేత ఎవరైనా సరే సమయ స్ఫూర్తితో వ్యవహరించాలి. అలా కాకుండా మానసికంగా అస్థిరత్వానికి గురైతే మాత్రం ఏ పార్టీ అయినా కనుమరుగయ్యే ప్రమాదముంది. ఇపుడు కవితా అరెస్ట్ అంశం కూడా కేసీఆర్ ను అదే రకమైన పరిస్థితుల్లోకి నెట్టేసిందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. లోక్ సభ ఎన్నికల్లో తన సత్తా చాటి బీఆర్ఎస్ ఊపిరి పోసుకోవాల్సిన ఈ సమయంలో కవితా అరెస్ట్ మాత్రం ఓ లాజిక్ అని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కేంద్రంలోని పెద్దల ఆశీస్సులతోనే ఈ తతంగమంతా సాగిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా సమయం చూసి కేసీఆర్ ఆయువుపట్టుపై దెబ్బకొట్టిన బీజేపీ తెలంగాణలో కాంగ్రెస్ కు తానే ప్రత్యామ్నాయం అనేలా మార్గం సుగుమం చేసుకొంటోందని చర్చ సాగుతోంది. ఇందులో భాగమే కవితా అరెస్ట్ కూడా అని రాజకీయ వర్గాల్లో హాట్ చర్చ సాగుతోంది.

# బిజినెస్

సూర్య
విజయవాడ
మంగళవారం
2 ఏప్రిల్ 2024


## హెచ్‌సిఎల్ జిగ్సా 12 లక్షల రూపాయల పర్స్

డిల్లీ : హెచ్ సి ఎల్ , ఒక యు ఎస్ %వి%13.1 బిలియన్ గ్లోబల్ కాంగ్లోమిరేట్ ఈరోజు హెచ్ సి ఎల్ జిగ్సా యొక్క ఐదవ ఎడిషన్ రిజిస్ట్రేషన్స్ ని లాంచ్ చేసింది- భరత దేశంలో అతి పెద్ద ఇబ్బందులను పరిష్కరించే ఎసెస్మెంట్ ప్లాట్ఫామ్ ఇప్పుడు తెరిచి ఉంది. ఈ పాన్-ఇండియా చొరవ, కఠినమైన మూల్యాంకన ప్రక్రియ ద్వారా వారి విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలను గుర్తించి వారికి ప్రతిఫలమివ్వడం ద్వారా భారతదేశంలోని అగ్రశ్రేణి యువ సమస్య పరిష్కారాల సంఘాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంవత్సరం హెచ్ సి ఎల్ జిగ్ సా 6 నుండి 9 తరగతుల వరకు అన్ని పాఠశాల విద్యార్థులను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా పోటీలో పాల్గొనడానికి ఆహ్వానిస్తోంది. ఆసక్తిగల విద్యార్థులు మరియు పాఠశాలలు 31 జూలై 2024లోపు వెబ్‌సైట్‌లో లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా తమ క్రీడలను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఐదవ ఎడిషన్ కోసం మొత్తం బహుమతి పర్స్ రూ. 12 లక్షలు. దీనితో పాటు, 150 మంది కంటే ఎక్కువ మంది పాల్గొనే పాఠశాలలు భారతదేశం యొక్క అగ్ర సమస్య-పరిష్కార పాఠశాలలుగా గుర్తించబడతాయి. హెచ్ సి ఎల్ లో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు బ్రాండ్ హెడ్ రజత్ చందోలియా మాట్లాడుతూ, “హెచ్ సి ఎల్ లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మరియు ప్రపంచంలో నావిగేట్ చేయడానికి సరైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో యువకులను గుణించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. హెచ్ సి ఎల్ జిగ్ సా ద్వారా పాఠశాల విద్యార్థులలో క్లిష్టమైన ఆలోచన మరియు సమస్య పరిష్కారం వంటి 21వ శతాబ్దపు ముఖ్యమైన నైపుణ్యాలను మూల్యాంకనం చేయడానికి మరియు మెరుగుపరచడానికి మేము ఒక వేదికను అందించడానికి కట్టుబడి ఉన్నాము. ప్రోత్సహించడానికి మేము సంతోషిస్తున్నాము” అని అన్నారు.

### నాల్గవ త్రైమాసికంలో టాటా మోటార్స్
## 2,65,090 యూనిట్ల విక్రయాలు




ముంబై : 2022-23 క్యూ4లో 2,51,822 యూనిట్లతో పోలిస్తే, 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ దేశీయ %డ% అంతర్జాతీయ మార్కెట్‌లో టాటా మోటార్స్ లిమిటెడ్ విక్రయాలు 2,65,090 వాహనాలుగా ఉన్నాయి టాటా మోటార్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్ మాట్లాడుతూ, “ 24 ఆర్థిక ఏడాదిలో వాణిజ్య వాహనాల పరిశ్రమకు ఆశాజనకమైన నోట్‌తో ప్రారంభమైందని, పరిశ్రమ ఎఫ్‌వై 19లో సాధించిన మునుపటి వాల్యూమ్ గరిష్ట స్థాయిని స్కేల్ చేస్తుందని ఆశించింది. అధిక స్థావరం, 24 మూడవ త్రైమాసికంలో 5 రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలు మరియు 25 ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికంలో జరగబోయే సాధారణ ఎన్నికల కారణంగా చాలా విభాగాల్లో వాల్యూమ్‌లలో విక్రయాల పెరుగుదల మెచ్2లో మోడరేట్ చేయబడింది. పరిశ్రమ %దీూ%6 ఫేజ్ %××% ఉద్గార ప్రమాణానికి మారింది మరియు మేము మా మొత్తం వాహన పోర్ట్‌ఫోలియోలో కీలక లక్షణాలను గణనీయంగా మెరుగుపరచడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించాము. మరింత మెరుగైన పనితీరు మరియు విలువను అందించడానికి తెలివైన సాంకేతికతలను కలిగి ఉంది, ఈ పురోగతి కస్టమర్‌ల నుండి బాగా స్వీకరించబడింది,

### హ్యుందాయ్ మోటార్ ఇండియా
## 6.14 లక్షల యూనిట్ల అత్యధిక దేశీయ విక్రయాలు




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్, ఆర్థిక ఏడాది 23-24లో కంటే 8.0% వైఓవై వృద్ధితో 7 77 876 యూనిట్ల అత్యధిక మొత్తం అమ్మకాలను నమోదు చేసింది. భారతదేశంలో దాని ఉత్పత్తులకు బలమైన డిమాండ్ కారణంగా ఆర్థి కేడాది 23-24లో 6 14 721 యూనిట్లను ప్రారంభించినప్పటి నుండి కంపెనీ అత్యధిక దేశీయ విక్రయాలను నమోదు చేసింది. గత సంవత్సరం కంటే 6.7% వృద్ధితో సంవత్సరానికి ఎగుమతులు 1 63 155 యూనిట్లుగా ఉన్నాయి. మార్చి 2024 నెలలో, కంపెనీ దేశీయ మార్కెట్లో 53 001 యూనిట్లు మరియు 12 600 యూనిట్ల ఎగుమతులతో సహా మొత్తం 65 601 యూనిట్ల అమ్మకాలను నివేదించింది.
అమ్మకాల పనితీరుపై , హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిఓఓ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, “ ఆర్థిక ఏడాది 23-24 అమ్మకాల సంఖ్య 7.77 లక్షలకు 8% సంవత్సరానికి మా విభిన్న ఉత్పత్తుల శ్రేణి యొక్క గొప్ప అంగీకారానికి నిదర్శనం లో మునుపటి సంవత్సరంతో పోలిస్తే 8.3% పెరిగాయి. అని వివరించారు.

### క్యూఆర్ టిక్కెట్ కొనుగోళ్లు %డ% స్మార్ట్ కార్డ్ రీఛార్జ్‌ల కోసం
## పేటిఎం మెట్రో రైడ్



దేశంలోని ప్రముఖ డిజిటల్ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల సంస్థ అయిన పేటిఎం బ్రాండ్ క్యూఆర్ కోడ్, సౌండ్‌బాక్స్ మరియు మొబైల్ చెల్లింపులకు మార్గదర్శకుడు, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్ మరియు మెట్రో ప్రయాణికులకు మెట్రో కార్డ్‌రీఛార్జ్‌ను అందిస్తుంది. యాప్ ద్వారా నేరుగా ముంబై. ఈ ఫీచర్ వినియోగదారులు తమ మెట్రో కార్డ్‌లను సులభంగా రీఛార్జ్ చేయడానికి మరియు QR టిక్కెట్‌లను కొనుగోలు చేయడానికి అనుమతిస్తుంది, పొడవైన క్యూలు మరియు మాన్యువల్ డేటా ఎంట్రీ యొక్క అవాంతరాలను నివారించవచ్చు, తద్వారా మొత్తం ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. మెట్రో క్యూఆర్ టికెట్ మరియు స్మార్ట్ కార్డ్ రీఛార్జ్ వంటి యూజర్ ఫ్రెండ్లీ ఆప్షన్‌లతో పేటీఎం రీఛార్జ్ ప్రక్రియ ను సుల భతరం చేయడంతో మెట్రో రైడర్‌లు సంతోషించవచ్చు. మెట్రో స్టేషన్ల లో ఒక సాధారణ %ు=% స్కాన్ వినియోగదారులను యాప్‌లోని మెట్రో కార్డ్ రీఛార్జ్ పేజీకి వేగంగా దారి మళ్లిస్తుంది, కార్డ్ వివరాలను మాన్యువల్‌గా ఇన్‌పుట్ చేయాల్సిన అవసరం లేకుండా వేగవంతమైన లావాదేవీని అనుమతిస్తుంది.

### అమెజాన్ ఫ్రెష్ సూపర్ వాల్యూస్ డేస్‌లో వేసవి పొదుపు

బెంగుళూరు : వేసవికాలం వాకిట్లోకి వచ్చేసింది. హైడ్రేషన్, సంపూర్ణమైన పోషకాలను తీసుకుంటూ ఉండటం అవసరమవుతుంది. ఏప్రిల్ 1 నుండి 7 వరకు అమెజాన్ ఫ్రెష్ వారి సూపర్ వాల్యూ డేస్ను సద్వినియోగం చేసుకుని, తాజా పండ్లు, కూరగాయలు, నిత్యావసరాలను, 45 శాతం వరకు తగ్గింపుకు పొంది, సీజన్ ప్రారంభించండి. వేదక, హల్దీరామ్స్, డాబర్, దావత్ వంటి పాపులర్ బ్రాండ్ల నుండి సౌకర్యవంతమైన డెలివరీ ఆప్షన్లతో కొనుగోలు చేయండి, భీకరమైన వేడిలో బయటకు రావలసిన అవసరం లేకుండా చూసుకోండి. ప్రైమ్ రిపీట్ కస్టమర్లు 150 వరకు క్యాష్ బ్యాక్ను పొంది ఆనందించగలరు, కొత్త అమెజాన్ కస్టమర్లు తమ తొలి నాలుగు అమెజాన్ ఫ్రెష్ ఆర్డర్ల పై రూ 400 వరకు పొందవచ్చు. . మీరు ఇష్టపడే చిప్స్ మరియు చిరుతిండ్లు మొదలుకుని, ఫ్రోజన్ స్నాక్స్ మరియు బెవరేజెస్ నుండి డెసర్ట్స్ వరకు, వేటినైనా సరే, ఆటలో మైమరిచిపోయేందుకు, ఐపిఎల్ స్టోర్ మీ వన్-స్టాప్ డెస్టినేషన్. లేస్ సిజ్లింగ్ హాట్ పొటాటో చిప్స్: రుచికరమైన స్పైసీ రుచిని జోడించబడిన లే వారి సిజిలింగ్ హాట్ బంగాళదుంప చిప్స్, మీ జిహ్వను రుచితో మైమరిపింపజేస్తాయి మంచి నాణ్యమైన బంగాళదుంపలతో తయారుచేయబడిన ఈ చిప్స్ అద్భుతమైన రుచిని కలిగి ఉండి, మరిన్ని తినాలని కోరుకునేట్లు చేస్తాయి. అమెజాన్ ఫ్రెష్ పై దాదాపు రూ 20 లకు పొందవచ్చు. హల్దీరామ్స్ నాగ్పూర్ భుజియా సేవ్: టెపరీ బఠాణీ మరియు పప్పుధాన్యాల పిండితో తయారు చేయబడే భుజియా సేవ్, తేలికపాటి స్పైసీగా ఉండి, డీప్ ఫ్రై చేయబడి ఉంటుంది. ఉప్మా, పోహా మరియు చాట్ వంటి భారతీయ క్లాసిక్ స్నాక్స్కు ఇది తోడు చేస్తే, మంచి రుచినిస్తుంది. ఈ ఆస్వాదకరమైన భుజియా సేవ్ను, టీ-టైంలో స్నాక్గా తినవచ్చు లేదా మీరు అభిమానించే జట్టు కోసం చీర్ చేసేటప్పుడు కూడా తినవచ్చు. అమెజాన్ ఫ్రెష్ పై దీనిని దాదాపు రూ 234 లకు పొందవచ్చు.

## మార్చిలో ఓలా 53,000 యూనిట్ల ఆల్-టైమ్ హై




బెంగళూరు, ఏప్రిల్ 1, 2024: మార్చి నెలలో 53,000 రిజిస్ట్రేషన్‌లను (వాహన్ పోర్టల్ ప్రకారం) నమోదు చేసినట్లు ఓలా ఎలక్ట్రిక్ ఈరోజు ప్రకటించింది, వరుసగా ఐదవ నెలలో అత్యధిక నెలవారీ వాల్యూమ్‌లను పోస్ట్ చేసింది. కంపెనీ ఆర్థిక ఏడాది 23లో 1,52,741 యూనిట్ల నుండి 328,785 యూనిట్లతో ఆర్థిక ఏడాది లో 115% వృద్ధిని సాధించింది. మార్చిలో అత్యుత్తమ పనితీరుతో, కంపెనీ ఈ నెలలో తన ప్రముఖ మార్కెట్ వాటాను కొనసాగించడం కొనసాగించిం ది మరియు గత త్రైమాసికంలో 84,133 యూనిట్ల తో పోలిస్తే ఆర్థిక ఏడాది24 నాల్గవ క్వార్టర్‌తో 119,310 యూనిట్లతో 42% పెరిగింది.
ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అన్షుల్ ఖండేల్వాల్ మాట్లాడుతూ “మార్చిలో మా రిజిస్ట్రేషన్‌లు 53,000 మార్క్‌ను దాటి ఎఫ్‌వై 24కి ఇంత మంచి సంవత్సరం ముగిసేది కాదు. గత సంవత్సరం మాకు మరియు ఈవి పరిశ్రమకు చాలా ముఖ్యమైనది, మరియు వాల్యూమ్‌లు మరియు మార్కెట్ వాటా రెండింటిలో స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తూ పూర్తి ఆర్థిక సంవత్సరంలో మేము మార్కెట్ లీడర్‌గా ఉన్నాము. త్రైమాసికం4 లోమేము దాదాపు 1.20 లక్షల రిజిస్ట్రేషన్‌లను నమోదు చేశామనే వాస్తవం మా బలమైన స్కూటర్ పోర్ట్‌ఫోలియోను తెలియజేస్తుంది మరియు మేము వృద్ధి పథాన్ని కొనసాగించడం మరియు భారతదేశ విద్యుదీకరణ ప్రయాణానికి మరింత దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## ఎయిర్‌బస్ అట్లాంటిక్‌తో మహీంద్రా ఏరోస్ట్రక్చర్స్ ఒప్పందం




బెంగళూరు - మహీంద్రా ఏరోస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎయిర్‌బస్ అట్లాంటిక్‌లు అత్యధికంగా అమ్ముడవుతున్న ఏ320తో సహా మొత్తం ఎయిర్‌బస్ వాణిజ్య విమానాల కుటుంబం కోసం మెటాలిక్ భాగాలు మరియు చిన్న అసెంబ్లీల తయారీ మరియు డెలివరీ కోసం బహుళ-సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేశాయి. కుటుంబం. ఒప్పందం ప్రకారం, సుమారు యుఎస్‌డి100 ఎం విలువైన, మహీంద్రా ఏరోస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఫ్రాన్స్‌లోని ఎయిర్‌బస్ అట్లాంటిక్‌కు దాదాపు 2,300 రకాల మెటాలిక్ భాగాలను సరఫరా చేస్తుంది. ఫ్రాన్స్ మరియు జర్మనీలోని వారి సౌకర్యాల వద్ద ఎయిర్‌బస్‌కు నేరుగా భాగాలను పంపిణీ చేయడానికి కాంట్రాక్ట్ ఇప్పటికే ఉన్న మహీంద్రా ఏరోస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రోగ్రామ్‌లకు జోడిస్తుంది. ఈ విషయమై, ఎయిర్‌బస్ అట్లాంటిక్ చీఫ్ ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్ జోస్-మరియా ట్రుజిల్లానో మాట్లాడుతూ, “మహీంద్రా ఏరోస్ట్రక్చర్‌లతో మా సంబంధాన్ని అభివృద్ధి చేయడం మరియు మా సరఫరా స్థావరాన్ని బలోపేతం చేయడానికి వారి దృఢత్వం, వారి నైపుణ్యం మరియు అత్యాధునిక సాంకేతిక సామర్థ్యాల నుండి ప్రయోజనం పొందడం పట్ల మేము సంతోషిస్తున్నాము. మరియు, అలా చేయడం, మా అన్ని ప్రోగ్రామ్‌ల కోసం ఉత్పత్తి రాంప్-అప్‌ని సురక్షితం చేయడంలో దోహదపడుతుంది.” అన్నారు.

ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ మహీంద్రా గ్రూప్ ప్రెసిడెంట్ వినోద్ సహాయ్ మాట్లాడుతూ, “ఎయిర్‌బస్ అట్లాంటిక్ నుండి వచ్చిన ఈ కొత్త ఒప్పందం ఎయిర్‌బస్ గ్రూప్‌తో మా ప్రస్తుత సంబంధాలలో కొత్త సరిహద్దును తెరుస్తుంది మరియు అంతటా విలువను అందించే అవకాశాన్ని కలిగి ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము. అని అన్నారు.

## స్లీప్ ఫ్రెష్ మ్యాట్రెస్ బ్రాండ్ అంబాసిడర్‌గా విద్యాబాలన్





క్వాలిటీ అండ్ కంఫర్ట్ కు ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఇంటిగ్రేటెడ్ పరుపుల తయారీ సంస్థ స్లీప్ ఫ్రెష్ మ్యాట్రెస్ బాలీవుడ్ సూపర్ స్టార్ విద్యాబాలన్ తో డైనమిక్ కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ వ్యూహాత్మక సహకారం స్లీప్ ఫ్రెష్ కు ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది. నాణ్య మైన నిద్ర యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించ డానికి మరియు దేశవ్యాప్తంగా బ్రాండ్ అవగాహ నను పెంచడానికి విద్యా యొక్క అపారమైన ప్రజాదరణ మరియు ప్రభావాన్ని ఉపయోగిం చుకుంటుంది. భారతీయ సినిమాల్లో ఇంటి పేరుగాంచిన విద్యాబాలన్ నటిగా తన ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్, బహుముఖ ప్రజ్ఞను అధిగమించచింది. ఆరోగ్యం మరియు శ్రేయస్సు పట్ల తన అంకితభా వానికి ప్రసిద్ధి చెందిన విద్యా, ఆరోగ్యకరమైన జీవన శైలికి మూలస్తంభంగా నాణ్యమైన నిద్రను ప్రోత్సహించే స్లీప్రెష్ యొక్క మిషన్ను సరిగ్గా ప్రతిబింబిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యం పట్ల ఈ భాగస్వామ్య నిబద్ధత ఆమెను స్లీప్ ఫ్రెష్ బ్రాండ్ అంబాసిడర్ గా సహజంగా సరిపోతుంది.స్లీప్ ఫ్రెష్ మ్యాట్రెస్ మాతృసంస్థ రౌనక్ కాయిర్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రౌనక్ అగర్వాల్ మాట్లాడుతూ, “విద్యాబాలన్ ను మా బ్రాండ్ అంబాసిడర్‌గా రౌనక్ కుటుంబంలోకి ఆహ్వానించ డం మాకు సంతోషంగా ఉంది. శ్రేష్ఠత పట్ల విద్యా యొక్క అంకితభావం, ఆమె గ్రేస్ మరియు చరిష్మాతో కలిపి, స్లీప్రెష్లో మేము ఇష్టపడే విలువలను సరిగ్గా ప్రతిబింబిస్తుంది. అసాధారణ సౌకర్యం మరియు నాణ్యమైన నిద్ర అనుభవాలను కోరుకునే వివేకవంతమైన వినియోగదారులకు స్లీప్రెష్ను ఇష్టపడే ఎంపికగా స్థాపించడంలో ఆమె ప్రమేయం కీలక పాత్ర పోషిస్తుందని మేము నమ్ముతున్నాము. మరియు, రెండు బ్యాంకింగ్ బ్రాండ్లు కలిసి పనిచేసినప్పుడు మ్యాజిక్ జరుగుతుంది.” అన్నారు.

## ఇవాస్ ఎలక్ట్రికల్స్ నుంచి సరికొత్త మాగ్నస్ బిఎల్‌డిసి




ఇవాస్ ఎలక్ట్రికల్స్, ఇన్ఫ్రా.మార్కెట్ సహకారంతో, మాగ్నస్ బిఎల్‌డిసిఫ్యాన్ శ్రేణిని ప్రవేశపెట్టబోతుంది. ఈ అత్యాధునిక సిరీస్ భారతదేశంలో మొట్టమొదటిసారిగా మార్గదర్శక ఫోటాన్ ఆర్బ్ సీవ్ ( సాంకేతికతను ప్రారంభించి, సీలింగ్ ఫ్యాన్‌లలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది. ఆకట్టుకునే ఎయిర్-డెలివరీ సామర్థ్యం మరియు శక్తి-సమర్థవంతమైన 32వాట్ బ్రష్‌లెస్ డైరెక్ట్ కరెంట్ మోటార్ డిజైన్‌తో, మాగ్నస్ మీ ఇంటి వాతావరణాన్ని మెరుగుపరుస్తుంది.
మాగ్నస్ బిఎల్‌డిసి ఫ్యాన్ కలెక్షన్ గృహోపకరణాల విభాగంలో ఆవిష్కరణ మరియు స్థిరత్వానికి ఇవాస్ ఎలక్ట్రికల్స్ అంకితభావాన్ని ఉదాహరణగా చూపుతుంది. భారతదేశంలో అగ్రగామిగా ఉన్న మొదటి పిఓఎస్ టెక్నాలజీని కలిగి ఉంది, ఈ ఫ్యాన్లు ఏ స్థలానికైనా దృశ్యపరంగా అద్భుతమైన జోడింపునుఅందిస్తారు. అంతేకాకుండా, బిఎల్‌డిసి టెక్నాలజీ శక్తి సామర్థ్యాన్ని మరియు ఆప్టిమైజ్ చేయబడిన గాలిప్రవాహాన్ని నిర్ధారిస్తుంది, మెరుగైన పనితీరుకు దోహదపడుతుంది. దాని సొగసైన డిజైన్‌తో, మాగ్నస్ బిఎల్‌డిసి ఫ్యాన్ కలెక్షన్ ప్రతి గదికి అధునాతనమైన స్పర్శను అందిస్తుంది, సమగ్రమైన మరియు స్టైలిష్ అనుభవాన్ని అందిస్తుంది.ఈ సందర్భంగా, , ఎలక్ట్రికల్స్ ప్రెసిడెంట్ రోహిత్ మాథుర్ మాట్లాడుతూ “మాగ్నస్ సిరీస్ ప్రారంభం ఆవిష్కరణ పట్ల మా అంకితభావానికి నిజమైన ప్రతిబింబం. ఈ సిరీస్ ను ప్రారంభిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము, ఇది కేవలం శీతలీకరణ పరిష్కారాలకు మించినది. %ూూ% టెక్నాలజీ యొక్క ఇంటిగ్రేషన్ కస్టమర్‌లకు అధునాతన ఫీచర్‌లు, సొగసైన డిజైన్‌లు మరియు పర్యావరణపరంగా కూడా నిలకడగా ఉండే ఖర్చు-సమర్థవంతమైన పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఇవాస్ వద్ద, మేము భారతీయ గృహాలలో సౌకర్య ప్రమాణాలను పునర్నిర్వచించటానికి నిరంతరం కృషి చేస్తాము. మా కొనసాగిస్తున్న ఆవిష్కరణల అన్వేషణ మా వివేకం గల కస్టమర్‌ల అంచనాలకు అనుగుణంగా అత్యాధునిక పరిష్కారాలను పరిచయం చేయడానికి మాకు సహాయపడుతుంది.” అన్నారు, “

## కస్టమర్ సంతృప్తిలో టిసిఎస్‌కు 1 ర్యాంక్




వైట్‌లేన్ రీసెర్చ్ నార్డిక్స్‌లోని అగ్ర ఐటి ఖర్చు సంస్థల సర్వేలో 28% మంది ప్రతివాదుల సంస్థలు మరిన్ని అవుట్‌సోర్స్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాయని మరియు ఈ ప్రాంతంలో కస్టమర్ సంతృప్తిలో టిసిఎస్ మొదటి స్థానంలో ఉంది స్వీడన్, నార్వే మరియు డెన్మార్క్‌లలో వ్యక్తిగత దేశ ర్యాంకింగ్‌ల టిసిఎస్ 1 స్థానంలో ఉంది స్టాక్‌హోమ్ ఎ ముంబై, : టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వైట్‌లేన్ రీసెర్చ్ యొక్క స్వతంత్ర సంస్థలోని నార్డిక్స్ (స్వీడన్, నార్వే, ఫిన్‌లాండ్, డెన్మార్క్)లో కస్టమర్ సంతృప్తి కోసం నంబర్ వన్ ఐటీ సర్వీస్ ప్రొవైడర్‌గా ర్యాంక్ పొందింది. టాప్ ఐటి ఖర్చు సంస్థల సర్వే. ఈ సర్వేలో టిసిఎస్ వరుసగా 15వ సంవత్సరం అత్యధిక ర్యాంకింగ్‌ను అందుకుంది. వైట్‌లేన్ రీసెర్చ్ 2024ఐటి సోర్సింగ్ స్టడీ ఈ ప్రాంతంలోని అగ్రశ్రేణి ఐటి ఖర్చు చేసే సంస్థల నుండి 450 మంది పాల్గొనేవారిని సర్వే చేసింది, వీరు 1,000కు పైగా ప్రత్యేకమైన %×ు% సోర్సింగ్ సంబంధాలను విశ్లేషించారు. నివేదికలో 28% మంది ప్రతివాదులు తమ సంస్థ రాబోయే రెండేళ్లలో మరిన్ని అవుట్‌సోర్స్ చేయాలని యోచిస్తోందని చెప్పారు. దీనికి ప్రధాన కారణం వ్యాపార అవసరాలకు మరింత స్కేలబిలిటీ (54%) తర్వాత వనరులు మరియు ప్రతిభకు (50%) యాక్సెస్. ఐటి ప్రొవైడర్ల అంచనాలో, నివేదిక టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కస్టమర్ సంతృప్తి స్కోర్ 80%, పరిశ్రమ సగటు కంటే 7 శాతం ఎక్కువ.
నార్డిక్స్ మరియు స్వీడన్‌లోని టిసిఎస్ హెడ్ శ్రీరంగ్ తలేకర్ ఇ మాట్లాడుతూ : “స్వీడన్‌లో కస్టమర్ సంతృప్తిలో మరియు వైట్‌లేన్ రీసెర్చ్ ద్వారా నార్డిక్స్‌లో మళ్లీ ఒ1 స్థానంలో నిలిచినందుకు మాకు చాలా గర్వంగా ఉంది. ఈ అత్యున్నత స్థానం మమ్మల్ని ఎంచుకున్న డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ భాగస్వామిగా గుర్తిస్తుంది, మేము ఇప్పుడు 30 సంవత్సరాలకు పైగా నమ్మకమైన సంబంధాలను ఏర్పరచుకున్న ప్రాంతంలోని మా

### ఇండియావుడ్ 2024లో రేహ్యా
## వినూత్న ఉత్పత్తి ఆవిష్కరణ



ఫర్నిచర్ పరిశ్రమలో పాలిమర్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న రేహ్యా తన 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఫర్నిచర్ మరియు ఇంటీరియర్ డిజైన్ రంగానికి భారతదేశం యొక్క ప్రముఖ ఈవెంట్ ఇండియావుడ్ 2024లో ఆవిష్కరణ, వ్యూహాత్మక వృద్ధి మరియు కస్టమర్ అనుభవాన్ని పెంపొందించడం పట్ల తన నిబద్ధతను గర్వంగా ప్రదర్శించింది. ఈ మైలు రాయి సంవత్సరం ముఖ్యమైన ప్రకటనల ద్వారా గుర్తించబడింది, ఇందులో వ్యూహాత్మక పెట్టుబడులు మరియు కొత్త ఉత్పత్తులను ప్రారంభించడం, రేహ్యాశ్రేష్ఠత మరియు భారతీయ మార్కెట్ యొక్క శక్తివంతమైన సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది.రేహ్యాలో, మా 75వ వార్షికోత్సవం కేవలం మన గతానికి సంబంధించిన వేడుక మాత్రమే కాదు భవిష్యత్తుకు ఒక దారి. మా కస్టమర్‌ల ప్రస్తుత అవసరాలను తీర్చడమే కాకుండా భవిష్యత్ ట్రెండ్‌లను కూడా అంచనా వేసే మార్గదర్శక పరిష్కారాలకు మేము అంకితభావంతో ఉన్నాము” అని రేహ్యా సిఈఓ . రాఫెల్ డామ్ అన్నారు. “రెడ్‌స్టార్‌ను మా వ్యూహాత్మక కొనుగోలు మరియు వడోదరలో డిజైన్ సెంటర్ ఇటీవల ప్రారంభించడం రిటైల్ మరియు మార్కెట్ విభాగాలకు అత్యంత వినూత్నమైన ఉత్పత్తులను అందించడంలో మరియు పరిశ్రమలో మా నాయకత్వ స్థానాన్ని సుస్థిరం చేయడంలో మా నిబద్ధతకు ఉదాహరణలు. మార్కెట్, మేము పరిశ్రమలో ఆవిష్కరణ మరియు కస్టమర్ అనుభవం కోసం కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### గురుద్వారా బంగ్లా సాహిబ్‌లో ‘ఇల్‌నెస్ టు వెల్‌నెస్’

న్యూఢిల్లీ : జీవనశైలి-ప్రేరిత వ్యాధులు పెరుగుతున్నాయి, అదనంగా, ఇటీవలి వరకు 50 ఏళ్లు పైబడిన వారిని మాత్రమే బాధిస్తాయని భావించిన అనేక వ్యాధుల బారిన పడే వయస్సు కూడా గణనీయంగా తగ్గింది, ఇది తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. సాధారణ పరీక్షల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని మరియు/లేదా నియంత్రించవచ్చని ఇది బలోపేతం చేయాలి. సకాలంలో మరియు సరసమైన పరీక్షల యొక్క మొత్తం ప్రయోజనాల గురించి అవగాహన పెంచే లక్ష్యంతో, ఇల్‌నెస్ టు వెల్‌నెస్ మరియు యోలోహెల్త్ గురుద్వారా బంగ్లా సాహిబ్‌లో 2024 మార్చి 29 మరియు 30 తేదీలలో రెండు రోజుల శిబిరాన్ని నిర్వహించింది, దీనిలో 32 రక్త పరీక్షలలో 150 మందికి పైగా పరీక్షించారు. పారామితులు. ‘ఇల్‌నెస్ టు వెల్‌నెస్’ ప్రచారం, ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో జాతీయ అవగాహన కార్యక్రమం, ఆరోగ్యవంతమైన కమ్యూనిటీలను నిర్ధారించడానికి, ఆరోగ్య సంరక్షణ సాంకేతిక సంస్థ అయిన యోలోహెల్త్‌తో ముడిపడి ఉంది, సంభావ్య ఆరోగ్య సమస్యలను గుర్తించడం యొక్క ప్రాముఖ్యతపై పౌరులను చైతన్యవంతం చేయడానికి ఇది తొలి దశ.
అసోచామ్ నేషనల్ సిఎస్ఆర్ కౌన్సిల్ చైర్‌పర్సన్ అనిల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ, “సకాలంలో మరియు సరసమైన ఆరోగ్య పరీక్షల యొక్క క్లిష్టమైన ఆవశ్యకతపై అవగాహన కల్పించడానికి మేము ఒక మిషన్‌ను ప్రారంభించాము. ఇల్‌నెస్ టు వెల్‌నెస్ మరియు యోలోహెల్త్ మధ్య ఈ కార్యక్రమం యొక్క మొదటి కార్యక్రమం మార్చి 28వ తేదీన న్యూఢిల్లీలోని జనపథ్ భవన్‌లో జరిగింది, ఇక్కడ 32 ముఖ్యమైన పారామితులపై 155 పరీక్షలు జరిగాయి. బంగ్లా సాహిబ్ గురుద్వారాలో జరిగిన రెండు రోజుల ఈవెంట్‌కు కూడా చాలా సానుకూల స్పందన లభించింది మరియు ఇల్‌నెస్ టు వెల్‌నెస్ మరియు యోలోహెల్త్ రాబోయే కాలంలో మన ప్రజల ప్రయోజనం కోసం మరిన్ని శిబిరాలను నిర్వహిస్తాయని స్వస్త్ భారత్’ మంత్రి కల. మరియు మన ప్రధానికి సమర్థవంతమైన రీతిలో సహకరిస్తారని నేను విశ్వసిస్తున్నాను. అన్నారు.

### 2024 రిఫ్రెష్ సెల్టోస్‌ను ప్రారంభించిన కియా



న్యూఢిల్లీ : కియా ఇండియా 2024 రిఫ్రెష్డ్ సెల్టోస్ ప్రీమి యం విలువ ప్రతిపాదనను ఇంజన్ %డ% ట్రాన్స్‌మిషన్ మరియు ట్రిమ్ లైన్‌లో మెరుగుపరచబడిన ఫీచర్ల అప్‌డేట్ కలయికతో మెరుగుపరుస్తుంది. కొత్తగా ప్రారంభించిన సెల్టోస్ ఇప్పుడు రెండు కొత్త వేరియంట్‌ల పరిచయంతో 26 ట్రిమ్‌లను కలిగి ఉంది - పెట్రోల్ జి1.5 హెచ్‌టికె ం ఐవిటి మరియు డీజిల్ 1.5 లీ సిఆర్‌డిఐ విజిటి హెచ్‌టికె ం 6 ఏటిఅప్‌డేట్‌లలో, కియా యొక్క అత్యంత ప్రజాదరణ పొందిన మిడ్ వేరియంట్, హెచ్‌టికెం, డ్యూయల్ పేన్ పనోరమిక్ సన్‌రూఫ్, డ్రైవ్ మరియు ట్రాక్షన్ కంట్రోల్ మోడ్‌లు, పాడిల్ షిఫ్టర్‌లు మరియు స్టార్ మ్యాప్ ఎల్ఈడి -కనెక్ట్ టెయిల్ ల్యాంప్స్ వంటి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ప్రీమియం జోడింపులను అందుకుంటుంది. అదనంగా, కియా సెల్టోస్ హెచ్‌టికె వేరియంట్ స్టార్ మ్యాప్ ఎల్ఈడి డిఆర్‌ఎల్ పుష్ బటన్ స్టార్ట్/స్టాప్ మరియు రిమోట్ ఇంజిన్ స్టార్ట్/స్టాప్‌తో కూడిన స్మార్ట్ కీ మరియు స్టార్ మ్యాప్ %ూజుణ%-కనెక్ట్ టెయిల్ ల్యాంప్‌లతో సహా మెరుగుదలలను చూస్తుంది.
కొత్త లాంచ్‌పై , కియా ఇండియా చీఫ్ సేల్స్ మరియు బిజినెస్ ఆఫీసర్ మిస్టర్ మ్యుంగ్-సిక్ సోహ్న్ మాట్లాడుతూ, “సెల్టోస్ పట్ల భారతదేశం యొక్క ఆప్యాయత స్పష్టంగా ఉంది మరియు మా వివేకం గల కొత్త-యుగం కస్టమర్‌లకు దానిని నిరంతరం మెరుగుపరచడమే మా లక్ష్యం. రిఫ్రెష్ చేయబడిన 2024 సెల్టోస్, డ్యూయల్ పేన్ పనోరమిక్ సన్‌రూఫ్ వంటి టాప్-ఎండ్ ప్రీమియం ఫీచర్‌ల జోడింపులతో మా అత్యంత ప్రజాదరణ పొందిన వేరియంట్ - హెచ్‌టికెంని మరింత ఆకర్షణీయంగా మార్చాము. హెచ్‌టికెంలో ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ కోసం 20-35% వరకు డిమాండ్‌ను గుర్తించి, మేము ఐవిటి మరియు 6 ఏటి ట్రాన్స్‌మిషన్‌లను పరిచయం చేసాము, సెల్టోస్ మొత్తం అప్పీల్‌ను మెరుగుపరిచింది. అంతేకాకుండా, కొత్త ప్రీమియం ఫీచర్‌లను ఏకీకృతం చేయడం ద్వారా ఇతర వేరియంట్‌ల యొక్క వ్యూహాత్మక ఆప్టిమైజేషన్ ఖచ్చితంగా అమ్మకాలకు మరియు సెగ్మెంట్‌ను మరింత వృద్ధి చేయడంలో మాకు సహాయం చేస్తుంది. అని వివరించారు..

## ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు జ్యుడిషియల్ కస్టడీ

ఢిల్లీ ... ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టైన కేజ్రీవాల్ కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. నేటితో కేజ్రీవాల్ ఈడీ కస్టడీ ముగియడంతో ఆయనను అధి కారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. మరికొన్నిరోజులు కస్టడీకి ఇవ్వా లని ఈడీ కోరగా.. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం కేజ్రీవాల్ కు 15 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఏప్రిల్ 15 వరకూ జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో.. ఆయన్ను ఈడీ అధికారులు తీహార్ జైలుకు తరలించనున్నారు.లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రైన అరవింద్ కేజ్రీవాల్ ను ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ మార్చి 21న అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచింది. ప్రత్యేక జడ్జి కావేరీ బవేజా మార్చి 28 వరకూ తొలిసారి ఈడీ కస్టడీకి ఇచ్చింది. మార్చి 28న మరోసారి కోర్టులో హాజరు పరిచి ఈడీ కస్టడీ పొడిగించాలని కోరగా.. ఏప్రిల్ 1 వరకూ కస్టడీని పొడిగించింది. నేటితో కస్టడీ ముగియడంతో రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచగా.. 15 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ను తీహార్ జైలుకు తరలించనున్నారు.

ఇదే కేసులో అరెస్టైన కవిత కూడా ప్రస్తుతం తీహార్ జైల్లోనే ఉన్నారు. కోర్టు ఏప్రిల్ 9 వరకూ ఆమెకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. నేడు కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ పై విచారణ జరగనుంది. గతంలో సుప్రీంకోర్టును బెయిల్ కోసం ఆశ్రయించగా.. ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచించింది. నేడు బెయిల్ పిటిషన్ విచారణలోనైనా కవితకు ఊరట దక్కుతుందో లేదో చూడాలి.



# తెలంగాణలో 14 ఎంపీ సీట్లను గెలుస్తాం

● తెలంగాణలో 14 ఎంపీ సీట్లను గెలుస్తాం ● బీఆర్ఎస్‌లో మిగిలేది కేసీఆర్ కుటుంబమే ● కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ఆకర్షితులై పార్టీలోకి వస్తోన్న ఎమ్మెల్యేలు ● నల్లగొండలో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావు ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్‌లో కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబం తప్పా మిగతా నేతలందరూ కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని, తమ పాలన చూసే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన గాంధీభవన్ వద్ద మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. నల్గొండ పార్లమెంట్‌లో బీఆర్ఎస్, బీజేపీ లకు డిపాజిట్ కూడా రాదన్నారు. 14 ఎంపీ సీట్లు తప్పకుండా గెలుస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ తర్వాత అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్ళని వదిలే ప్రసక్తే లేదని, వంద శాతం తన ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ట్యాపింగ్ వెనక ఎంత పెద్ద నాయకులు ఉన్నా శిక్ష పడుతుందన్నారు. కూతురు కవిత ఒక కేసులో ఇరుక్కుపోయిందని, గొర్రెల స్కాంలో కొందరు ఇరుక్కుపోయారని, ఇక ఫోన్ ట్యాపింగ్‌లో ఎవరెవరు ఇరుకుతారోనని బీఆర్ఎస్ వాళ్ళకి భయంగా ఉందన్నారు. రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారని, తెలంగాణలో తాగునీటి సమస్య, కరెంట్ సమస్య లేదని చెప్పారు. కేసీఆర్‌లా ఫామ్ హౌజ్‌లో పండుకునే అలవాటు తమకు లేదన్నారు. ప్రతి రోజూ సచివాలయానికి వస్తున్నామని, ప్రతి సమస్యపై వారం.. పదిరోజులకొకసారి రివ్యూ చేస్తున్నామని చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు దాబాయింపు చేశారని, బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారం కల్ల అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.కేసీఆర్ ఆదివారం మీడియాతో మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిన్న కేసీఆర్ స్పీచ్ విన్నాక ఇంత సిగ్గు లేకుండా ఎలా మాట్లాడారు అని అనిపించిందన్నారు. ఒడిపోవడమే కాదు, పార్టీ మిగలదు అనే భయం కేసీఆర్‌లో మొదలైందన్నారు. పొంగనాలకు పోయి జాతీయ పార్టీ అన్నారని.. ఇంత తొందరగా ఏ పార్టీ కుప్ప కూలిపోలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మిగలదని అన్నారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు అవుట్ డేటెడ్ టెక్నాలజీ అని.. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు వల్ల ప్రజలకే భారమన్నారు. రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా పవర్ పోవడం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.



## ఆన్‌లైన్ అడ్మిషన్ల దందాపై చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో కార్పొరేట్ ఇంటర్ కాలేజీలు అడ్మిషన్ల దందాపై చర్యలు చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. నూతన విద్యా సంవత్సరానికి రెండున్నర నెలల సమయం ఉన్నప్పటికీ పేరు పొందిన కార్పొరేట్ విద్యా సంస్థలు ఇప్పటికే 90 శాతం పైగా అడ్మిషన్లు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంటర్ బోర్డ్ నియంత్రణ కొరవడిందని, బోర్డు అధికారులు రెండు కార్పొరేట్ విద్యాసంస్థల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి ఆయా విద్యా సంస్థలకు వంత పాడుతున్నారని ఆరోపించారు. ఒకే బ్రాంచ్ పై వందలాది బ్రాంచ్ లు పెట్టి విద్యార్థులు వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక ఫీసులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అక్రమంగా చేపట్టిన అడ్మిషన్లు రద్దుచేసి ఇంటర్ బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఏడాది ప్రక్రియ ద్వారా అడ్మిషన్లు చేపట్టి ప్రతిభ కలిగిన విద్యార్థులకు న్యాయం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వేముల రామకృష్ణ కోరారు.

# బీఆర్ఎస్ పతనం ఖాయం

● తండ్రీ, కొడుకులతోనే తెలంగాణ నాశనమైంది ● ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ సహకరించలేదు ● మోడీ చేసిన అభివృద్ధి, సంక్షేమం పైనే ప్రచారం ● కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ అత్యంత వేగంగా పతనం అవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ సహకరించలేదన్నారు. ప్రారంభోత్సవానికి మాత్రమే కేసీఆర్ వచ్చారని తెలిపారు. ఆ తర్వాత ఎప్పుడూ కేసీఆర్ దానిని పట్టించుకోలేదని విమర్శించారు. తండ్రీ, కొడుకులతోనే తెలంగాణ నాశనమయిందని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌ను చూసి జాలిపడాలన్నారు. ఓటమి తర్వాత కూడా ఆయన సీఎం అయినట్టు ఫీల్ అవుతున్నారని అన్నారు. పదేళ్లుగా దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే బీజేపీ ప్రచారం ఉంటుందని వెల్లడించారు. సీఎం కావాలనుకున్న కేటీఆర్ ఆశలయ అడియాశలు అయ్యాయన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా మోదీ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ప్రజల బ్రతుకులు మారలేదన్నారు. తాత్కాలికంగా ఓట్లు పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రపంచానికే సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. సంక్షేమం కోసం 34 లక్షల రూపాయలు ఖర్చు చేసింది మోదీ ప్రభుత్వమని తెలిపారు. దేశంలో డిజిటల్ విప్లవం తీసుకుని వచ్చామని.. జీఎస్టీ వ్యాపారస్తులకు వరంగా మారుతోందన్నారు. 1.66 లక్షల కోట్ల రూపాయలు ప్రతి ఏటా జీఎస్టీ ద్వారా దేశానికి ఆదాయం వస్తుందన్నారు. 26,500 కోట్ల డిజిటల్ ట్యాన్సక్షన్స్ దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చాయన్నారు. జనధన్ ఖాతాలతో 2 లక్షల కోట్ల రూపాయలు నేడు వారి సేవింగ్స్ అకౌంట్‌లలో జమ చేసుకున్నారన్నారు. పన్ను రాయితీ 7 లక్షల రూపాయలకు పెంచింది మోదీ ప్రభుత్వమని చెప్పారు. హైదరాబాద్ మెట్రోక్కు 12 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంతో ప్రమాదాలు తగ్గిపోయాయన్నారు. 20 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్‌లకు విద్యుదీకరణ పూర్తి అయ్యిందన్నారు. రోడ్ నెట్వర్క్‌లో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నామన్నారు. 101 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందజేశామని.. 411 కంపెనీలు దేశంలో సెల్‌ఫోన్ ఉత్పత్తి చేస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



## రైతుల కష్టాలు కేసీఆర్‌కు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా?

### రఘునందన్ రావు ఆగ్రహం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల కష్టాలు కేసీఆర్‌కు తెలియదా? ఇప్పుడు వారి ఇబ్బందులు గుర్తుకు వచ్చాయా? అని బీజేపీ మెదక్ లోక్ సభ అభ్యర్థి రఘునందన్ రావు ప్రశ్నించారు. కేసీఆర్ జిల్లాల పర్యటనపై ఆయన విమర్శలు గుప్పించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీకి పోయినట్లుగా కేసీఆర్ తీరు ఉందన్నారు. గతంలో కేసీఆర్ ఫామ్ హౌస్‌లో రైతులు ఉరివేసుకున్నా పట్టించుకోలేదని ఆరోపించారు.సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుకు, మెదక్‌కు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఆయనకు ఈ నియోజకవర్గంతో సంబంధం లేదన్నారు. కుక్కలను, నక్కలను కాంగ్రెస్ పార్టీ చేర్చుకుందని కేసీఆర్ అంటున్నారని... మరి గతంలో వారినే తన పార్టీలో చేర్చుకున్నప్పుడు ఏమయింది? అని రఘునందన్ రావు నిలదీశారు.

## భక్తుల ఇంటికే భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు

### రూ.151 చెల్లిస్తే విశిష్టమైన రాములోరి తలంబ్రాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను భక్తులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) యాజమాన్యం నిర్ణయించింది. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టింది. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలు కోరుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు టీఎస్ఆర్టీసీ హోం డెలివరీ చేస్తుంది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆవిష్కరించారు. తలంబ్రాల బుకింగ్‌ను ఆయన ప్రారంభించారు. నియమ నిష్టలతో ధాన్యాన్ని గోటితో ఒలిచి తీసిన కోటి బియ్యం గింజలను తలంబ్రాలుగా ఎన్నో ఏళ్లుగా రాములోరి కల్యాణంలో ఉపయోగిస్తున్నారు. విశిష్టమైన ఈ తలంబ్రాలను భక్తుల ఇంటికి చేర్చాలని రెండేళ్ల క్రితమే టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ ప్రయత్నానికి భక్తుల నుంచి మంచి స్పందన వచ్చింది. సంస్థపై ఉన్న విశ్వాసంతో భక్తులు భారీ సంఖ్యలో తలంబ్రాలను బుక్ చేసుకుంటున్నారు. 2022లో దాదావు 89 వేల మంది భక్తులకు తలంబ్రాలను బుక్ చేసుకోగా.. గత ఏడాది 1.17 లక్షల మంది భక్తులకు తలంబ్రాలను సంస్థ అందజేసింది. అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అన్నారు. భద్రాద్రిలో ఈ నెల 17న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీఎస్ఆర్టీసీ కోరుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు.

## నాలుగు స్థానాల సస్పెన్స్‌కు తెరపడేనా?

● సికింద్రాబాద్ స్థానం పై కొనసాగుతున్న సందిగ్ధత ● కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయనున్న అధిష్టానం ● ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ నాయకత్వం ● సందట్లో సడేమియాలాగా సీన్‌లోకి కొత్త వ్యక్తులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నిలువరించిన నాలుగు స్థానాలు కాకరేవుతున్నాయి. మాకు కావల్సిందంటే.. మాకు కావాల్సిందేనంటూ బడా నేతలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే సందట్లో సడేమియాలాగా కొత్త వ్యక్తులు సీన్‌లోకి ఎంటర్ అవుతున్నారు. నేడు తెలంగాణలో మిగిలిన 4 స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటి సాయంత్రం భేటీ కానుంది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేయనుంది. ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ నాయకత్వం ఖరారు చేసింది. ఖమ్మం సీటు కోసం ముగ్గురు మంత్రుల కుటుం బాలు పోటీ పడుతున్నాయి. పోటీ పడుతున్న వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబం నుంచి తుమ్మల యుగంధర్ ఉన్నారు. ఈ ముగ్గురిని కాదని కాంగ్రెస్ నేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కొత్తగా తెరపైకి వచ్చారు. మంత్రుల కుటుంబాలను కాదని వంకా యలపాటి రాజేంద్రప్రసాద్ కు టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్ స్థానం కోసం జరుగుతున్న సుదీర్ఘ కసరత్తు నిర్వహించనుంది. డి. సాంబయ్య, డా. పరమేశ్వర్, సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ సహా పలువురు నేతలు టికెట్ ఆశిస్తున్నారు. తాజాగా కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కడియం చేరిక నేపథ్యంలో వరంగల్ సీటుపై ఆసక్తి పెరిగింది. మాదిగ వర్గానికి ఈ సీటు ఇవ్వాలని మాదిగ జేఏసీ డిమాండ్ చేస్తోంది. కడియం కుటుంబాన్ని మాదిగ వర్గంగా పరిగణించకూడదని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నుంచి ప్రవీణ్ రెడ్డి, సంతోష్ కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. తీన్మార్ మల్లన్న పేరు తాజాగా తెరపైకి వచ్చింది. హుస్నాబాద్ స్థానాన్ని అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ కోసం ప్రవీణ్ రెడ్డి వదులుకున్నారు. ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతోందన్నది ఆసక్తికరంగా మారింది. అసదుద్దీన్ ఓవైసీ పోటీ చేస్తున్న హైదరాబాద్ స్థానం కోసం టెన్నిస్ స్టార్ సానియా మీర్జాతో పాటు షానవాజ్ తబుసం పేర్లను పరిశీలిస్తున్నారు. పెండింగ్ లో ఉన్న ఈ నాలుగు స్థానాలతో పాటు సికింద్రాబాద్ అభ్యర్థి మార్పుపై చర్చించే అవకాశం ఉంది. దానం నాగేందర్ పేరును అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయలేదు. ఆయనను మార్చే పక్షంలో పరిశీలనలో బొంతు రామ్మోహన్ సహా మరికొందరి పేర్లున్నాయి.

## మోడీ ఫోటోతో గెలిచే పరిస్థితి లేదు

### మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ప్రధాని మోదీ ఫొటోతో గెలిచే పరిస్థితిలో లేరని.. అందుకనే అయోధ్య రాముడి ఫొటోతో ప్రచారం చేసుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 5 ఏళ్లలో కరీంనగర్ జిల్లా అభివృఎద్ధికి ఎంపీ బండి సంజయ్ ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు చాలా అభివృఎద్ధి కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. తాను జిల్లాను ఎలా చేశానో ప్రజల అందరికీ తెలుసునని చెప్పారు. సోమవారం నాడు కోహెడ మండలంలోని శనిగరం పెద్ద చెరువును ఆకస్మికంగా సందర్శించారు. శనిగరం గ్రామంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని , అక్కడ అవసరమైన బోర్ వేల్స్ వేసుకోవడంతో పాటు అదనవు మోటార్లు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సెక్రెటరీతో పాటు స్పెషల్ ఆఫీసర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోవు పాఠశాలల్లో తరగతి గదులకు కలర్స్ వేయడంతో పాటు టాయిలెట్స్ నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎండాకాలంలో ఈసారి ముందుగానే భూగర్భ జలాలు పడిపోయాయని అన్నారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటున్నారని.. కానీ బీఆర్ఎస్ తెచ్చిన కరువు ఇదని ఎద్దేవా చేశారు. గ్రామానికి , మండలానికి, నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను 24స7 ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రతి గ్రామగ్రామాన పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కొంతమంది భూ పంచాయతీలల్లో తనను ఇన్వాల్వ్ చేస్తున్నారని.. వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# ఈ మూడు నెలలు మండే కాలమే

● ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ● దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వేడి గాలుల ప్రభావం ● ఏప్రిల్లోనే అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చు ● భారత వాతావరణశాఖ హెచ్చరికలు ● ఏపిలో వడగాడ్పులు ఆరంభంతో ఉక్కపోతలు



దిల్లీ: ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తీవ్ర వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. ముఖ్యంగా మధ్య, పశ్చిమ భారత్లో వడ గాలుల ప్రభావం మరింత ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేసింది. యావత్దేశం లోక్సభ ఎన్నికలకు సిద్ధమవుతోన్న వేళ ఐఎండీ ఈ అలర్ట్ జారీ చేసింది.దేశంలో అనేక ప్రాంతాల్లో ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మోహపాత్ర వెల్లడించారు. ఈ వేసవిలో దేశవ్యాప్తంగా మైదాన ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. సాధారణంగా నాలుగు నుంచి ఎనిమిది రోజులు నమోదవుతాయని, ఈసారి మాత్రం వివిధ ప్రాంతాల్లో కలిపి 10 నుంచి 20 రోజులు వేడిగాలులు వీయొచ్చని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సహా గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, ఒడిశా, ఉత్తర ఛత్తీస్గఢ్లలో వేడిగాలుల ప్రభావం తీవ్రంగా ఉండనుందని ఐఎండీ చీఫ్ వెల్లడించారు. ఏప్రిల్లోనే అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చన్నారు. ముఖ్యంగా మధ్య భారతం, ఉత్తర మైదాన ప్రాంతాలు, దక్షిణాది రాష్ట్రాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో సాధారణంగా ఒకటి నుంచి మూడు రోజులు నమోదు అవుతాయని.. ఈసారి రెండు నుంచి ఎనిమిది రోజులు వీయొచ్చని చెప్పారు. ఆంధ్రప్రదేశ్తోపాటు గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, ఒడిశా, పశ్చిమ మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో వీటి తీవ్రత అత్యంత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.ఆంధ్రప్రదేశ్లో రోజురోజుకూ ఎండలు మండపోతున్నాయి.. అలాగే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. నిత్యం కొన్ని మండలాల్లో వడగాలులు వీస్తాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీచేస్తోంది. ఉపరితల ఆవర్తనాలు, ద్రోణులు లేకపోవడం, సముద్రం నుంచి తేమగాలులు వీయకపోవడంతో రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరిగింది. రాయలసీమ, కోస్తాలో పలుచోట్ల వడగాడ్పులు వీయగా.. మరికొన్నిచోట్ల వేడి వాతావరణం కనిపిస్తోంది. రాయలసీమ, కోస్తాలో మారుమూల ప్రాంతాల్లో సైతం గాలిలో తేమశాతం గణనీయంగా పడిపోవడంతో ఉక్కపోత పెరిగింది.మంగళవారం37 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.ఆదివారం 18 మండలాల్లో వడగాల్పులు వీచినట్లు తెలిపారు. ఇవాళ కడప, నంద్యాల జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఈ రెండు జిల్లాల్లో అత్యధికంగా 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. వీలైనంత వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకపోవడం మంచిదని అధికారులు ప్రజలకు సూచనలు చేస్తున్నారు. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలనే.. ఒకవేళ వెళితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలు, పెద్ద వయసువాళ్లకు జాగ్రత్తలు అవసరం అంటున్నారు.

## ఓబీసీల డిమాండ్లు మ్యానిఫెస్టోలో పెట్టాలి

● దేశానికి స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు గడిచినా బీసీలకు మోసమే ● విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీవ్ర అన్యాయం ● ప్రధాని నరేంద్ర మోడీకి బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు పూర్తి కాబోతున్నాయి. కానీ మనదేశంలో బీసీలు మెజారిటీగా 56% ఉన్నప్పటికీ వారికి అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆవేధన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రధాని నరేంద్రమోడీకి కృష్ణయ్య లేఖ రాశారు. విద్య, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక రంగాలు, బడ్జెట్‌లో తగిన వాటా. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన డేటాలో, మన దేశంలో 76 సంవత్సరాల తరువాత కూడా బీసీల రాజకీయ ప్రాతినిధ్యం 14% మించలేదని కనుగొనబడింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో కూడా బీసీలు దేశంలోని మొత్తం జనాభాలో అధికంగా ఉన్నారు. బీసీలకు కేంద్ర, రాష్ట్ర స్థాయి మంత్రిత్వ శాఖ, లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీలు, కౌన్సిల్‌లలో కేవలం 14% ప్రాతినిధ్యం బీసీలకు జరిగిన అన్యాయం యొక్క పరిమాణాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. దీనికి తోడు పరిపాలనా రంగాలు, ఉద్యోగ రంగాల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీల ప్రాతినిధ్యం పెరగలేదు. కేంద్ర ప్రభుత్వ సేవలలో బీసీల ప్రాతినిధ్యం 16% కూడా దాటలేదు. మేము పారిశ్రామిక, వాణిజ్య ,ఆర్థిక రంగాలను పరిశీలిస్తే, ప్రాతినిధ్యం దుర్భరంగా ఉంది.. 1% కూడా దాటలేదు. గత 76 ఏళ్ల ప్రజాస్వామ్య పాలనలో సమాజంలోని అత్యంత ప్రభావవంతమైన అన్ని రంగాల్లో బీసీలకు న్యాయం జరగలేదు. ఇది ప్రజాస్వామ్య దేశం. సమాజంలోని అన్ని కులాలు, వెనుకబడిన తరగతులు వారి జనాభా నిష్పత్తి ప్రకారం వారి వాటాను పొందాలి. అప్పుడే దేశంలో ఐక్యత, సమగ్రత, శాంతి నెలకొంటాయి. అందువల్ల బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం తగిన వాటా కల్పించేందుకు మళ్లీ సమగ్ర అధ్యయనం జరగాలి. ఈ వాస్తవం చట్టసభల్లో అంటే లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీలు మరియు రాష్ట్ర మండలిలో రిజర్వేషన్లు కల్పించాల్సిన ఆవశ్యకతను స్పష్టంగా వెల్లడిస్తోంది. కావున, ఈ పరిస్థితుల్లో మీ జోక్యం అవసరం. వెంటనే బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీ డిమాండ్‌లను చేర్చవలసిందిగా కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## డీకే అరుణ ఓటమి ఖాయం

### టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజకీయాలతో డీకే అరుణ ఆమె కుటుంబం బాగుపడింది తప్ప పాలమూరు జిల్లాకు ఆమె వల్ల ఏమి లాభం లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత ఆరోపించారు. సోమవారం గాంధీ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ లో మంత్రి గా పని చేసి.. ఎమ్మెల్యే గా దీర్ఘ కాలం పని చేసిన అరుణమ్మ పాలమూరు జిల్లా కు ఏమి చేశారో చెపితే బాగుంటుంది. దొరసాని అన్నందుకే జడుసుకుంటున్న డీకే గతంలో రేవంతన్న పై ఎలాంటి మాటలు మాట్లాడిందో పాలమూరు ప్రజలకు తెలుసు. పాలమూరు కరువుకు నీవు కారణం కాదా అని ప్రశ్నించింది. జాతీయ నాయకురాలిగా మంచి రాజకీయ పరిచాయలున్న నువ్వు పాలమూరు జిల్లాకు చేసిన ప్రగతి ఏంటి. పదేళ్ల నుంచి కేంద్ర ప్రభుత్వం పాలమూరు జిల్లాకు ఒక్క పైసా అయిన ఇచ్చిందా. పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదు. నిరుద్యోగుల ఉపాధి కోసం ఒక్క పరిశ్రమ అయిన తెచ్చావా. పాలమూరు కరువుకు వలసలకు కారణం నువ్వు కాదా. జిల్లా అభివృద్ధికి నువ్ చేసింది ఏమిటో చెప్పి ఓట్లు అడుగు. నీ ఓటమి ఖాయమని కల్వ సుజాతా జోస్యం చెప్పారు.





# అభివృద్ధి చేయడానికే వచ్చా... ఆశీర్వదించండి

- చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి భవిష్యత్
- చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూశా
- తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ భేటీ

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే మీ ముందుకు వచ్చా, తనను ఆశీర్వదించి సమగ్రాభివృద్ధికి సహకారం అందించాలని యువనేత నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు తటస్థ ప్రముఖులను యువనేత లోకేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

తొలుత నవులూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మంగళగిరి ఆటోనగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆదెవు శివనాగేశ్వరరావును కలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన యువనేత ఎదుట ప్రస్తావించారు. లోకేష్ స్పందిస్తూ యువగళం పాదయాత్ర సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేనేతలు ఎదుర్కొంటున్నసమస్యలను ప్రత్యక్షంగా చూశాను. ప్రత్యేకించి మంగళగిరిలో చేనేత సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది. చేనేతలను ఆదుకునేందుకు వీవర్స్ శాలను ఏర్పాటుచేశా. టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని మార్కెటింగ్, డిజైనింగ్ సహకారం అందిస్తున్నా. చేనేత ఉత్పత్తులకు జిఎస్టీ రద్దుచేయాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాం. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారు. మంగళగిరిలో చేనేతల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి పేదరికం నుంచి బయటకు తెచ్చే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## పెన్షన్ల అంశంపై సీఎస్‌తో
# టీడీపీ నేతల బృందం భేటీ

- పెన్షన్‌దారులకు సకాలంలో పెన్షన్లు అందించాలని సీఎస్‌ను కోరిన తెలుగుదేశం నేతలు
- ఏ ఒక్క అవ్వా తాతకు పెన్షన్ రాకపోయినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- పెన్షన్ డబ్బులను కాంట్రాక్టర్లకు మళ్లించి కమిషన్లు దోచుకున్న ద్రోహి జగన్ రెడ్డి
- జగన్ రెడ్డి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నష్టపోతున్న వాలంటీర్లు, పెన్షన్‌దారులు





అమరావతి సచివాలయం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వాలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ చేయవద్దని కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులపై వైసీపీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారు. పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేసే విధంగా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని సీఎస్ కె.ఎస్.జవహార్ రెడ్డిని టీడీపీ నేతలు కోరారు. ఈ మేరకు సోమవారం అమరావతిలోని సచివాలయంలో సీఎస్ను కలిసి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల టీడీపీ నేతలు వినతిపత్రం అందించారు. రాజకీయ లబ్ధీ కోసం తెలుగుదేశం, చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ను కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

**దొడ్డి దారుల్లో అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్న జగన్ రెడ్డి : వర్ల రామయ్య**

ఓడిపోతున్నానని జగన్ రెడ్డికి అర్థమైపోయిందని అందుకే తప్పుడు దారుల్లో గట్టెక్కాలని, తెలుగుదేశం, చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత తీసుకురావాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉందని ఎన్నికల కమిషన్ గ్రహించింది. అందుకే ప్రత్యామ్నాయ మార్గాలతో లబ్ధీదారులకు పింఛను పంపిణీ చేసి, పింఛనుదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎస్కు ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్నికల సంఘం నిర్ణయానికి చంద్రబాబుకి ఏమిటి సంబంధం? చంద్రబాబు కింద కేంద్ర ఎన్నికల సంఘం పని చేస్తోందా? బుద్ధి లేని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిచ్చి పిచ్చిగా ప్రచారాలు చేస్తోంది. పింఛను రాకపోతే చంద్రబాబే బాధ్యుడని బుద్ధి లేని ముఖ్యమంత్రి అంటున్నాడు. ఒక్క అవ్వాతాతకి పింఛన్ రాకపోయినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. లబ్ధీదారులందరికి పింఛను అందేటట్లుగా చూడాల్సింది ప్రభుత్వమే. పింఛన్లు ఇవ్వడానికి ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవు. ఉన్న డబ్బంతా హుటా హుటిన సొంత కాంట్రాక్టర్లకు జగన్ రెడ్డి దోచిపెట్టాడు. వృద్ధులకు పింఛను ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులున్నాయా లేవా? అని సీఎస్ను అడిగాం. ప్రభుత్వంలో ఉన్న ఖజానా కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు, జగన్ రెడ్డి మేనమామ రవిందర్నాథ్ రెడ్డికి ఇవ్వడం కాదు. అవి అవ్వా తాతల డబ్బులు. వారికే ఇవ్వాలి. నాడు రూ.2 వందలున్న పింఛన్ను రూ.2 వేలు చేసింది చంద్రబాబే. మరలా అధికారంలోకి రాగానే రూ.4 వేల పింఛను నేరుగా అవ్వా తాతల ఇంటికి వచ్చి ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీది. సచివాలయాలకు ఎండలో వచ్చి పింఛను తీసుకోండని ప్రభుత్వం చెబుతోంది. అలా కాకుండా ఇంటికే వెళ్ళి పింఛను పంపిణీ చేయాలని సీఎస్ను డిమాండ్ చేశాం. పెన్షన్దారులెవ్వరూ భయపడాల్సిన పని లేదు. ఖచ్చితంగా మీ ఇంటికే వచ్చి పింఛను ఇస్తారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని పెన్షన్దారులు ఎవ్వరూ నమ్మకండి. తప్పుడు వార్తలు ప్రచారాలు చేస్తున్న వైసీపీ అధికారిక ట్విట్టర్ ఖాతాపై చర్యలు తీసుకోవాలి. వైసీపీ సోషల్ మీడియాలో చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండని చీఫ్ సెక్రటరీ జవహార్ రెడ్డికి ఫిర్యాదు చేశాం. వాటితో పాటుగా ఇంటి దగ్గరకు వెళ్ళి ప్రభుత్వ ఉద్యోగుల చేత 5వ తేదిలోపు పింఛను పంపిణీ పూర్తి చేయాలని సీఎస్ను కోరాం. తప్పకుండా జిల్లా కలెక్టర్లకు, సెర్ఫ్కు ఆదేశాలిస్తానని సానుకూలంగా స్పందించారని వర్ల రామయ్య తెలిపారు.

**అవ్వాతాతలను అడ్డంపెట్టుకొని నీచ రాజకీయాలకు తెర లేపిన జగన్ రెడ్డి : నక్కా ఆనందబాబు**

బాబాయిని చంపి ఆ నేరాన్ని చంద్రబాబుపై మోపి గత ఎన్నికల్లో లబ్ధీ పొందిన జగన్ రెడ్డి నేడు అవ్వా తాతలను అడ్డంపెట్టుకొని రాజకీయ కుట్రలకు తెరలేపాడని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు విమర్శించారు. అవ్వా తాతలకు పింఛను పంపిణీ చేయకుండా చేసి ఆ నిందను చంద్రబాబుపై మోపి రాజకీయ లబ్ధీ పొందాలని చూస్తున్నాడని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు పింఛను రాకపోవడానికి కారణం చంద్రబాబు నాయుడే అని అనడానికి వైసీపీ నాయకులకు బుద్ధి ఉందా? వాలంటీర్ల చేత పింఛను పంపిణీ చేయొద్దని ఈసీ ఉత్తర్వులు ఇవ్వక 2 రోజుల ముందే 3వ తేదీన పింఛను ఇస్తామని సాక్షి పత్రికలో వేశారు. నేడు మన రాష్ట్రంలో ఉన్న సచివాల ఉద్యోగుల చేత పింఛను పంపిణీ చేయవచ్చు. ఒక్కో సచివాలయ ఉద్యోగి 40 పింఛన్లు చిత్తశుద్ధితో పంపిణీ చేస్తే రెండు గంటల్లో పింఛన్దారులకు పింఛను పంపిణీ చేయొచ్చు. కానీ ప్రభుత్వం మాత్రం ఏదోరకంగా పింఛను పంపిణీ ఆలస్యం చేసి పెన్షన్దారులను ఇబ్బందులు పెడదామని వైకాపా కుట్ర చేస్తుంది. ఆ ఉచ్చులో మీరు పడద్దని, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సీఎస్ను కోరాం. 3వ తేది నుంచి పింఛను పంపిణీ మొదలు పెడతామని అన్నారు. ఖచ్చితంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని మేమనుకుంటున్నాం. అలా జరగని ఎడల వీరు తప్పిదాలను ఎన్డీఏ నేతలు ప్రజల్లోకి తీసుకువెళ్తారని ఆనందబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కన్నా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, తెదెపా నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా, జులకంటి బ్రహ్మానందరెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, బొడె ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, గల్లా మాధవి, టీడీపీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, బుచ్చి రాంప్రసాద్, నాదెండ్ల బ్రహ్మం, చిట్టాబత్తిన చిట్టిబాబు, కోడూరు అఖిల్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, తదితర నేతలు పాల్గొన్నారు.

## మండె ఎండను సైతం లెక్కచేయకుండా
# గుండెల నిండా ప్రేమతో జగన్ కోసం

- ప్రజలను కలిసి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న సీఎం
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను కలిసి అందుతున్న వైద్యంపై ఆరా
- పలువురు టీడీపీ, జనసేన నేతలు వైసీపీలో చేరిక
- కదిరిలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్



అనంతపురం... సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు..జనం నుండి భారీ స్పందన లభిస్తోంది. వెల్లవలా తరలివస్తున్న ప్రజలు..పూల వర్షాలు..గజమాలలతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ యాత్రలో చేరికలు కూడా కొనసాగుతున్నాయి. పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ, జనసేన నేతలు ఉదయం వైసీపీలో చేరారు. సీఎం జగన్ వారికి కండువాలు కప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఐదవరోజు ఉదయం సత్యసాయి జిల్లా సంజీవపురం నుంచి బయల్దేరిన బస్సు యాత్ర..11 గంటల తర్వాత బత్తలపల్లి చేరుకుంది. సుమారు 40 నిమిషాల పాటు బత్తుల పల్లిలో రోడ్షో నిర్వహించారు జగన్. రెండు చోట్ల భారీ గజమాలతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలోనే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల కోసం కదిరిలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొని మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రామాపురం, కట్ట కిందపల్లి మీదుగా జగన్ యాత్ర రాళ్ల అనంతపురానికి చేరుకుంది. అక్కడ ప్రజలను కలిసి తమ కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు సీఎం. కొందరు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను కలిసి వారికి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. బస్సు యాత్రలో తనను కలిసిన ఓ వృద్ధురాలికి..తానున్నానంటూ భరోసా ఇచ్చారు ముఖ్యమంత్రి. మధ్యాహ్నం ముదిగుబ్బ చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బస్సుయాత్రకు..భారీ గజమాలతో స్వాగతం పలికాయి వైసీపీ శ్రేణులు. కాలే ఎండను సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన జనానికి..బస్సుపై నుంచి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు ముఖ్యమంత్రి. ముదిగుబ్బ నుంచి బయల్దేరిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర పట్నం నడింపల్లి, కాళసముద్రం, ఎర్ర దొడ్డి మీదుగా కదిరి చేరుకుంది. కదిరి గాంధీచౌక్లో వైఎస్ జగన్ రోడ్షో చేపట్టారు. రోడ్షో అనంతరం కదిరిలోని ఓ ఫంక్షన్ హాల్లో ముస్లీంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జగన్ పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు ముగిసిన అనంతరం మోటుకపల్లె, జోగన్నపేట, ఎస్.ములకలపల్లె మీదుగా చీకటిమనిపల్లెకి చేరుకుంది మేమంతా సిద్ధం బస్సుయాత్ర.

# పింఛన్ల పంపిణీపై రివైజ్డ్ మార్గదర్శకాలు ఇస్తాం

- వడగాల్పులపై ప్రజలకు ముందుగానే హెచ్చరికలు జారీ చేయండి
- ఉపాధిహామీ పనులను ఉదయం10.30 లోపు జరిగేలా చూడండి
- పని ప్రదేశాల్లో తగిన నీడ,తాగునీరు,మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి
- తాగునీటి చెరువులు నింపేందుకు ఈనెల 4 ప్రకాశం బ్యారేజి ద్వారా నీరు విడుదల
- 8న నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ ద్వారా నీరు విడుదల
- మంచి నీటిని తాగునీటేతర అవసరాలకు మళ్ళించకుండా చర్యలు తీసుకోండి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



వెలగపూడి సచివాలయం, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వివిధ ఫించన్ల పంపిణీకి సంబంధించి వెంటనే సవరించిన మార్గదర్శకాలను జారీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి ఫించన్లు పంపిణీ, వడగాల్పులపై తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, తాగునీరు, ఉపాధి హామీ పనులు, విద్యుత్ సరఫరా పరిస్థితులు అంశాలపై ఆయన జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ముందుగా రాష్ట్రంలో ఫించన్ల పంపిణీకి సంబంధించి సిఎస్ మాట్లాడుతూ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి గ్రామ, వార్డు సచివాలయాలు ఇతర ఉద్యోగుల ద్వారా ఫించన్ల పంపిణీకి సంబంధించి సోమవారం రాత్రికి సవరించిన మార్గదర్శకాలను జారీ చేయడం జరుగుతుందని కలక్టర్లకు స్పష్టం చేశారు. పింఛన్లను ఏ విధంగా పంపిణీ చేయాలనే దానిపై వివిధ జిల్లాల కలక్టర్లు, రాష్ట్ర స్థాయి అధికారుల నుండి అభిప్రాయాలు తీసుకున్నారు.ఫించన్ల పంపిణీపై వెంటనే సవరించిన మార్గదర్శక ఆదేశాలను జారీ చేయడం జరుగుతుందని సిఎస్ జవహర్ రెడ్డి కలక్టర్లకు స్పష్టం చేశారు.ఎండ వేడిమి, వడగాల్పులు అధికం అవుతున్న నేపధ్యంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను,జిల్లా కలక్టర్లను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనులను ఉ.10.30 గం.లోపు పూర్తి చేసేలా, కూలీలు పనిచేసే చోట్ల తాగునీరు, తగిన నీడ ఉండే విధంగా చూడడం తోపాటు మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.

పాఠశాలలకు ఎలాగు ఒంటిపూట బడులు జరుగుతున్నందున విద్యాశాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.దీనిపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ స్పందించి ఉ.7.40 నుండి 12.30వరకు తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఇప్పటికే సర్క్యులర్ జారీ చేశారని వివరించారు. వడగాల్పులపై ప్రజలకు ముందుగానే హెచ్చరికలు జారీ చేయాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వడగాల్పులపై తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రజల్లో ప్రచారం చేసి అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి దృష్ట్యా మంచినీటి చెరువులు పూర్తిగా నీటితో నింపేందుకు ఈనెల 4న ప్రకాశం బ్యారేజి నుండి ఏలూరు, బందరు, రైవస్ కాలువలకు, ఈనెల 8న నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుందని సిఎస్ జవహర్ రెడ్డి సంబంధిత జిల్లాల కలక్టర్లకు చెప్పారు. తాగునీటి చెరువులు నింపేందుకు విడుదల చేసే నీటిని చేపల, రొయ్యల చెరువులకు మళ్ళించకుండా చూడడం తోపాటు శివారు ప్రాంతాలకు సక్రమంగా నీరు అందేలా చూడాలని కలక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జల వనరులు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ 20 జిల్లాల్లో సమ్మర్ కంటిన్జెన్సీ ప్రణాళికను అమలు చేసేందుకు కలక్టర్లు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.ముఖ్యంగా తాగునీటి ఎద్దడి గల ప్రాంతాలకు ట్యాంకుల ద్వారా నీటిసరఫరా,బోర్ వెల్స్ అద్దెకు తీసుకోవడం, బోరు బావులను ఫ్లషింగ్, లోతు చేయడం వంటివి చేపట్టడం జరుగు తుందన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 549 సిపిడబ్ల్యుఎస్ స్కీమ్ లు సక్రమంగా పని చేస్తున్నట్టు తెలిపారు. 2024-24లో 25.37 కోట్ల పనిదినాల లేబర్ బడ్జెట్ తో దేశంలో ఎపి రెండవ స్థానంలో రికార్డు స్థాయిలో నిలిచిందన్నారు.అలాగే 6లక్షల 49వేల 980 మందికి 100 రోజుల పనిదినాలు కల్పించి దేశంలో ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానంలో నిలవడమే గాక ఉపాధి హామీ చరిత్రలో ఆల్ టైం రికార్డు నెలకొల్పిందని చెప్పారు. ఈ సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్న రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ వడగాల్పుల నుండి కాపాడుకునేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.వివిధ కరపత్రాలు, గోడపత్రికలు ప్రచురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణ బాబు మాట్లాడుతూ అన్ని విలేజ్ హెల్తు క్లినిక్లలో ఓఆర్ఎస్ ప్లాకెట్లు, ఐవి ఫ్లూయిడ్లను అందుబాటులో ఉంచామని వివరించారు. అనంతరం రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితులను ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ సమస్య లేదని రానున్న రెండు మూడు మాసాల్లో ఎదురయ్యే విద్యుత్ డిమాండుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో ఆర్ధికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్.రావత్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, సెర్ప్ సిఇఓ మురళీధర్ రెడ్డి,పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ కె.కన్న బాబు,విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్. కూర్మనాధ్, ఆర్డబ్ల్యుఎస్ ఇఎన్సి కృష్ణారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన మండలి బుద్ధప్రసాద్

- పవన్ సమక్షంలో జనసేన కండువాలు కప్పుకున్న బుద్ధప్రసాద్, నిమ్మక జయకృష్ణ
- పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికిన జనసేనాని
- బుద్ధప్రసాద్‌కు అవనిగడ్డ... నిమ్మక జయకృష్ణకు పాలకొండ టికెట్?



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం జనసేన పార్టీలో చేరారు. పిఠాపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో మండలి బుద్ధప్రసాద్ జనసేనాని పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. మండలి బుద్ధప్రసాద్ కు పవన్ కల్యాణ్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. బుద్ధప్రసాద్ అవనిగడ్డకు చెందిన టీడీపీ నేత. ఆయన ఈ ఎన్నికల్లో టీడీపీ తరవున అవనిగడ్డ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని భావించారు. అవనిగడ్డ జనసేనకు కేటాయించగా మండలి బుద్ధప్రసాద్ టీడీపీకి గుడ్ బై చెప్పి జనసేనలో చేరారు. జనసేన పార్టీ అవనిగడ్డ టికెట్ ను ఇంకా ప్రకటిం చాల్సి ఉంది. పవన్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన వారిలో పాలకొండ నేత నిమ్మక జయకృష్ణ కూడా ఉన్నారు. ఆయన కూడా టీడీపీకి రాజీనామా చేసి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పార్టీ పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిని ఇంకా ప్రకటించాల్సి ఉన్నందున నిమ్మక జయకృష్ణకే టికెట్ ఇస్తారని తెలుస్తోంది.

# ఉపాధ్యాయ వృత్తితో నా జీవితం సార్థకం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉపాధ్యాయ వృత్తితో నా జీవితం సార్థకమైందని పదవి విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు రచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.చిల్లాపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్జిటీ గా పని చేస్తున్న రచ్చ వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమం చిల్లాపురం పాఠశాలలో ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థుల, గ్రామ ప్రజల మధ్య ఘనంగా జరిగింది. మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలాజీ నాయక్ మాట్లాడుతూ రచ్చ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ లోకానికి ఆదర్శం అని అన్నారు. సెలవులు కూడా పెట్టుకోకుండా బడికి హాజరవుతూ నిరంతరం విద్యార్థుల భవిష్యత్ కోసం ఆలోచన చేసే గొప్ప ఉపాధ్యాయుడు రచ్చ వెంకటేశ్వర్లు అని కొనియాడారు. అనంతరం జిల్లా పిఆర్టియు నాయకులు ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి రచ్చ వెంకటేశ్వర్లు అని భవిష్యత్ లో కూడా విద్యా సేవలను అందించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రచ్చ వారి సేవలు అమూల్యమైనవి అని, పాఠశాలలో నిబద్ధత తో పనిచేసిన గొప్ప ఉపాధ్యాయుడు అని అన్నారు. వృత్తికి అంకితం, ఎన్నడూ సెలవులు కూడా పెట్టుకోకుండా పాఠశాల అభివృద్ధి కి తోడ్పాటు అందించిన గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. అనంతరం మరి తోటి ఉపాధ్యాయుడు రెబ్బ రాంబాబు మాట్లాడుతూ అన్నగారితో సుదీర్ఘ కాలం కలిసి ప్రయాణం చేసే అదృష్టం తనకు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు సైదులు యుగేందర్ రెడ్డి, పత్రికా సంపాదకులు నరసింహ నాయక్, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిహెచ్ఎం లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఆర్థిక సంవత్సరాన్ని లాభాల్లో ప్రారంభించిన మార్కెట్లు

- 363 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 135 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 9 శాతం లాభపడ్డ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్ విలువ

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు లాభాల్లో ముగిశాయి. ఈ ఆర్థిక సంవత్సరాన్ని మార్కెట్లు లాభాల్లో ప్రారంభించాయి. ఈ ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు చివరి వరకు లాభాల్లోనే కొనసాగాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 363 పాయింట్లు లాభపడి 74,014కి చేరుకుంది. నిఫ్టీ 135 పాయింట్లు పెరిగి 22,464 వద్ద స్థిరపడింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్: జేఎస్ డబ్ల్యూ స్టీల్ (4.81%), టాటా స్టీల్ (4.62%), అల్ట్రాటెక్ సిమెంట్ (2.38%), ఎన్టీపీసీ (1.88%), ఎల్ అండ్ టీ (1.66%).

టాప్ లూజర్స్: టైటాన్ (-1.76%), నెస్లే ఇండియా (-1.43%), భారతి ఎయిర్ టెల్ (-0.82%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-0.77%), టెక్ మహీంద్రా (-0.45%).

# వైసీపీ ప్రచారంలోకి వాలంటీర్లు

- వరుస రాజీనామాలు చేసి రంగంలోకి
- వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తే పదవులు తమవేనని ధీమా
- రాకుంటే పరిస్థితేంటన్న విషయంపైనా మల్లగుల్లాలు

విజయవాడ : ఏపీలో వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నారు. వాలంటీర్ల విధులపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. వారికి ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్లు, ఫోన్లను ఎన్నికల అధికారుల వద్ద డిపాజిట్ చేయాలని ఆదేశించింది. రాజీనామాలు చేసిన వాలంటీర్లు ఇక నేరుగా వైసీపీ తరవున ప్రచారం చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాజీనామా చేసినందున వారి కార్యకలాపాలపై ఎలాంటి ఆంక్షలు ఉండవు. వారిని పోలింగ్ ఏజెంట్లుగా కూడా కూర్చోబెట్టాలన్న ఆలోచనతో వైసీపీ నేతలు ఉన్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి 50 ఇళ్లను ఒక వాలంటీర్ చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నియమించారు. వారు సంక్షేమ పథకాలను లబ్ధిదారులను నేరుగా ఇంటికి వెళ్లి అందిస్తున్నారు. వాలంటీర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ కొన్ని ప్రాంతాల్లో విమర్శలు, ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెతాయి. దీంతో ఈ ఎన్నికల్లో వాలంటీర్లను వినియోగించొద్దని పలువురు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు వచ్చే ఎన్నికల్లో వాలంటీర్లను వినియోగించొద్దని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఏప్రిల్ 1 నుంచి మూడు రోజుల పాటు పింఛన్ పంపిణీ చేయాల్సి ఉండగా వాలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకూ వారి సేవలు నిలిపివేయాలని సూచించింది. వాలంటీర్లు ఉద్యోగులు కారు. వారు గౌరవ వేతనానికి పనిచేస్తున్నారు. ఈ కారణంగా సర్వీస్ రూల్స్ వర్తించవు. అయితే ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటున్నందున రాజకీయ పార్టీలకు నేరుగా పని చేయలేరు. రాజీనామాలు చేస్తే ఎవరికైనా పని చేసుకోవచ్చు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే వాలంటీర్లను.. మళ్లీ వాలంటీర్లుగా నియమించుకునే అవకాశంం ఉంది. కానీ ప్రభుత్వం మారితే రాజీనామా చేసిన వారిని మళ్లీ తీసుకునే అవకాశం ఉండదు. ఎందుకంటే వారు నేరుగా వైసీపీకి పని చేసి ఉన్నారు కాబట్టి.. ప్రభుత్వం మారితే తీసుకోరు. రాజీనామాలు చేయకుండా.. వైసీపీకి పని చేయకుండా ఉన్న వాలంటర్లను మాత్రం కొనసాగిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వరుసగా హామీ ఇస్తూ వస్తున్నారు. వాలంటీర్లకు యాభైవేల వరకూ ఆదాయం వచ్చేలా చూస్తానని చెబుతున్నారు. వైసీపీ చెప్పినట్లుగా చేయకుండా.. నీతిగా.. నిజాయితీగా విధులు నిర్వహిస్తే ఎలాంటి సమస్యలు రావంటున్నారు. ఈ క్రమంలో కొంత మంది వాలంటీర్లు తటస్థంగా ఉన్నప్పటికీ మెజారిటీ వాలంటీర్లు రాజీనామాలు చేస్తున్నారు. ప్రభుత్వం మారితే వీరెవరికి మళ్లీ అవకాశం వచ్చే చాన్స్ లేదు.

# మెగాస్టార్ టిల్లు స్క్వేర్

పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకం. సామాన్యుడిగా సినీ పరిశ్రమలో అడుగుపెట్టి, ఎన్నో అద్భుతమైన విజయాలను అందుకొని, భారత దేశంలోనే అగ్ర నటుల్లో ఒకరిగా ఎదిగారు. అలాంటి చిరం జీవి చేత ప్రశంసలు అం దుకోవడం అంటే, యువ ఫిల్మ్ మేక ర్స్‌కి అవార్డు గెలుచుకోవడం లాంటిది. ఇప్పుడు 'టిల్లు స్క్వేర్' చిత్రం బృందం ఆ ఘనతను సాధిం చింది. 2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్ గా రూపొందిన చిత్రం 'టిల్లు స్క్వేర్'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలు పోషిం చిన ఈ చిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహించారు. భారీ అంచ నాలతో 'టిల్లు స్క్వేర్' సినిమా మార్చి 29వ తేదీన ప్రేక్షకుల ముం దుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తూ మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తూ సంచలనాలు సృష్టిస్తోంది. కేవలం మూడు రోజు ల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.68 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టిన 'టిల్లు స్క్వేర్' చిత్రం.. రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది.




ఈ క్రమంలో తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన మెగాస్టార్ చిరంజీవి.. చిత్ర బృందాన్ని తన నివాసానికి పిలిపించు కొని ప్రత్యేకంగా అభినందించడం విశేషం.యువ ప్రతిభను ప్రోత్సహించడంలో చిరంజీవి ఎప్పుడూ ముందుంటారు. ఇప్పుడు ఆయన విలువైన సమయాన్ని 'టిల్లు స్క్వేర్' కోసం కేటాయించారు. 'డీజే టిల్లు' తనకు బాగా నచ్చిన చిత్రమని, ఇప్పుడు 'టిల్లు స్క్వేర్' కూడా ఎంతగానో నచ్చిందని చెప్పిన చిరంజీవి, చిత్ర బృందంపై ప్రశం సలు కురిపించారు.డీజే టిల్లు నాకు బాగా నచ్చిన సినిమా. ఆ సినిమా చూసి ముచ్చటేసి, సిద్ధుని ఇంటికి పిలిపించుకొని అభినందించాను. సిద్ధుని ఇంట్లో అందరూ ఇష్టపడ తారు. ఇప్పుడు సిద్ధు 'టిల్లు స్క్వేర్'తో మళ్ళీ మన ముందుకు వచ్చాడు. తాజాగా ఈ సినిమాను నేను చూశాను. అద్భుతం.. నాకు చాలా నచ్చింది ఈ సినిమా. మొదటి సినిమా హిట్ అయ్యి, దానికి సీక్వెల్ చేస్తే ప్రేక్షకుల్లో అంచనాలు ఉం టాయి. ఆ అంచనాలను అందుకోవ డం అంత తేలికైన విషయం కాదు. కానీ సిద్ధు, దర్శకుడు మల్లిక్ రామ్, నిర్మాత నాగవంశీ మరియు మిగతా టీం అంతా కలిసి ప్రేక్ష కులు మెచ్చేలా సీక్వెల్ ని అందించడంలో విజయం సాధించారు. అదే ఉత్కంఠ, అదే సరదా, అదే నవ్వులతోటి ఈ 'టిల్లు స్క్వేర్'ని ఎంతో ఎంజాయ్ చేశాను. ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాము, ఎన్ని నిద్రలేని రాతలు గడిపామో అని సిద్ధు నాతో చెప్పాడు. దీని వెనుక దర్శకుడు మల్లిక్ రామ్, ఎడిటర్ నవీన్ నూలి సహా అందరి సమిష్టి కృషి ఉందని తెలిపాడు. నటుడిగా, కథకుడిగా వ్యవహరిస్తూ ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి ప్రధాన కారణమైన సిద్ధు జొన్నలగడ్డని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అలాగే దర్శకుడు మల్లిక్, నిర్మాత వంశీ, ఎడిటర్ నవీన్ ని అభినందిస్తున్నాను. మీరు కూడా ఈ సినిమాకి ఎంజాయ్ చేయండి. అంటూ చిరంజీవి చెప్పిన మాటలు చిత్ర బృందాన్ని ఉత్సాహంలో నింపాయి.

## ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ సెలబ్రేట్ చేసుకునేలా ఫ్యామిలీ స్టార్



స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా మరో నాలుగు రోజుల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత దిల్ రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమా హైలైట్స్ ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – మనకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి నేనున్నా అని ధైర్యం చెప్పే పర్సన్ ఫ్యామిలీలో ఒకరు ఉంటారు. ఆ ఒక్కరే ఫ్యామిలీ స్టార్. మా కుటుంబంలో మా నాన్న ఫ్యామిలీ స్టార్. డైరెక్టర్ పరశురామ్ ఈ కథ చెప్పినప్పుడు ఆయన లైఫ్ లోని అనుభవాలను ఊహించుకుంటూ చెప్పాడు. కథ వింటున్నప్పుడు మాత్రం నాకు మా నాన్న గుర్తొచ్చాడు. ఫ్యామిలీ కోసం ఆయన పడిన తపన గుర్తుకువచ్చింది. అందుకే ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ కు గోవర్థన్ అనే పేరు పెట్టమని చెప్పాను. ఎందుకంటే ఆ పేరు పెట్టుకున్న తర్వాత ఎమోషన్స్ పలికించడం సులువు అవుతుంది. ఆయన ఎలా ఫ్యామిలీ కోసం పనిచేసేవారో గుర్తుకువస్తుంటుంది. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ రిలీజ్ అవుతోంది. ఏప్రిల్ 8న నాన్న బర్త్ డే. ఈ సినిమా విషయంలో ఆయన గర్వపడతారని ఆశిస్తున్నా. ఏప్రిల్ 5న రాజు గారు దిల్ రాజు అయ్యారు. ఈ ఏప్రిల్ 5 డేట్ కూడా ఆయన కెరీర్ లో స్పెషల్ కావాలి. నెక్ట్ ఏ జానర్ సినిమా చేయాలి అనే ఆలోచనలో ఉండను. నన్ను అప్రోచ్ అయ్యే డైరెక్టర్స్ చెప్పే కథల్లో బాగుంది అనుకున్నది సెలెక్ట్ చేసుకుంటాం. ఫ్యామిలీ స్టార్ సినిమా కోసం 9 నెలల వర్క్ చేశాం. అంతకు ఏడాది ముందే డైరెక్టర్ సింగిల్ లైన్ చెప్పాడు. వినగానే నాకు బాగా నచ్చింది. అయితే ఫుల్ స్క్రిప్ట్ రెడీ చేయండని అడిగాను. రాజు గారు లాక్ డౌన్ లో నాకు డబ్బులు ఇబ్బందిగా ఉన్నప్పుడు పంపించారు. ఆయనకు సినిమా చేయాలని అనుకున్నా. పరశురామ్ చెప్పిన లైన్ బాగుందని, అయితే ఫుల్ స్క్రిప్ట్ రెడీ అయ్యాక చేద్దామని రాజు గారికి చెప్పా. ఆయన కొన్ని రోజుల తర్వాత ఫుల్ స్క్రిప్ట్ తో పరశురామ్ తో కలిసి వచ్చారు. ఈ టైమ్ లో నేను డైరెక్టర్ గౌతమ్ కు, సితార సంస్థకు థ్యాంక్స్ చెప్పాలి. మా కాంబోలో సినిమా బిగిన్ అయ్యింది. అయితే అది బిగ్ స్కేల్ సినిమా. ఫ్యామిలీ స్టార్ 80 డేస్‌లో షూటింగ్ ఫినిష్ చేసి సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకుంటున్నట్లు గౌతమ్, సితార వాళ్లకు చెబితే సరేనన్నారు. 80 డేస్ అనుకున్నది 110, 120 డేస్ అయ్యింది. సంక్రాంతికి రాలేకపోయాం. అయినా మంచే జరిగింది. ఏప్రిల్ 5 పర్ఫెక్ట్ డేట్ గా భావిస్తున్నాం. నేను లైఫ్ పార్ట్‌నర్ చేసుకునే అమ్మాయి మా ఇంట్లో వాళ్లకు నచ్చాలి. అలా నచ్చేలా నేను చూసుకోవాలి. రాజు గారి బ్యానర్ లో కేరింత సినిమా ఆడిషన్ కు వెళ్లాను. సెలెక్ట్ కాలేదు. అలా ఆడిషన్స్ రిజెక్ట్ చేసినవాళ్లందరికీ నేను పేరు తెచ్చుకుని ప్రూవ్ చేసుకోవాలని అనుకున్నా. ఫ్యామిలీ స్టార్‌తో రాజు గారే చెక్ పంపారు. ఆయనకు ఈ సినిమాతో బిగ్ హిట్ ఇచ్చాక మేమంతా హ్యాపీ. గీత గోవిందంతో ఈ సినిమాకు పోలిక ఉండదు. గీతగోవిందంతో చూస్తే నటుడిగా నేను, దర్శకుడిగా పరశురామ్ ఎంత పరిణితి సాధించామో చూస్తారు. ఖుషి సినిమా దాకా హీరోగా నేను తీసుకున్న రెమ్యునరేషన్ చాలా తక్కువ. ముందు హీరోగా నిలబడాలని మాత్రమే ఆలోచించా. ఎప్పుడూ డబ్బుల కోసం చూసుకోలేదు. కానీ కోవిడ్ టైమ్ లో నా స్టాఫ్ జీతాలు, మెయింటనెన్స్ ఇవన్నింటికీ ఇబ్బంది కలిగింది. అప్పటి నుంచి మన మార్కెట్ వ్యాల్యూకు తగినట్లు ఫీజు తీసుకోవాలి అనుకుని ఫిక్స్ అయ్యా. ఈ సినిమాకు నాకు పేరొస్తే ఆ క్రెడిట్ పరశురామ్ కు ఇస్తా. ఆయన ఒక యూనిక్ రైటర్. గోవర్థన్, ఇందూ క్యారెక్టర్ లకు సూపర్బ్ గా రాశాడు. మీరంతా ఫ్యామిలీ స్టార్ ను థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు.

## అభిషేక్ పిక్చర్స్ ప్రొడక్షన్ నంబర్ 9 టైటిల్ అనౌన్స్‌మెంట్




టాలీవుడ్లోని ప్రముఖ నిర్మాణ సంస్థలలో ఒకటైన అభిషేక్ పిక్చర్స్ ఎల్లప్పుడూ ఎక్సయిటింగ్ కాన్సెప్ట్‌తో ముందుకొస్తుంది. ప్రొడక్షన్ బ్యానర్ వారి ప్రొడక్షన్ నెం. 9ని అనౌన్స్ చేసింది. సినిమా అనౌన్స్ మెంట్ పోస్టర్ అఘోరాలు ఫెరోషియస్‌గా నడుస్తు న్నట్లు చూపిస్తుంది. పుర్రెలు, అగ్ని, మంచు పర్వతాలు, యూనివర్స్‌ను అద్భుతంగా చూపిస్తున్న ఈ పోస్టర్ మంత్రముగ్ధులను చేస్తుంది. ఈ సినిమాలో ఆధ్యాత్మిక అంశాలు న్నాయని పోస్టర్ ద్వారా తెలుస్తోంది. పోస్టర్పై స్మరామి నారాయణన్ తత్వమవ్యయం అని రాయడం చాలా ఆసక్తికరంగా వుంది. లార్జర్ దెన్ లైఫ్ కథతో భారీ ఎత్తున రూపొందుతున్న ఈ సినిమా టైటిల్ ను ఈ నెల 9న ఉగాది సందర్భంగా అనౌన్స్ చేయనున్నారు. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

## ఫ్రెష్ గా భరతనాట్యం

సూర్య తేజ ఏలే డెబ్యూ మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయిక. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేశాయి. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలకు కానుంది. నేపథ్యంలో దర్శకుడు కెవిఆర్ మహేంద్ర విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.



దొరసాని తర్వాత ఓ ప్రముఖ హీరోతో ఓ క్రైమ్ డ్రామా అనుకున్నాం. స్క్రిప్ట్ కూడా మొదలు పెట్టాం. స్క్రిప్ట్ జరుగుతున్న సమయంలో కరోనా స్టార్ట్ అయ్యింది. కరోనా కారణంగా సహజంగానే అన్నీ ఆగాయి. ఇదే సమయంలో కొన్ని కారణాల వలన ఆ ప్రాజెక్ట్ హోల్డ్ లోకి వెళ్ళింది. దాని తర్వాత మరో స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్న సమయంలో సూర్య తేజ 'భరతనాట్యం' ఐడియా చెప్పాబు. చాలా బావుందనిపించింది. దీనికి కూడా దాదాపు ఇరవై నెలలు సమయం తీసుకొని స్క్రిప్ట్ చేశాం. దొరసాని సినిమాకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఎన్ని సినిమాలైన చేయొచ్చు కానీ దొరసానికి ఒక ప్రత్యేకమైన స్థానం వుంది. దర్శకుడిగా అది నాకు తృప్తిని ఇచ్చింది. దొరసాని ఆర్గానిక్ పిరియాడిక్ పొయిటిక్ లవ్ స్టోరీ. ఖచ్చితంగా కొన్నిటికి కట్టుబడే ఆ సినిమా చేయాలి. భరతనాట్యంకు ఆ బౌండరీలు లేవు. ప్రేక్షకుడికి వినోదం పంచడానికి ఏ అంశాలు కావాలో అలాంటి అన్ని ఎలిమెంట్స్ ఇందులో కుదిరాయి. అలాగే దొరసాని నుంచి వచ్చిన అనుభవం కూడా హెల్ప్ అయ్యింది. అలాగే చాలా మంది మంచి నటీనటులు ఇందులో కుదిరారు. ఇది ఒక హీరో, హీరోయిన్ కథలా వుండదు. వైవా హర్ష, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్, టెంపర్ వంశీ వీళ్ళంతా గత చిత్రాలకు భిన్నమైన పాత్రలు చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత నటీనటులకు కొత్త తరహా పాత్రలు రాయబడతాయి. వైవా హర్ష చెలరేగిపోయాడు. అజయ్ ఘోష్ సినిమా స్కేల్ ని పెంచారు. సలీం ఫేక్ లాంటి పాత్రని వూహించలేం. కొత్తరకం పాత్రలతో సినిమాకి ఒక ఫ్రెష్ లుక్ వచ్చింది. ఈ ప్రయాణంను చాలా ఎంజాయ్ చేశాను. సినిమా చాలా ఫ్రెష్‌గా వుంటుంది. కొత్త హీరో, హీరోయిన్ తో చేసినట్లు ఎక్కడా అనిపించదు. చాలా పెద్ద డ్రామా వుంటుంది. మంచి కాన్ఫ్లిక్ట్ వుంటుంది. పాత్రలకు ఎదురైన పరిస్థితులు ప్రేక్షకులని నవ్విస్తాయి. డార్క్ కామెడీ హిలేరియస్‌గా వుంటుంది. అన్ని పాత్రలు ఉన్నప్పటికీ వాటి లక్ష్యం ఒకటే వుంటుంది. చక్రంలో ఇరుసు చుట్టూ తిరిగిటినట్లు ఆ లక్ష్యం చుట్టూనే తిరుగుతాయి. భరతనాట్యం ఒక డ్యాన్స్ ఫాం. నృత్య కళ. కానీ ఆ పేరుని ఇక్కడ క్రైమ్ వరల్డ్ కి పెట్టాను. ఒక సరైన కారణంతో ఈ పేరుని పెట్టాను. ఆ టైటిల్ ఈ కథకు యాప్ట్. ప్రేక్షకుడు సినిమా చూసి బయటికి వస్తున్నవుడు ఈ కథకు 'భరతనాట్యం' టైటిల్ జస్టిఫికేషన్ క్లియర్‌గా తెలుస్తుంది. భరతనాట్యం నృత్యాన్ని స్టేజ్ పై ప్రదర్శిస్తున్నవుడు చూసే ప్రేక్షకుడికి ఆనందం. ఈ కథ కూడా ప్రేక్షకుడికి ఆనందాన్ని ఇస్తుంది. అయితే 'భరతనాట్యం' ఆర్ట్ ఫామ్ ద్వారా కాదు. చాలా బావుంది. రెండుగంటల నాలుగు నిమిషాలు చాలా ప్యాక్డ్‌గా కట్ చేశాం. ఫస్ట్ హాఫ్ బెస్ట్ వుంటుంది. ది బెస్ట్ సెకండ్ హాఫ్. కడుపుబ్బా నవ్వించే లాంగ్ సీక్వెన్స్ లు వుంటాయి.

## ఇస్కాన్ ద్వారా భగవద్గీత గొప్పదనాన్ని చెప్పే సినిమా డివైన్ మెసేజ్ 1



ఏదైనా ఒక విషయాన్ని చాలా డీప్ గా చెప్పాలన్నా , చాలా ఎక్కువ మందికి తెలిసేలా చెప్పాలన్నా దానికి చాలా మంది సినిమాని మాధ్యమంగా వాడుకుంటూ ఉంటారు. అందుకే సినిమా దర్శకులు ఎక్కువగా ఒక మెసేజ్ ని తన సినిమా ద్వారా ప్రేక్షకులకు చెప్పాలనే ప్రయత్నం చేస్తూ ఉంటారు. వాళ్ళ భావాలను సినిమా ద్వారా ప్రేక్షకులకు తెలిసేలా చేస్తారు. ఇక సమాజానికి మంచి చేసే సినిమాలు చూసి మారిన వారు చాలామంది ఉన్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే ఇస్కాన్ వారు కూడా భగవద్గీత యొక్క గొప్పతనాన్ని ఈ జనరేషన్ లో ఉన్న వారికి తెలియజేయాలనే ఒకే ఒక ఉద్దేశ్యంతో ఒక సినిమాని రూపొందించి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నారు. దానికోసం ముందుగా ఒక షార్ట్ ఫిలిం ని తెరకెక్కించాలని ప్రయత్నం చేశారు.ఇక అందులో భాగం గానే ప్రముఖ దర్శకుడు అయిన 'సంతోష్ జాగర్ల వూడి' కి ఈ షార్ట్ ఫిలిం డివైన్ మెసెజ్ 1 ని తెరకెక్కించే బాధ్యతని అప్పగించారు. ఇక దీనికి కథ 'సచినందన్ హరిదాస్' అందించారు. సీతారాం ప్రభు గారి నేతృత్వంలో హైదరాబాద్ ,అత్తాపూర్ 'ఇస్కాన్ 'ఆలయంలో దీనిని చిత్రీకరించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ షార్ట్ ఫిలిం పేరు డివైన్ మెసెజ్ 1 గా నిర్ణయించారు... దీనిని త్వరలోనే అమెజాన్ తో సహా అన్ని ఓటిటి ప్లాట్ఫారమ్స్ లో అందుబాటులో ఉండబోతున్నట్టుగా కూడా తెలుస్తుంది.

## దిగ్విజయంగా 37వ ఏడాదిలో అడుగుపెట్టిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవి మూవీస్




తెలుగు చిత్ర పరిశ్రమకు గౌరవం తీసుకొచ్చిన సినిమాలు నిర్మించిన నిర్మాణ సంస్థల జాబితాలో శ్రీదేవి మూవీస్ బ్యానర్ పేరు తప్పకుండా ఉంటుంది. నట సింహం నందమూరి బాలకృష్ణతో 'ఆదిత్య 369', 'వంశానికొక్కడు', నానితో 'జెంటిల్మన్', సుధీర్ బాబుతో 'సమ్మోహనం', సమంతతో 'యశోద' వంటి ట్రెండ్ సెట్టింగ్ ఫిలిమ్స్ ప్రేక్షకులకు అందించారు ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్. ఆయన శ్రీదేవి మూవీస్ సంస్థను స్థాపించి నేటికి 36 వసంతాలు. చంద్ర మోహన్, రాజేంద్ర ప్రసాద్ హీరోలుగా శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన 'చిన్నోడు – పెద్దోడు'. ఏప్రిల్ 1, 1988లో విడుదలైంది. ఆ సినిమాతో స్ట్రెయిట్ నిర్మాతగా శివలెంక కృష్ణప్రసాద్ ప్రయాణం ప్రారంభమైంది. అంతకు ముందు కంటెంట్ రిచ్ తమిళ సినిమాలను తెలుగులో డబ్ చేసి విడుదల చేశారు. నిర్మాతగా ఎన్ని సినిమాలు చేశామన్నది ముఖ్యం కాదు, ప్రేక్షకులకు మంచి సినిమాలు ఇచ్చామా? లేదా? అన్నది ముఖ్యమని ఆలోచించే నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్. అందుకే, ఆయన సంస్థ నుంచి మంచి కంటెంట్ బేస్డ్ ఫిలిమ్స్ వచ్చాయి... వస్తున్నాయి.

సత్యరాజ్, ప్రభు, నదియా నటించిన తమిళ హిట్ 'చిన్న తంబి – పెరియ తంబి' చిత్రానికి 'చిన్నోడు – పెద్దోడు' రీమేక్. తమిళం సినిమా నచ్చడంతో రూ. 70 వేలు పెట్టి రీమేక్ రైట్స్ కొన్నారు శివలెంక కృష్ణ ప్రసాద్. శ్రీదేవి మూవీస్ సంస్థను స్థాపించి 1987లో గాంధీ జయంతి నాడు, అక్టోబర్ 2న పాటల రికార్డింగ్ ప్రారంభించారు. గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఈ చిత్రానికి సంగీతం అందించగా... జంధ్యాల మాటలు, వేటూరి వెన్నెలకంటి పాటలు రాశారు. రేలంగి నరసింహారావు దర్శకత్వంలో స్నేహితుడు ఎంవీ రావు నిర్మాణ నిర్వహణలో శ్రీమతి అనితా కృష్ణ నిర్మాతగా శివలెంక కృష్ణ ప్రసాద్ 'చిన్నోడు – పెద్దోడు' సినిమా చేశారు. విజయవంతంగా 12 కేంద్రాల్లో 100 రోజులు ప్రదర్శితమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు శ్రీదేవి మూవీస్ సంస్థ ప్రయాణం దిగ్విజయంగా కొనసాగుతోంది. శ్రీదేవి మూవీస్ సంస్థ పుట్టినరోజు సందర్భంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... "మా సంస్థ పేరు చెబితే ప్రేక్షకులు అందరికీ ముందుగా బాలయ్య బాబు గారితో నేను నిర్మించిన 'ఆదిత్య 369' గుర్తుకు వస్తుంది. అది నా తొలి సినిమా అనుకుంటారు. నిర్మాతగా నా ప్రయాణం మొదలైంది 'చిన్నోడు – పెద్దోడు' సినిమాతో! జీవితంలో ఎంత దూరం వెళ్లినా తొలి అడుగు అనేది ఎప్పటికీ మర్చిపోకూడదు. నిర్మాతగా నా తొలి అడుగు బెస్ట్ స్టెప్ అయ్యింది. నిర్మాతగా నా ప్రయాణానికి వెన్నుదన్నుగా నిలిచిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అంకుల్, చంద్ర మోహన్ మావయ్యకు జీవితాంతం రుణపడి ఉంటాను. నిర్మాతగా 36 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు, ఒడిదుడుకులు చూశా. ఎన్ని చూసినా 'చిన్నోడు – పెద్దోడు' ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు కొనసాగాను" అని చెప్పారు.

## సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ కేస్15 ట్రైలర్

బి. జి. వెంచర్స్ పతాకంపై అజయ్, రవి ప్రకాష్, హర్షిణి, మాండవియా సెజల్ నటీ నటులుగా తడకల వంకర్ రాజేష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ 15. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ చిత్ర ట్రైలర్ ను విడుదల చేయగా, టి. యఫ్. సి. సి. ప్రెసిడెంట్ ప్రతాని రామకృష్ణ గౌడ్ చిత్ర టీజర్ ను, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. అనంతరం గెస్ట్ గా వచ్చిన నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ.. రాజేష్ తన మొదటి సినిమా నుండి నాతో డిస్కస్ చేసేవాడు. ఎదో ఒక సినిమా తీసి చుట్టేదాంలే అనుకోకుండా మంచి క్వాలిటీ సినిమా తియ్యాలని తపన పడతాడు.బడ్జెట్ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మంచి ఆర్టిస్టులతో, మంచి టెక్నిషియన్స్ తో తీసిన ఈ సినిమాలో మ్యూజిక్, సినిమాటోగ్రఫీ చాలా బాగుంది. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ వంటి మంచి కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా రాజేష్ కు బిగ్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.



టి..యఫ్.సి.సి. ప్రెసిడెంట్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. మంచి ప్యాడింగ్ తో తీసిన ఈ సినిమాలో నటీనటులు అందరూ చాలా కసిగా నటించారు.టీజర్, ట్రైలర్ బాగున్నాయి. మంచి క్వాలిటీతో తీసిన రాజేష్ కు ఈ సినిమా మంచి పేరుతో పాటు మంచి విజయాన్ని కూడా అందుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ...దర్శక, నిర్మాత అయిన రాజేష్ నిరంతర యోధుడులా హిట్, ఫ్లాప్ తో సంబంధం లేకుండా సినిమాలు నిర్మిస్తాడు.. మంచి ఆర్టిస్టులతో పాటు మంచి టెక్నిషియన్స్ తో తీసిన ఈ 15 సినిమా టీజర్, ట్రైలర్, లిరిక్స్ చాలా బాగున్నాయి. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా రాజేష్ కు మంచి పేరును తీసుకురావాలని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.